RNI NO: APTEL/25/A0108
www.mahinewsindia.com
# మహి న్యూస్
MAHI NEWS
Epaper: https://epaper.mahinewsindia.com
తెలుగు దినపత్రిక




ఆంధ్రప్రదేశ్,తెలంగాణ. సంపుటి : 02 సంచిక : 155, ఎడిటర్ : నీలి రామసుబ్బయ్య, పేజిలు : 8 వెల రూ. 2 శనివారం -05 - సెప్టెంబర్ - 2026
Published From :YSR Kadapa circulated by Kurnool I Anatapuram I Chittoor I East & West Godavari I Guntur I Krishna I Nellore I Srikakulam I Visakhapatnam I Vijayanagaram I Prakasham & Hyderabad & Telangana




## రికార్డు సృష్టించిన ఇటలీ ప్రధాని..
## 'నా స్నేహితురాలు మెలోనీ' అంటూ మోదీ అభినందనలు

- ఇటలీలో ఎక్కువ కాలం పనిచేసిన ప్రధానిగా రికార్డు సృష్టించిన మెలోనీ
- మెలోనీకి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఎక్స్‌లో పోస్ట్ చేసిన ప్రధాని మోదీ
- ఇరు దేశాల మధ్య ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యం బలోపేతంపై హర్షం
- మెలోనీ స్నేహం ఎంతో విలువైందంటూ మోదీ ప్రశంసలు
- గతంలో మోదీకి కూడా ఇలాగే శుభాకాంక్షలు తెలిపిన మెలోనీ

## దాడులు ఆపితేనే.. ఇరాన్‌తో చర్చలపై అమెరికా కీలక నిర్ణయం




- హర్మూజ్‌లో ఆపరేషన్లకు గడువు లేదని వాన్స్ వెల్లడి
- ఇంధన రవాణా కొనసాగించడమే అమెరికా ప్రధాన లక్ష్యం
- ఇరాన్‌పై అన్ని రకాల ఒత్తిళ్లు కొనసాగుతాయని హెచ్చరిక
- అమెరికాకు చైనా కొంత సహకరిస్తోందని వాన్స్ వ్యాఖ్య
- పలు గల్ఫ్ దేశాలు ఇరాన్‌పై ఒత్తిడికి సహకారం

2లో

## ఏపీలో ఉత్తమ ఉపాధ్యాయుల జాబితా విడుదల

- పాఠశాల విద్యాశాఖ నుంచి 79 మంది, ఇంటర్ బోర్డు నుంచి 24 మందిని ఎంపిక
- ఉపాధ్యాయులు, హెచ్‌ఎంలు, లెక్చరర్లు, ప్రిన్సిపాళ్ల పేరుతో జీవో జారీ

అమరావతి: 2026 సంవత్సరానికి గాను ఉత్తమ ఉపాధ్యాయుల జాబితాను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. పాఠశాల విద్యాశాఖ నుంచి 79 మంది, ఇంటర్ బోర్డు నుంచి 24 మందిని ఎంపిక చేసింది. ఉపాధ్యాయులు, హెచ్‌ఎంలు, లెక్చరర్లు, ప్రిన్సిపాళ్ల పేరుతో జీవో జారీ చేసింది. రాష్ట్రస్థాయి కమిటీ సిఫార్సుల మేరకు ఈ అవార్డులను ఖరారు చేశారు. శనివారం గురుపూజోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులను ప్రభుత్వం సత్కరించనుంది.

## స్థానిక ఎన్నికలే లక్ష్యం.. ఎన్డీయే సమన్వయ కమిటీ కీలక భేటీ

ఎన్నికల సన్నద్ధత, భాగస్వామ్య పక్షాల మధ్య సమన్వయంపై విస్తృత చర్చ




- క్షేత్రస్థాయిలో ఐక్యంగా పనిచేయాలని నాయకుల నిర్ణయం
- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తీర్మానం

అమరావతి: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఎన్డీయే కూటమి సన్నద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో భాగస్వామ్య పక్షాల సమన్వయ కమిటీ కీలక సమావేశం నిర్వహించింది. ఎన్నికల వ్యూహాలు, క్షేత్రస్థాయిలో అనుసరించాల్సిన కార్యాచరణపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించారు.

## ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు
# ప్రభుత్వం సిద్ధంగా ఉంది

### ఉద్యోగ, ఉపాధ్యాయ నేతలతో చంద్రబాబు నేడు కీలక భేటీ



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లోని ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలకు సంబంధించిన దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేసింది. ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో రేపు జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లోని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. కొత్త పే రివిజన్ కమిషన్ (పీఆర్సీ) ఏర్పాటు, పెండింగ్‌లో ఉన్న పీఆర్సీ అమలుతో పాటు కరవు భత్యం బకాయిలు తదితర కీలక అంశాలపై ఈ భేటీలో సమగ్రంగా చర్చించనున్నారు. నిన్న సచివాలయంలో ఏపీ జేఏసీ నాయకులు ఎ. విద్యాసాగర్, డీవీ రమణ, భారతీ ప్రసాద్ తదితరులు సీఎం చంద్రబాబును కలిశారు. ఉద్యోగ వర్గాల్లో నెలకొన్న ఆందోళనలను, ఆర్థికేతర సదుపాయాల పెండింగ్ అంశాలను విద్యాసాగర్ సీఎంకు వివరించి, తక్షణ పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి... ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం అత్యంత కట్టుబడి ఉందో స్పష్టం చేశారు. తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ఉద్యోగులకు అందాల్సిన న్యాయమైన ప్రయోజనాలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి సానుకూలంగా చర్చలు జరుపుతున్న తరుణంలో, ఉద్యోగ సంఘాలు తొందరపడి ఆందోళన బాట పట్టడంపై సీఎం చంద్రబాబు కొంత అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. సమగ్ర చర్చల వేదిక అందుబాటులో ఉన్నప్పుడు కొద్దిగా ఓర్పు వహించాలని ఆయన కోరారు. ముఖ్యమంత్రితో భేటీపై హర్షం వ్యక్తం చేసిన ఏపీ జేఏసీ నేతలు... ప్రభుత్వం వైపు నుంచి సానుకూల చర్చల ప్రక్రియను స్వాగతిస్తున్నామని, సీఎం స్థాయిలోనే ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు.



## సోనియా గాంధీ పుస్తకానికి కొత్త పబ్లిషర్.. నవంబర్ 10న విడుదల

- సోనియా గాంధీ పుస్తకానికి కొత్త పబ్లిషర్‌గా హార్పర్‌కాలిన్స్
- నవంబర్ 10న భారత్‌లో 'బిలాంగింగ్' విడుదల
- పెంగ్విన్ ప్రచురణపై వచ్చిన వార్తలను సంస్థ ఖండన
- పుస్తకంలో సోనియా వ్యక్తిగత, రాజకీయ ప్రయాణం

2లో

## అక్షరాస్యతపై కూటమి ప్రభుత్వం
# తప్పుడు ప్రచారం

- ఏపీ అక్షరాస్యతపై మంత్రి లోకేశ్ ప్రకటనను తప్పుబట్టిన జగన్
- ఇది పూర్తిగా తప్పుడు సమాచారంతో కూడిన ప్రచారమని విమర్శ
- కేంద్ర ప్రభుత్వ గణాంకాలను ఉటంకిస్తూ వివరణ ఇచ్చిన మాజీ సీఎం
- ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థులు తగ్గుతున్నారని ఆందోళన వ్యక్తీకరణ
- విద్యాశాఖపై దృష్టి పెట్టాలని లోకేశ్‌కు సూచించిన జగన్



అమరావతి: ఏపీలో అక్షరాస్యత రేటు 2024లో 72.6శాతం నుంచి 2026 నాటికి 82.1శాతానికి పెరిగిందంటూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ చేసిన ప్రకటనపై మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధ్యక్షుడు జగన్ తీవ్రంగా స్పందించారు. చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని మిగతా 2 లో

## నిరీక్షణ ముగిసింది..
## త్వరలో కీలక నిర్ణయాన్ని ప్రకటిస్తా

### మంత్రి పదవి నుంచి తొలగింపు తర్వాత మౌనం వీడిన కొండా సురేఖ

- త్వరలోనే కీలక నిర్ణయం ప్రకటిస్తానని సోషల్ మీడియాలో పోస్ట్
- సీఎం రేవంత్‌కు సవాల్ విసిరిన కొండా సురేఖ కుమార్తె సుస్మిత
- తన వ్యాఖ్యల వల్లే తల్లిపై వేటు వేశారని సుస్మిత ఆవేదన
- కొండా ఫ్యామిలీ తదుపరి అడుగుపై రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ



హైదరాబాద్: మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ అయిన తర్వాత కొండా సురేఖ ఎట్టకేలకు తన మౌనాన్ని వీడారు. త్వరలోనే ఓ కీలక నిర్ణయం ప్రకటిస్తానని సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. "నిరీక్షణ ముగిసింది.. త్వరలో కీలక నిర్ణయాన్ని ప్రకటిస్తా" అని ఆమె చేసిన పోస్ట్ రాష్ట్ర రాజకీయాల్లో మిగతా 2 లో

## దేశభక్తిలో మోదీ, అమిత్ షాలకు
# అసద్ తక్కువేమీ కాదు

### ఎంఐఎం దేశ వ్యతిరేకమనేది దుష్ప్రచారమన్న రేవంత్

- ఓల్డ్‌సిటీ అభివృద్ధిపై అసద్, అక్బర్‌తో చర్చించానని వెల్లడి
- అసద్ సూచించిన అభివృద్ధి పనులను వెంటనే మంజూరు చేయాలని ఆదేశం
- పాతబస్తీ పేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని హామీ
- హైదరాబాద్‌లో లక్ష ఇళ్లు నిర్మించడమే లక్ష్యమని వెల్లడి



హైదరాబాద్: ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీపై సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. దేశభక్తి విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాలకు అసదుద్దీన్ ఒవైసీ ఏమీ తక్కువ కాదన్నారు. అసద్, ఎంఐఎం దేశానికి వ్యతిరేకమంటూ జరుగుతున్న ప్రచారం దుష్ప్రచారం మాత్రమేనని చెప్పారు. సైదాబాద్ స్టీల్ బ్రిడ్జిని సీఎం గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. అసదుద్దీన్‌కు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉందన్నారు. మిగతా 2 లో

## బాసర నుంచి భద్రాచలం వరకు
# ఆలయాలన్నీ అభివృద్ధి చేస్తాం

- రూ.351 కోట్లతో చేపడుతున్న ఆలయ పునఃనిర్మాణ పనులను మంత్రి పరిశీలన
- బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరంలో ఉన్న అన్ని ఆలయాలను పుష్కరాల నాటికి అభివృద్ధి చేయాలి




భద్రాచలం: భద్రాచలం సీతారామచంద్రస్వామివారిని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దర్శించుకున్నారు. ప్రధాన ఆలయంలోని స్వామి వారి ఎదుట ప్రత్యేక పూజలు నిర్వహించారు. రూ.351 కోట్లతో చేపడుతున్న ఆలయ పునఃనిర్మాణ పనులను మంత్రి పరిశీలించారు. భద్రాద్రి ఆలయాన్ని భక్తులు మెచ్చేలా విశాలంగా, అత్యంత సుందరంగా పునర్నిర్మిస్తామని తెలిపారు. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరంలో ఉన్న అన్ని ఆలయాలను పుష్కరాల నాటికి అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్టు చెప్పారు. అందులోభాగంగానే రాములోరి ఆలయాన్ని, భద్రాచలం పట్టణాన్ని కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చేస్తామని తెలిపారు.




## కేసీఆర్ చాలా మంచోడు
# కొండా సురేఖ ప్రశంసలు

- వార్తా ఛానళ్లకు వరుస ఇంటర్వ్యూలు ఇస్తున్న కొండా సురేఖ
- కేసీఆర్ తమను హుందాగా రిసీవ్ చేసుకునేవారని వెల్లడి
- కొండా మురళికి ఎమ్మెల్సీ పదవి ఇచ్చారన్న సురేఖ

RNI : APTEL/25/A0108
www.mahinewsindia.com
మహి న్యూస్
epaper: https://epaper.mahinewsindia.com
తెలుగు దినపత్రిక



## రికార్డు సృష్టించిన ఇటలీ ప్రధాని..
## 'నా స్నేహితురాలు మెలోనీ' అంటూ మోదీ అభినందనలు

ఢిల్లీ: ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ ఆ దేశ రాజకీయ చరిత్రలో ఒక అరుదైన రికార్డును సొంతం చేసుకున్నారు. యుద్ధానంతర ఇటలీ చరిత్రలో అత్యధిక కాలం నిరంతరాయంగా ప్రధానిగా పనిచేసిన వ్యక్తిగా ఆమె నిలిచారు. ఈ సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. మెలోనీని 'నా స్నేహితురాలు' అని సంబోధిస్తూ, ఆమె నాయకత్వంపై ఇటలీ ప్రజలకు ఉన్న విశ్వాసానికి ఈ మైలురాయే నిదర్శనమని ప్రశంసించారు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా మోదీ స్పందిస్తూ.. "ఇటలీ యుద్ధానంతర చరిత్రలో సుదీర్ఘకాలం ప్రధానిగా కొనసాగుతున్న నా స్నేహితురాలు జార్జియా మెలోనీకి అభినందనలు. ఈ విజయం ఆమె నాయకత్వంపై ఇటలీ ప్రజలు ఉంచిన నమ్మకానికి, విశ్వాసానికి ప్రతీక" అని పేర్కొన్నారు. భారత్–ఇటలీ మధ్య 'ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యం' బలోపేతం కావడంలో మెలోనీ స్నేహం కీలక పాత్ర పోషించిందని మోదీ అన్నారు. భవిష్యత్తులో కూడా ఇరు దేశాల ప్రజల శ్రేయస్సు కోసం కలిసి పనిచేయడానికి ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. 2022 అక్టోబర్ 22న ఇటలీ తొలి మహిళా ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన జార్జియా మెలోనీ, ఇవాళ్టికి 1,413 రోజులు పదవిలో పూర్తి చేసుకున్నారు. తద్వారా మాజీ ప్రధాని సిల్వియో బెర్లుస్కోనీ రికార్డును ఆమె అధిగమించారు. గత జులైలో ప్రధాని మోదీ భారత చరిత్రలో అత్యధిక కాలం ఎన్నికైన ప్రధానిగా నిలిచినప్పుడు మెలోనీ కూడా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఇరు దేశాల ప్రజలకు కొత్త అవకాశాలు సృష్టించేందుకు కలిసి పనిచేస్తామని ఆమె పేర్కొన్నారు. గత మే నెలలో మోదీ ఇటలీలో పర్యటించినప్పుడు ఇరు దేశాల సంబంధాలను 'ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యం' స్థాయికి పెంచుతూ ఇరు నేతలు నిర్ణయం తీసుకున్నారు. ఈ పర్యటన సందర్భంగా మోదీ, మెలోనీకి సరదాగా 'మెలోడీ' చాక్లెట్ల ప్యాకెట్‌ను బహుమతిగా ఇచ్చారు. సోషల్ మీడియాలో వారిద్దరి పేర్లతో వైరల్ అయిన 'చవీవశ్రీశీఎఆ' ట్రెండ్‌ను ఇది గుర్తుచేసింది. ఈ ఆసక్తికర క్షణాలను మెలోనీ ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకుంటూ మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. ఇరు నేతల మధ్య ఉన్న ఈ స్నేహపూర్వక వాతావరణం ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేస్తోందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## దాడులు ఆపితేనే..
## ఇరాన్‌తో చర్చలపై అమెరికా కీలక నిర్ణయం

ఢిల్లీ: ఇరాన్‌తో చర్చలకు అమెరికా తాత్కాలికంగా బ్రేక్ వేసింది. వాణిజ్య నౌకలపై దాడులు ఆపే వరకు టెహ్రాన్‌తో చర్చలు జరిపే ప్రసక్తే లేదని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ స్పష్టం చేశారు. ఇరాన్ చర్యలను బట్టి తమ ఆపరేషన్లు కొనసాగుతాయని చెప్పారు. వాటికి ఎలాంటి గడువు విధించబోమన్నారు. వైట్‌హౌస్‌లో గురువారం జరిగిన మీడియా సమావేశంలో వాన్స్ మాట్లాడారు. వాణిజ్య నౌకలపై దాడులు కొనసాగుతున్నంత కాలం ఇరాన్‌తో చర్చలు ఉండవని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టంగా చెప్పారని తెలిపారు. హర్మూజ్ జలసంధిలో ఇంధన రవాణా సజావుగా సాగడమే ప్రస్తుతం అమెరికా ప్రధాన లక్ష్యమని వాన్స్ చెప్పారు. తమ చర్యల వల్ల గురువారం రాత్రి 1.5 కోట్ల బ్యారెళ్ల చమురు హర్మూజ్ జలసంధి నుంచి బయటకు వెళ్లిందని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఇంధన సంక్షోభం రాకుండా అమెరికా చర్యలు అడ్డుకున్నాయని తెలిపారు. ఇరాన్‌పై ఒత్తిడి పెంచేందుకు అమెరికా వద్ద ఆర్థిక, సైనిక, దౌత్య, రహస్య చర్యలు సహా అన్ని మార్గాలు ఉన్నాయని వాన్స్ చెప్పారు. ఇరాన్ అణు కార్యక్రమాన్ని తిరిగి నిర్మించకుండా అడ్డుకోవడం కూడా తమ లక్ష్యమన్నారు. ఇరాన్‌పై ఒత్తిడి పెంచడంలో చైనా సహకరిస్తోందని వాన్స్ తెలిపారు. టెహ్రాన్‌కు ఆర్థిక సేవలను పరిమితం చేసే విషయంలో చైనా కొన్ని అమెరికా అభ్యర్థనలకు స్పందించిందన్నారు. టర్కీ, అజర్‌బైజాన్, యూఏఈ, సౌదీ అరేబియా, ఖతార్ కూడా ఇరాన్‌పై ఒత్తిడి పెంచడంలో సహకరిస్తున్నాయని చెప్పారు. హర్మూజ్ జలసంధి ప్రపంచ చమురు రవాణాకు అత్యంత కీలక మార్గం. గల్ఫ్ దేశాల నుంచి అంతర్జాతీయ మార్కెట్లకు చమురు తరలింపులో ఇది ప్రధాన పాత్ర పోషిస్తుంది. ఇక్కడ రవాణాకు అంతరాయం ఏర్పడితే ఇంధన ధరలు, బీమా ఖర్చులు, రవాణా వ్యయం పెరిగే అవకాశం ఉంది.

## స్థానిక ఎన్నికలే లక్ష్యం..
## ఎన్డీయే సమన్వయ కమిటీ కీలక భేటీ

అమరావతి: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఎన్డీయే కూటమి సన్నద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో భాగస్వామ్య పక్షాల సమన్వయ కమిటీ కీలక సమావేశం నిర్వహించింది. ఎన్నికల వ్యూహాలు, క్షేత్రస్థాయిలో అనుసరించాల్సిన కార్యాచరణపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఎన్నికల సన్నద్ధత, భాగస్వామ్య పార్టీల మధ్య సమన్వయం, నాయకులు–కార్యకర్తల మధ్య ఐక్యత వంటి అంశాలు ఈ భేటీలో ప్రధాన అజెండాగా ఉన్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థుల విజయాన్ని లక్ష్యంగా చేసుకుని పక్కా కార్యాచరణతో ముందుకు సాగాలని నాయకులు నిర్ణయించారు. గ్రామ, మండల స్థాయిలలో కూటమి నేతలంతా సమన్వయంతో పనిచేయాలని తీర్మానించారు. క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేయాలని సమావేశంలో అభిప్రాయపడ్డారు. అదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నిర్ణయించారు. భాగస్వామ్య పార్టీల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేసుకుని, ఐక్యంగా పనిచేయడం ద్వారా స్థానిక ఎన్నికల్లో ఘన విజయం సాధించాలని నాయకులు పిలుపునిచ్చారు.

## సోనియా గాంధీ పుస్తకానికి కొత్త పబ్లిషర్..
## నవంబర్ 10న విడుదల

ఢిల్లీ: సోనియా గాంధీ రాసిన 'బిలాంగింగ్: ఏ జర్నీ ఆఫ్ లవ్' పుస్తకానికి భారత్‌లో కొత్త ప్రచురణకర్త ఖరారైంది. 'హార్పర్‌కాలిన్స్ ఇండియా' ఈ పుస్తకాన్ని ప్రచురించనుంది. 2026 నవంబర్ 10న భారత్‌లో పుస్తకం విడుదల కానుంది. ఈ విషయాన్ని 'హార్పర్‌కాలిన్స్ ఇండియా' శుక్రవారం ప్రకటించింది. అత్యంత ఆసక్తి రేపుతున్న రాజకీయ జ్ఞాపకాల పుస్తకాల్లో ఇదొకటని తెలిపింది. ప్రేమ, గుర్తింపు, బాధ్యత, అనుబంధం వంటి అంశాల చుట్టూ సోనియా గాంధీ వ్యక్తిగత జీవితాన్ని ఇందులో వివరించినట్లు పేర్కొంది. ఇటీవల సోనియా గాంధీ పుస్తకానికి పెంగ్విన్ ర్యాండమ్ హౌస్ ఇండియా ప్రచురణకర్త కాదని ప్రకటించింది. పుస్తకంలోని కొన్ని అంశాలపై రచయితతో చర్చల్లో ప్రతిష్టంభన ఏర్పడిందని సంస్థ తెలిపింది. అయితే సంపాదకీయ మార్పులకు సోనియా గాంధీ అంగీకరించకపోవడంతోనే పుస్తక ప్రచురణ నుంచి తప్పుకున్నారన్న వార్తలను పెంగ్విన్ ఖండించింది. బాహ్య ఒత్తిడి కారణం కాదని స్పష్టం చేసింది. 'బిలాంగింగ్' పుస్తకాన్ని అమెరికాకు చెందిన ఆల్ఫ్రెడ్ ఏ.నాఫ్ నవంబర్ 10న విడుదల చేయనున్నట్లు గతంలో ప్రకటించింది. భారత్‌లో మాత్రం ప్రచురణ బాధ్యతలు ఇప్పుడు 'హార్పర్‌కాలిన్స్ ఇండియా'కు దక్కాయి. ఈ పుస్తకంలో సోనియా గాంధీ తన ఆరు దశాబ్దాల అనుభవాలను ప్రస్తావించారు. 1984లో అత్త ఇందిరా గాంధీ హత్యతో తన జీవితం ఎలా మారిందో వివరించారు. 1991లో భర్త రాజీవ్ గాంధీ హత్య తర్వాత ఎదురైన పరిస్థితులనూ పంచుకున్నారు. ఆ తర్వాత రాజకీయాల్లోకి వచ్చిన తీరాన్ని పుస్తకంలో ప్రస్తావించారు. కాంగ్రెస్ అధ్యక్షురాలిగా సుదీర్ఘకాలం కొనసాగిన సోనియా గాంధీ.. ప్రధానమంత్రి పదవిని చేపట్టే అవకాశం వచ్చినా తిరస్కరించారు. 2014లో కాంగ్రెస్ అధికారం కోల్పోయి నరేంద్ర మోదీ నేతృత్వంలోని భాజపా అధికారంలోకి వచ్చిన పరిణామాలనూ ఆమె తన పుస్తకంలో ప్రస్తావించారు.

## కేసీఆర్ చాలా మంచోడు
## కొండా సురేఖ ప్రశంసలు



హైదరాబాద్: మంత్రివర్గం నుంచి బర్తరఫ్‌కు గురైన కొండా సురేఖ వరుస ఇంటర్వ్యూలతో కాంగ్రెస్ సర్కార్‌పై, పార్టీ అంతర్గత పరిణామాలపై సంచలన వ్యాఖ్యలు చేస్తున్నారు. ఈ క్రమంలో ఓ ప్రముఖ మీడియా ఛానల్‌కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ఆమె ప్రశంసల వర్షం కురిపించడం... ఇప్పుడు తెలంగాణ రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తోంది. గతంలో బీఆర్ఎస్‌లో ఉన్న సమయంలో కేసీఆర్ వ్యవహారశైలి ఎలా ఉండేదన్న ప్రశ్నకు సురేఖ స్పందిస్తూ... "కేసీఆర్ గారు చాలా మంచి వ్యక్తి. తమను ఎప్పుడు కలిసినా ఎంతో గౌరవంగా, హుందాగా రిసీవ్ చేసుకునేవారు" అని కొనియాడారు. బీఆర్ఎస్ పార్టీలో పనిచేసినన్ని రోజులు కేసీఆర్‌తో తమకు ఎలాంటి విభేదాలు రాలేదని స్పష్టం చేశారు. తమ కుటుంబం అడిగిన వెంటనే కేసీఆర్ ఎమ్మెల్సీ పదవి ఇచ్చారని గుర్తుచేసుకున్నారు. నాడు కొండా మురళికి ఎమ్మెల్సీ పీఠం దక్కకుండా పార్టీలోని కడియం శ్రీహరి వంటి కొందరు సీనియర్ నేతలు అడ్డుకునేందుకు తీవ్రంగా ప్రయత్నించారని, కానీ కేసీఆర్ స్వయంగా జోక్యం చేసుకుని మిగిలిన వారి నామినేషన్లను ఉపసంహరింపజేసి మురళి ఏకగ్రీవంగా ఎన్నికయ్యేలా చూశారని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి తీవ్ర అసంతృప్తితో, బర్తరఫ్ వేటుతో బయటకు వచ్చిన కొండా సురేఖ.. కేసీఆర్ పాలనను, ఆయన వ్యక్తిత్వాన్ని పొగడ్తలతో ముంచెత్తడం వెనుక రాజకీయ ప్రాధాన్యత ఉందనే విశ్లేషణలు మొదలయ్యాయి. కేసీఆర్‌పై సురేఖ చేసిన సానుకూల వ్యాఖ్యల నేపథ్యంలో కొండా దంపతులు కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పి... బీఆర్ఎస్‌లో చేరే అవకాశం ఉందా? అనే ప్రచారం జోరందుకుంది.

## అక్షరాస్యతపై కూటమి ప్రభుత్వం తప్పుడు ప్రచారం

మొదటి పేజి తరువాయి

చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని చూసి తాను దిగ్భ్రాంతికి గురయ్యానని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. 2026 క్యాలెండర్ సంవత్సరం ఇంకా పూర్తి కానందున, అక్షరాస్యతకు సంబంధించి ఏ అధికారిక సంస్థ కూడా గణాంకాలను విడుదల చేయలేదని జగన్ స్పష్టం చేశారు. కేంద్ర గణాంకాలు, కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖకు చెందిన ఎన్ఎస్ఎస్ఓ విడుదల చేసిన 'పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే' (పీఎల్ఎఫ్ఎస్) 2023–24 వార్షిక నివేదికను ఆయన ఉటంకించారు. దాని ప్రకారం.. 2023 జూన్ నుంచి 2024 జూన్ మధ్య కాలంలో ఏపీలో ఏడేళ్లకు పైబడిన వారిలో అక్షరాస్యత 72.6శాతంగా ఉందని, ఇదే 2018–19లో 69.1శాతంగా ఉండేదని గుర్తుచేశారు. అంతేకాకుండా, 2026 జులై 2న ప్రచురించిన పీఎల్ఎఫ్ఎస్ 2025 నివేదిక ప్రకారం.. 2025 జనవరి నుంచి 2025 డిసెంబర్ మధ్య కాలంలో రాష్ట్ర అక్షరాస్యత 71.4శాతంగా నమోదైందని తెలిపారు. వాస్తవాలు ఇంత స్పష్టంగా ఉన్నప్పుడు, ప్రభుత్వం తప్పుడు వాదనలతో ప్రజలను మభ్యపెట్టాలని చూడటం అత్యంత దురదృష్టకరమని జగన్ వ్యాఖ్యానించారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ విధానాల కారణంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు తగ్గి, ప్రైవేట్ పాఠశాలల్లో ప్రవేశాలు పెరుగుతున్నాయని కేంద్ర విద్యాశాఖకు చెందిన యూడీఐఎస్ఈ గణాంకాలు వెల్లడిస్తున్నాయని, ఇది ఆందోళన కలిగించే విషయమని జగన్ అన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాల పిల్లలకు విద్యను మరింత అందుబాటులోకి ఎలా తీసుకురావాలనే దానిపై దృష్టి పెట్టాల్సింది పోయి, టీడీపీ కూటమి ప్రభుత్వం మోసపూరిత వ్యూహాలతో తప్పుడు ప్రచారాలు చేసుకోవడంలో నిమగ్నమైందని విమర్శించారు. విద్యాశాఖ మంత్రి తన శాఖపై ఎక్కువ సమయం కేటాయించాలి కానీ 'రెడ్ బుక్ గవర్నెన్స్' మీద కాదని లోకేశ్‌కు హితవు పలికారు.

## నిరీక్షణ ముగిసింది..
## త్వరలో కీలక నిర్ణయాన్ని ప్రకటిస్తా

మొదటి పేజి తరువాయి

అని ఆమె చేసిన పోస్ట్ రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. సురేఖ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. మరోవైపు, తన తల్లిని మంత్రి పదవి నుంచి తొలగించడంపై కొండా సురేఖ కుమార్తె సుస్మిత తీవ్రంగా స్పందించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దమ్ముంటే తన తల్లిపై పోటీ చేసి గెలవాలని సవాల్ విసిరారు. తాను రేవంత్ రెడ్డి కుటుంబ అవినీతి గురించి వ్యక్తిగతంగా మాట్లాడానని, అంతమాత్రానికే తన తల్లిపై వేటు వేయడం సరికాదని సుస్మిత అన్నారు. తన వ్యాఖ్యలకు, పార్టీకి ఎలాంటి సంబంధం లేదని ఆమె స్పష్టం చేశారు. "నా తల్లిని ఇలా చూడటం బాధగా ఉంది. ఈ విషయంలో నేను రేవంత్ రెడ్డిని శపిస్తున్నాను" అని సుస్మిత ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే సమయంలో సురేఖ భర్త కొండా మురళి మీసాలు మెలివేయడం వంటి పరిణామాలు.. కొండా ఫ్యామిలీ 'ప్లాన్ బీ' ఏమై ఉంటుందనే ఉత్కంఠను మరింత పెంచుతున్నాయి. మొత్తం మీద ఈ పరిణామాలు రాష్ట్ర రాజకీయాలను వేడెక్కిస్తున్నాయి.

## దేశభక్తిలో మోదీ, అమిత్ షాలకు
## అసద్ తక్కువేమీ కాదు

మొదటి పేజి తరువాయి

ఓల్డ్‌సిటీ అభివృద్ధిపై తాను అసదుద్దీన్, అక్బరుద్దీన్‌తో చర్చించినట్లు తెలిపారు.

గత ప్రభుత్వంపై విమర్శలు

సైదాబాద్ స్టీల్ బ్రిడ్జికి గత ప్రభుత్వం కొబ్బరికాయ కొట్టిందే తప్ప ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని రేవంత్‌రెడ్డి విమర్శించారు. తాను ముఖ్యమంత్రి అయిన తర్వాతే పనులు ముందుకు సాగాయని చెప్పారు. ఇన్నేళ్లలో ఎంతమంది ముఖ్యమంత్రులు ఓల్డ్‌సిటీకి వచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. పాతబస్తీ గల్లీల్లోకి తాను తప్ప మరెవరూ రాలేదన్నారు.

అసద్ చెప్పిన పనులకు వెంటనే అనుమతులు

ఓల్డ్‌సిటీ అభివృద్ధి కోసం అసదుద్దీన్ ఏది సూచించినా వెంటనే పరిశీలించి మంజూరు చేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్‌ను ఆదేశిస్తున్నట్లు రేవంత్ చెప్పారు. పాతబస్తీలో పేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. హైదరాబాద్‌లో లక్ష ఇళ్లు నిర్మించి ఇవ్వడమే తమ లక్ష్యమన్నారు. పెద్దలు ఆక్రమించిన భూములను స్వాధీనం చేసుకుని పేదలకు ఇళ్లు నిర్మిస్తామని తెలిపారు.

హిందూ, ముస్లింలు కలిసి ఉండాలి

ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ ఇచ్చింది వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వమేనని రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. రాష్ట్రంలో హిందువులు, ముస్లింలు కలిసి మెలిసి ఉండాలని ఆకాంక్షించారు.

## నింగిలోకి ఈవోఎస్-05..
## ఇస్రో ఖాతాలో మరో భారీ విజయం!

ఢిల్లీ: భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) మరో భారీ విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. శుక్రవారం తెల్లవారుజామున 2:55 గంటలకు, శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి జీఎస్ఎల్వీ–ఎఫ్17 రాకెట్ ద్వారా ఈవోఎస్–05 (జిశాట్–1ఏ) ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించింది. ఈ ప్రయోగంతో భారత అంతరిక్ష సామర్థ్యం మరో మెట్టు పైకెక్కినట్లయింది. భూస్థిర కక్ష్య నుంచి పనిచేయనున్న భారత్ తొలి ఇమేజింగ్ శాటిలైట్ ఇదే కావడం ఈ ప్రయోగం ప్రత్యేకత. భూమికి దాదాపు 36,000 కిలోమీటర్ల ఎత్తులో ఉంటూ, భూభ్రమణంతో పాటే ఇది తిరుగుతుంది. దీనివల్ల భారత ఉపఖండం, పరిసర ప్రాంతాలపై నిరంతరం ఒక కన్ను వేసి ఉంచడం సాధ్యమవుతుంది. సాధారణంగా లోయర్ ఎర్త్ ఆర్బిట్‌లోని ఉపగ్రహాలు ఒక ప్రాంతంపై నుంచి పరిమిత సమయం మాత్రమే వెళ్తాయి. కానీ, ఈవోఎస్–05 స్థిరంగా ఒకే ప్రాంతాన్ని పర్యవేక్షించగలదు. ఈ ఉపగ్రహం ప్రతి 30 నిమిషాలకు ఒకసారి మొత్తం భారత భూభాగాన్ని చిత్రీకరించగలదు. ప్రకృతి వైపరీత్యాలైన తుఫానులు, వరదలు, అడవుల్లో కార్చిచ్చులను ముందుగా పసిగట్టడంలో, వాతావరణ మార్పులను గమనించడంలో ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. వ్యవసాయం, జలవనరుల నిర్వహణ, సరిహద్దు ప్రాంతాల పర్యవేక్షణలో కూడా ఇది కీలక పాత్ర పోషించనుంది. ఐదేళ్ల క్రితం, అంటే 2021 ఆగస్టులో, జీఎస్ఎల్వీ–ఎఫ్10 రాకెట్ సాంకేతిక వైఫల్యం కారణంగా జిశాట్–1 (ఈవోఎస్–03) మిషన్ విఫలమైన విషయం తెలిసిందే. ఆ లోటును పూడ్చుతూ, ఇప్పుడు ఈవోఎస్–05ను విజయవంతంగా ప్రయోగించి ఇస్రో తన సత్తా చాటింది. ప్రస్తుతం ఉపగ్రహం సబ్–జియోసింక్రోనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్‌లో ఉందని, దాని సోలార్ ప్యానెళ్లు తెరుచుకొని పనిచేస్తున్నాయని ఇస్రో తెలిపింది. రాబోయే రోజుల్లో దశలవారీగా కక్ష్యను పెంచుతూ, దానిని తుది భూస్థిర కక్ష్యలో ప్రవేశపెడతారు. ఈ ప్రయోగం భారత భూపర్యవేక్షణ రంగంలో ఒక కీలక మైలురాయిగా నిలవనుంది.

## రేవంత్ రెడ్డి ఢిల్లీ టూర్ రహస్యాలు బహిర్గతం..
## 'తెలుగు స్క్రైబ్'పై సైబర్ క్రైమ్ కేసు



హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనకు సంబంధించిన అత్యంత రహస్య భద్రతా సమాచారాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారన్న ఆరోపణలపై 'తెలుగు స్క్రైబ్' అనే ఎక్స్ ఖాతా నిర్వాహకులపై కేసు నమోదైంది. సీఎం చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ (సీఎస్‌వో) కేబీ ఫ్రాంక్లిన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. రేవంత్ రెడ్డి జులై 13న ఢిల్లీ పర్యటనకు వెళ్లారు. ఈ పర్యటనకు సంబంధించి ఆయన నిమిషం–నిమిషం కార్యక్రమం, జడ్–ప్లస్ భద్రతా ఏర్పాట్లు, సీఎస–"వో అధికారిక మొబైల్ నంబర్, అత్యవసర పరిస్థితుల కోసం సీఎం బ్లడ్ గ్రూప్ వంటి సున్నితమైన వివరాలతో కూడిన వైర్‌లెస్ సందేశాన్ని సీఎం ప్రైవేట్ సెక్రటరీ కార్యాలయం నుంచి సంబంధిత అధికారులకు పంపించారు. అయితే, అదే రోజు ఈ రహస్య సమాచారాన్ని 'తెలుగు స్క్రైబ్' తమ ఎక్స్ ఖాతాలో ప్రచురించింది. దీంతో సీఎం భద్రతకు సంబంధించిన వ్యూహాత్మక వివరాలు బహిర్గతమయ్యాయి. ఈ ఘటనపై తీవ్రంగా స్పందించిన సీఎం చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ కేబీ ఫ్రాంక్లిన్, జులై 14న పోలీసులకు ఫిర్యాదు చేశారు. అత్యంత గోప్యంగా ఉండాల్సిన సమాచారం బయటకు రావడం భద్రతకు ముప్పు కలిగించే చర్య అని ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారు. అధికారుల్లో ఎవరో ఒకరు ఈ సమాచారాన్ని అక్రమంగా లీక్ చేసి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. తొలుత ఖైరతాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కాగా, ఉన్నతాధికారుల ఆదేశాలతో దర్యాప్తు కోసం దీనిని సైబర్ క్రైమ్ పోలీసులకు బదిలీ చేశారు. భారతీయ న్యాయ సంహిత, ఐటీ చట్టంలోని పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు. ఈ కేసు నమోదుపై 'తెలుగు స్క్రైబ్' ఎక్స్ వేదికగా స్పందించింది. "ఢిల్లీ పర్యటనలపై వార్త రాసినందుకు రేవంత్ రెడ్డి మరో మెడల్ ఇచ్చారు. దేశంలో ఒక సీఎం తన పర్యటనలపై వార్త రాసినందుకు కేసు పెట్టడం ఇదే మొదటిసారి" అని తమ పోస్ట్‌లో పేర్కొంది. గతంలోనూ ఈ సోషల్ మీడియా హ్యాండిల్ ప్రభుత్వం, సీఎంపై విమర్శనాత్మక పోస్టులు పెడుతూ ఉండేది. ఈ ఏడాది ఏప్రిల్‌లో యూఏపీఏ సెక్షన్ కింద ఈ ఖాతా వివరాలు ఇవ్వాలంటూ పోలీసులు 'ఎక్స్'కు నోటీసులు పంపడం అప్పట్లో చర్చనీయాంశమైంది.

## సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవం.. సర్వేపల్లి
## రాధాకృష్ణన్ జయంతి వెనుక ఉన్న స్ఫూర్తిదాయక కథ!






ఢిల్లీ: భారతదేశవ్యాప్తంగా ప్రతి ఏటా సెప్టెంబర్ 5వ తేదీన ఉపాధ్యాయ దినోత్సవాన్ని (టీచర్స్ డే) ఎంతో ఘనంగా జరుపుకుంటారు. మన భవిష్యత్తును తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించే గురువులను స్మరించుకుని, వారి సేవలకు కృతజ్ఞతలు తెలిపే ఈ ప్రత్యేకమైన రోజు, మన దేశ రెండవ రాష్ట్రపతి, గొప్ప తత్వవేత్త, విద్యావేత్త అయిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి కూడా. ఆయన కోరిక మేరకే ఆయన పుట్టినరోజును గురుపూజోత్సవంగా జరుపుకోవడం దశాబ్దాలుగా ఆనవాయతీగా వస్తోంది. ఈ సంప్రదాయం వెనుక ఒక ఆసక్తికరమైన, స్ఫూర్తిదాయకమైన కథ ఉంది. 1962లో సర్వేపల్లి రాధాకృష్ణన్ రాష్ట్రపతిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆయన శిష్యులు, మిత్రులు కొందరు సెప్టెంబర్ 5న ఆయన పుట్టినరోజును ఘనంగా నిర్వహించడానికి అనుమతి కోరారు. దానికి ఆయన ఎంతో వినమ్రంగా స్పందించారు. తన పుట్టినరోజును వ్యక్తిగత వేడుకగా కాకుండా దేశంలోని ఉపాధ్యాయులందరినీ గౌరవించేలా 'ఉపాధ్యాయ దినోత్సవం'గా జరపాలని సూచించారు. ఆ మహనీయుడి నిరాడంబరత, గురువుల పట్ల ఆయనకున్న అపారమైన గౌరవం ఈ గొప్ప సంప్రదాయానికి నాంది పలికాయి. 1888లో జన్మించిన డాక్టర్ రాధాకృష్ణన్ కేవలం రాజనీతిజ్ఞుడే కాదు, అంతకుమించి గొప్ప విద్యావేత్త. ఆయన తన జీవితంలో ఎక్కువ కాలాన్ని బోధనకే అంకితం చేశారు. కలకత్తా యూనివర్సిటీ, ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ వంటి ప్రపంచ ప్రఖ్యాత విద్యాసంస్థల్లో ఆయన ఆచార్యులుగా పనిచేశారు. యువత ఆలోచనలను, తద్వారా సమాజ నిర్మాణాన్ని ఉపాధ్యాయులే సరైన మార్గంలో నడిపించగలరని ఆయన బలంగా విశ్వసించారు. అప్పటి నుంచి ప్రతి ఏటా సెప్టెంబర్ 5న దేశవ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలల్లో గురుపూజోత్సవ వేడుకలు అంబరాన్నంటుతున్నాయి. విద్యార్థులు తమ గురువులకు బహుమతులు అందించి, ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసి తమ కృతజ్ఞతను చాటుకుంటారు. ఈ సందర్భంగా ప్రభుత్వాలు కూడా ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించి జాతీయ, రాష్ట్ర స్థాయి అవార్డులతో సత్కరిస్తాయి. సర్వేపల్లి రాధాకృష్ణన్ అందించిన ఈ గొప్ప వారసత్వం, గురువుల ప్రాముఖ్యతను ప్రతి ఏటా మనందరికీ గుర్తుచేస్తూనే ఉంటుంది.

## బాండ్ పేపర్లపై రాసిచ్చిన హామీలు ఏమయ్యాయి ?



మెదక్: రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి వెయ్యి రోజులైనా కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలతోపాటు 420 హామీల్లో ఏ ఒక్కటీ అమలు కాలేదని మాజీ మంత్రి హరీశ్‌రావు దుయ్యబట్టారు. వెయ్యి రోజుల పాలన వైఫల్యాలను ఎండగడుతూ మెదక్ జిల్లా కౌడిపల్లిలో గురువారం భారాస ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నాకు హాజరై మాట్లాడారు. వంద రోజుల్లో నెరవేరుస్తామని ఇచ్చిన బాండ్ పేపర్ల హామీలు ఏమయ్యాయని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రైతుబీమాను బంద్ చేసి, రైతుబంధు ఎగ్గొట్టి రూ.29 వేల కోట్లు రేవంత్ సర్కారు లూటీ చేసిందని ఆరోపించారు. రుణమాఫీపై చర్చకు రావాలని సీఎం రేవంత్‌రెడ్డికి సవాలు విసిరారు. కౌడిపల్లిలో అందరికీ రుణమాఫీ జరిగిందని తేలితే తాను రాజీనామా చేయడానికి సిద్ధమని, మాఫీ కాలేదని తేలితే రాజీనామా చేస్తారా అని ప్రశ్నించారు. ఇంజినీరింగ్ విద్యార్థులను క్రిమినల్ వేస్ట్ అంటారా అని దుయ్యబట్టారు. రైతులకు చెందిన పట్టాభూములను నిషేధిత జాబితాలో చేర్చిన కాంగ్రెస్‌ను వచ్చే ఎన్నికల్లో అదే జాబితాలో వేయాలని కోరారు. రేవంత్‌రెడ్డి ఇప్పటివరకు 77 సార్లు దిల్లీకి వెళ్లారని, వెయ్యి రోజుల్లో సుమారు 300 రోజులు అక్కడే ఉన్నారన్నారు. విమానం టికెట్లు దండగ తప్ప రాష్ట్రానికి తెచ్చింది శూన్యమని, కాంగ్రెస్ పాలన కుట్రలు, కబ్జాలు, సెటిల్‌మెంట్లకే పరిమితమైందని హరీశ్ ఆరోపించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉనికిని కాపాడుకునేందుకే భాజపా నేతల విమర్శలు



హైదరాబాద్: తమ పార్టీలో నెలకొన్న అంతర్గత పోరులో అధిష్ఠానం వద్ద ఉనికిని కాపాడుకునేందుకే భాజపా రాష్ట్ర నేతలు ఒకరిని మించి ఒకరు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ ధ్వజమెత్తారు. నిజంగా రాష్ట్ర ప్రయోజనాలపై ఆ పార్టీ నేతలకు చిత్తశుద్ధి ఉంటే ప్రధాని నరేంద్రమోదీని నిలదీయాలని గురువారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. 'రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు, అనుమతులపై భాజపా నేతలు ఎందుకు మాట్లాడటం లేదు? భాజపా పాలిత రాష్ట్రాలకు కేంద్రం నుంచి నిధులు, ప్రాజెక్టులు ఏవిధంగా మంజూరు అవుతున్నాయో.. తెలంగాణకు ఎందుకు కావడం లేదో సమాధానం చెప్పాలి. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తేనే తమ ఉనికిని కాపాడుకోగలమని భావించడం సరికాదు. గత భారాస ప్రభుత్వం అనేక బకాయిలు పెట్టినప్పుడు భాజపా నేతలు ఎందుకు ప్రశ్నించలేదు? మెట్రో రైల్ 2వ దశ, నవోదయ విద్యాలయాలు, కేంద్ర పాఠశాలలు, రీజినల్ రింగ్ రోడ్ సహా రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన అన్ని పెండింగ్ ప్రాజెక్టులకు కేంద్రం వెంటనే అనుమతులు, నిధులు మంజూరు చేయాలి' అని పొన్నం డిమాండ్ చేశారు.

## గోదావరిలో కాలుష్యంపై సమగ్ర అధ్యయనం చేయాలి

అమరావతి: గోదావరి నదిని కాలుష్య రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని అధికారులను ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఆదేశించారు. కాలువల ద్వారా కలుస్తున్న కాలుష్య కారక వ్యర్థాలపై దృష్టి సారించాలన్నారు. నది ప్రక్షాళనను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నామని, 'స్వచ్ఛ గోదావరి–పవిత్ర పుష్కరాలు' అనే థీమ్‌తో సమగ్ర కార్యాచరణ కొనసాగుతుందని తెలిపారు. పుష్కరాల నాటికి గోదావరి పవిత్రత ఉట్టిపడేలా, భక్తులు స్వచ్ఛమైన జలాల్లో స్నానం చేసే వాతావరణం కల్పించాలని సూచించారు. రాజమహేంద్రవరం నుంచి అంతర్వేది వరకు గోదావరిలో కలుస్తున్న అన్ని ప్రధాన, ఉప కాలువలపై సమగ్ర అధ్యయనం చేయాలని కాలుష్య నియంత్రణ మండలి అధికారులకు గురువారం ఆయన ఆదేశాలిచ్చారు. కాలుష్యంపై చర్యలు తీసుకోవాలి: ప్రతి కాలువలో క్రమం తప్పకుండా నీటి నమూనాలు సేకరించి కాలుష్య స్థాయులను నిర్ధారించాలి. పారిశ్రామిక వ్యర్థాలు నిర్ణీత ప్రమాణాలకు అనుగుణంగా శుద్ధవుతున్నాయా, లేదా అనే అంశాన్ని ప్రత్యేకంగా పరిశీలించాలి. వ్యర్థ జలాలు గోదావరిలో కలిసే ముందే శుద్ధి కావాలి. పరిమితికి మించి కాలుష్యాన్ని గుర్తించిన సందర్భాల్లో వెంటనే నియంత్రణ చర్యలు చేపట్టాలి. క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించి ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలి. రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి నుంచి విడుదల చేసిన రూ.100 కోట్ల నిధులను సమర్థంగా వినియోగించుకోవాలి. గోదావరి తీరప్రాంత గ్రామ పంచాయతీల్లో ఇప్పటికే జీరో లిక్విడ్ డిశ్చార్జ్ లక్ష్యంతో చర్యలు ప్రారంభమయ్యాయి. పుష్కరాల నాటికి గ్రామాలను మోడల్ పుష్కర పంచాయతీలుగా తీర్చిదిద్దేలా చర్యలు వేగవంతం చేయాలి.

## వన్యప్రాణుల సంరక్షణలో ఎదురవుతున్న సవాళ్లను గుర్తించండి



అమరావతి: రాష్ట్రంలో ఇటీవల చోటుచేసుకున్న వన్యప్రాణుల మరణాలపై సమగ్ర అధ్యయనం చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అటవీశాఖాధికారులను ఆదేశించారు. పులుల మరణాలపై అధ్యయనానికి అటవీశాఖ సలహాదారు మల్లికార్జునరావు, అదనపు పీసీసీఎఫ్ రాహుల్ పాండే నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఉన్నతస్థాయి కమిటీకి ఈ బాధ్యతలు అప్పగించారు. వన్యప్రాణుల ఆవాసాల నిర్వహణ, రక్షణ చర్యలు, మానవ–వన్యప్రాణి ఘర్షణల నివారణ, క్షేత్రస్థాయిలో అమలవుతున్న సంరక్షణ కార్యక్రమాల ప్రభావాన్ని సమగ్రంగా పరిశీలించి నివేదిక సమర్పించాలని సూచించారు. 'రాష్ట్రవ్యాప్తంగా వన్యప్రాణుల సంచారం ఉన్న ప్రాంతాలను సందర్శించి వాటి మరణాలకు దారితీస్తున్న అంశాలు, వాటి ఆవాసాల్లోని పరిస్థితులు, వాటి సంచార మార్గాల్లో అమలు చేస్తున్న భద్రత, వేట నిరోధక చర్యలు, పర్యవేక్షణ వ్యవస్థలు, అటవీ ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాల నియంత్రణ, నీటి వనరుల లభ్యత తదితర అంశాలను ఉన్నత స్థాయి కమిటీ క్షుణ్ణంగా పరిశీలించాలి. పులులు, చిరుతలు, ఏనుగులు, ఇతర వన్యప్రాణుల సంరక్షణకు అమలవుతున్న కార్యక్రమాలను సమీక్షించి క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సవాళ్లను గుర్తించి నివారణ చర్యలకు సూచనలు చేయాలి. మానవ–వన్యప్రాణి ఘర్షణలు తగ్గించేందుకు చేపట్టాల్సిన చర్యలు, విద్యుత్ లైన్లు, రహదారులు, రైల్వే మార్గాలు, ఇతర మౌలిక సదుపాయాల వల్ల ఏర్పడే ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిఫార్సులు చేయాలి' అని పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. ఈ వివరాలను ఉప ముఖ్యమంత్రి కార్యాలయం గురువారం ఓ ప్రకటనలో వెల్లడించింది.

# శ్రీ వేణుగోపాల స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన

### - పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి దంపతులు



పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి ఉమా రామ్మోహన్ రెడ్డి దంపతులు,పిఏసిఎస్ చైర్మన్ సిద్ధాంతి పార్థసారథి, మున్సిపల్ చైర్ పర్సన్ కుడుముల రజిత వెంకటేష్, పరిగి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ అయూబ్, కౌన్సిలర్ అఖిల బాదం శ్రీనివాస్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు ఆనం ఆంజనేయులు, మండల పార్టీ అధ్యక్షుడు జి వెంకట్ రాములు, పరిగి పట్టణ అధ్యక్షుడు గుండెల రామకృష్ణారెడ్డి ల తో కలిసి ప్రత్యేక పూజలు చేశారు



వికారాబాద్ జిల్లా పరిగి (మహి న్యూస్): శ్రీ కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని పరిగి పట్టణంలోని 8వ వార్డులో గల శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయాన్ని పరిగి ఎమ్మెల్యే, టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి ,వారి సతీమణి శ్రీమతి ఉమా రామ్మోహన్ రెడ్డి తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా దంపతులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలు సుఖశాంతులు,ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు.అనంతరం ఆలయ అర్చకుల ఆశీర్వాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఫిరంగి వెంకట్రాంరెడ్డి, రవి కాంత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ మల్లేష్, తౌరియా నాయక్, ప్రభాకర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,భక్తులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా

### - పోలీస్ సిబ్బందికి బ్రీఫింగ్



వికారాబాద్ జిల్లా పరిగి (మహి న్యూస్): తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఏ. రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గ పర్యటన నేపథ్యంలో వికారాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ ఎస్పీ శ్రీ పరితోష్



పంకజ్, జిల్లా అదనపు ఎస్పీ రాజేష్ మీనా, పోలీస్ సిబ్బందికి బ్రీఫింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా చేపట్టాల్సిన భద్రతా చర్యలు, బందోబస్తు విధులు, ట్రాఫిక్ నియంత్రణ, వీఐపీ మూమెంట్, ప్రజల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై సిబ్బందికి స్పష్టమైన సూచనలు చేశారు. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటూ, తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులు ఆదేశించారు. ఇట్టి కార్యక్రమం లో పోలీస్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొనడం జరిగింది.

# కొడంగల్ నియోజకవర్గంలో ఆయిల్ పామ్ సాగు విస్తరణకు మెగా ప్లాంటేషన్ డ్రైవ్



వికారాబాద్ జిల్లా పరిగి (మహిన్యూస్): కొడంగల్ నియోజకవర్గంలో ఆయిల్ పామ్ సాగు విస్తరణకు ఊతమిస్తూ మెగా ప్లాంటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బొమ్మరస్పేట్ మండలంలోని నాందాపూర్ గ్రామంలో మొత్తం 201.94 ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు విస్తరణకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమం ద్వారా 68 మంది లబ్ధిదారులకు చెందిన పొలాల్లో 1,154 ఆయిల్ పామ్



మొక్కలను నాటడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయ ఉత్పత్తి కమిషనర్ సురేంద్ర మోహన్ ఉద్యాన శాఖ సంచాలకురాలు యాస్మిన్ భాష గారు హాజరై రైతులకు ఆయిల్ పామ్ సాగు ప్రాధాన్యత, దీర్ఘకాలిక ప్రయోజనాలు మరియు సాగులో పాటించాల్సిన పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, రైతులు సంప్రదాయ పంటలతో పాటు దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయాన్ని అందించే ఆయిల్ పామ్ వంటి పంటల వైపు దృష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వం సంబంధిత సంస్థల సహకారంతో ఆయిల్ పామ్ సాగును మరింత విస్తరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అదేవిధంగా, రైతులు గ్రామ స్థాయిలో ఆయిల్ పామ్ సాగుపై ఇతర రైతులకు అవగాహన కల్పించి, ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించాలని కోరారు. గ్రామాల్లో మరింత మంది రైతులు ఆయిల్ పామ్ సాగు చేపట్టేలా ప్రోత్సహించి, రాబోయే కాలంలో అధిక విస్తీర్ణంలో ఆయిల్ పామ్ తోటల ఏర్పాటుకు కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో లిఉద్యాన అధికారి కమల గారు, కొడంగల్ మండల ఉద్యానవన అధికారి సురేంద్రనాథ్ లి, ఈకో పామ్ ఆయిల్ అండ్ ఫ్యాట్స్ ప్రైవేట్ లిమిటెడ్ వికారాబాద్ జిల్లా మేనేజర్ రాము , ఉద్యానవన శాఖ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, ఈకో పామ్ కంపెనీ సిబ్బంది, మైక్రో ఇరిగేషన్ కంపెనీ ప్రతినిధులు, స్థానిక గ్రామ సర్పంచ్ లక్ష్మి గారు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట రాములు గౌడ్ , కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్ , ఇతర ప్రజాప్రతినిధులు, రైతులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రైతులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు సంబంధిత కంపెనీ ప్రతినిధుల సమిష్టి భాగస్వామ్యం, సమన్వయంతో ఈ మెగా ప్లాంటేషన్ డ్రైవ్ ఘన విజయవంతమైంది. రైతుల భాగస్వామ్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా నాందాపూర్ గ్రామంలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం గణనీయంగా పెరగనుండటంతో పాటు, కొడంగల్ నియోజకవర్గ వ్యాప్తంగా ఆయిల్ పామ్ సాగు విస్తరణకు మరింత ప్రోత్సాహం లభించనుంది. "రైతుల అభివృద్ధి -- ఆయిల్ పామ్ సాగు విస్తరణ -- సుస్థిర ఆదాయమే లక్ష్యం" అనే ఉద్దేశంతో ఈ మెగా ప్లాంటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# సాయి శారద విద్యాలయంలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు...

### ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు.



వికారాబాద్ జిల్లా పరిగి (మహి న్యూస్): వికారాబాద్ జిల్లా పరిగి మండలం రూప్ కంపెట్ శ్రీ సాయి శారద విద్యాలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థులు శ్రీకృష్ణులు గోపికలుగా వేషధారణ ధరించి, గ్రామంలోని పురవీధుల వీధుల గుండా సాంస్కృతిక కార్యక్రమాలతో, కోలాటం నృత్యాలతో ఊరేగింపు నిర్వహించారు. వేడుకల్లో భాగంగా ఉట్టి కొట్టు కార్యక్రమం పలువురిని అలరించింది. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ ఎల్లయ్య, పాఠశాల ప్రధానాచార్యులు విద్యా సాగర్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# గడువు లోపట కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధి పనులు పూర్తి చేయాలి!

# అధికారులను ఆదేశించిన సీఎం రేవంత్ రెడ్డి

వికారాబాద్ జిల్లా పరిగి (మహి న్యూస్): వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం అభివృదద్ది పనులు యుద్ధప్రాతిపదికన నాణ్యత తో నిర్ణత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజజవర్గంలోని హకీంపేటలో కొడంగల్ నియోజకవర్గం అభివృద్ధి పనుల పై రాష్ట్రంలోని వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. జులై 21న నిర్వహించిన సమీక్ష సందర్బంగా ఆయా శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులకు నిర్దేశించిన లక్ష్యాలు, ఇప్పటి వరకు పూర్తి చేసిన లక్ష్యాల పై సమీక్ష నిర్వహించారు. అంతకుముందు హకీంపేటలో 200 ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్న ఎడ్యుకేషన్ హబ్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఇరిగేషన్, హెచ్ఎండిఏ (రేడియల్ రోడ్డు ), టి జి ఐ ఐ సి (ఇండస్ట్రియల్ ఎస్టేట్), ఆర్ అండ్ బి, పబ్లిక్ హెల్త్, పంచాయతీరాజ్, టీజీ డబ్ల్యు ఐ డి సి, ఆర్ టి సి, హౌసింగ్, వ్యవసాయము మరియు ఉద్యాన శాఖ, విద్యాశాఖ, వైద్య ఆరోగ్య శాఖ, పర్యాటక శాఖల పై సంబంధిత ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆయా శాఖల అధికారులు తమ శాఖకు సంబంధించిన పనుల పురోగతిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్బంగా ముందుగా ఇరిగేషన్ శాఖ పై సమీక్ష నిర్వహించారు. మాక్తల్, నారాయణపేట, కొడంగల్ ఇరిగేషన్ ప్రాజెక్టు కు సంబంబదించి ఫేజ్ 1,2,3 కలిపి సమాంతరంగ పనులు నిర్వహించాలని ఎట్టి పరిస్థితిలోను ఆలస్యానికి తావు ఇవ్వొద్దని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఏ నెలకు ఆ నెల లక్ష్యాలు నిర్దేశించుకొని పూర్తి చేయాలి. నిధులు లేని కారణంగా పనులు ఆగిపోయాయని వినపడవద్దని, నిధులు ఎప్పటికప్పుడు విడుదల



అయ్యేవిధగా చూడాలని ఆర్థిక శాఖ కార్యదర్శిని ఆదేశించారు. భూసేకరణ పారదర్శకంగా నిబంధనల ప్రకారం జరిగేవిధంగా చూడాలి. భూత్పూర్ రిజర్వాయర్ సామర్థ్యం పెంచాలని మంత్రి వాకిటి శ్రీహరి సూచించడం జరిగిందని, దీనికి సంబంధించి సాధ్యాసాధ్యాలను పరిశీలించి నివేదిక ఇవ్వాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఫేజ్ 2 కు సంబంధించి గ్రావిటి కేనాల్ పనులకు త్వరగా టెండర్ పిలవాలని ఆదేశించారు. ఇప్పటి వరకు మూడు




ఫేజ్ లకు కలిపి 1053 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. ఏమయినా ఇబ్బందులు వస్తే వెంటనే తన దృష్టికి తీసురావాలని సూచించారు.



## హెచ్. యం. డి. ఎ రేడియల్ రోడ్డు పై సమీక్షలు

రంగారెడ్డి, వికారాబాద్, నారాయణపేట 81 కిలో మీటర్ల రోడ్డుకు సంబంధించి భూసేకరణ పెండింగ్ పెట్టవద్దని, త్వరగా భూసేకరణ చేసి త్వరగా టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. భూసేకరణ అధికారులు కలెక్టర్లతో సమన్వయం చేసుకుంటూ యుద్ధ ప్రాతిపదికన పూర్తి అయ్యేవిధంగా చూడాలి. అక్టోబర్ చివరికల్లా అన్ని పూర్తి చేసుకొని నవంబర్ 1 నుండి రోడ్డు పనులు ప్రారంభించి 18 నెలల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. నాణ్యత విషయంలో ఏమాత్రం తేడాలు వచ్చిన కఠిన చర్యలు తప్పవని హేచ్చరించారు.

## కొడంగల్ నియోజకవర్గంలో సమీకృత పారిశ్రామిక ప్రాజెక్టు పై సమీక్ష

కొడంగల్ నియోజకవర్గం లో సమీకృత పారిశ్రామిక ప్రాజెక్టు అభివృద్ధికి 4000 ఎకరాల భూసేకరణ త్వరగా పూర్తి అయ్యేవిధంగా చూడాలి. ఇప్పటికే జరిగిన భూసేకరణలో ఆక్రమణలు జరుగకుండా ఫెన్సింగ్ వేసి పోలీస్ పెట్రోలింగ్ చేయాలని సూచించారు. పరిశ్రమలు వచ్చే విధంగా అక్టోబర్ లొ పారిశ్రామిక ఎక్స్పోజర్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు చేయాలి. అదేవిధంగా వ్యవసాయ ఎక్స్పోజర్ సైతం ఏర్పాటు చేసేవిధంగా చర్యలు తీసువాలి. హౌజింగ్ లే అవుట్ పూర్తి చేసి మోడల్ ఇళ్లు నిర్మించి లబ్ధిదారుకు చూపించాలి. ఆధునిక సాంకేతికతతో ఇళ్ళు నాణ్యతతో త్వరగా పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలి.

## రోడ్లు భవనాల శాఖ

నియోజకవర్గంలోని ఏ ఒక్క తాండాకు రోడ్డు లేదని ఫిర్యాదు రాకూడదని ప్రతి తాండాకు రోడ్డు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి. డిసెంబర్ 2027 లోగ నియోజకవర్గంలో అన్ని రోడ్లు పూర్తి కావాలని ఆదేశించారు. దౌల్తాబాద్ అంబేద్కర్ విగ్రహం నుండి చంద్రవంచ గుండా మహబూబ్ నగర్ చించొలి అలిపే రోడ్డును విస్తరించి డబుల్ రోడ్డు చేయాలని ఆదేశించారు. వాగుల మీద నాన్యమైన వంతెనలు నిర్మించాలి. పబ్లిక్ హెల్త్ పై సమీక్ష నిర్వహిస్తూ మున్సిపాలిటీల్లో అక్కడక్కడా తవ్వేసి వదిలిపెడుతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని, అలా జరుగకుండా పనులు నాణ్యతతో పూర్తి చేయాలి. కొడంగల్ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయం పనులు సకాలంలో పూర్తి చేయాలని అదేవిధంగా రోడ్డువిస్తరణ పనులు సైతం నిర్ణత సమయంలో పూర్తి చేయాలని ఆదేశించారు. అమృత్ 2.0 కింద తాగు నీరు పనులు త్వరగ పూర్తి చేయాలి. మద్దూరు మున్సిపాలిటీ లొ రోడ్డు విస్తరణ, డ్రైన్ పనులు నిర్ణిత గడువులో పూర్తి చేయాలి. కొడంగల్, కోస్గి, మద్దూర్ మున్సిపాలిటి పరిధిలో మౌలిక వసతులు నాణ్యత తో గడువుగా పూర్తి చేయాలి. పోతిరెడ్డి నుండి సంపల్లి వరకు రోడ్డు వేసే విధంగా చర్యలు తీసుకోవాలి. తాండూరు శాసన సభ్యులు బి. మనోహర్ రెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామోహన్ రెడ్డి, వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి, నారాయణపేట కలెక్టర్ ప్రియాంక, ఫైనాన్స్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్, ఆయా శాఖలా ఉన్నతా ధికారులు పాల్గొన్నారు.

# పరిగి నియోజకవర్గంలో అభివృద్ధి-సంక్షేమమే లక్ష్యంగా ముందుకు

### : ఎమ్మెల్యే డా. టి. రామ్మోహన్ రెడ్డి వెయ్యి రోజుల పాలనలో రేవంత్ రెడ్డి సంక్షేమ పాలన

వికారాబాద్ జిల్లా పరిగి (మహి న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా పరిగి నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ఎమ్మెల్యే డా. టి. రామ్మోహన్ రెడ్డి మాట్లాడారు. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదలు, రైతులు, మహిళలు, యువత, మైనారిటీలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ ప్రజా పాలన కొనసాగిస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. పరిగి నియోజకవర్గంలో ఇప్పటికే 3,500 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తికాగా, మరో 2,500





ఇళ్లు మంజూరయ్యాయని, మొత్తం 6,000 ఇళ్ల ద్వారా పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేస్తున్నామని చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని ఇందిరమ్మ ఇళ్లు తీసుకువచ్చేందుకు ముఖ్యమంత్రిని కోరుతున్నట్లు తెలిపారు. రైతులకు ఇచ్చిన హామీ మేరకు ?2 లక్షల వరకు రుణమాఫీ అమలు చేసి, పరిగి నియోజకవర్గ రైతులకు సుమారు ?300 కోట్ల రుణమాఫీ జరిగిందని పేర్కొన్నారు. అదేవిధంగా రేషన్ కార్డుల ద్వారా పేద కుటుంబాలకు నాణ్యమైన సన్నబియ్యం అందించడం, అర్హులైన వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు పెన్షన్లు అందించే కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు.

## పరిగి అభివృద్ధికి భారీ ప్రణాళిక

పరిగి నియోజకవర్గంలో సాగునీటి ప్రాజెక్టులు, రహదారులు, రైల్వే, విద్యుత్, వైద్యం, విద్య, పరిశ్రమలు వంటి అన్ని రంగాలను సమగ్రంగా అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. కొందుర్గ్--పరిగి--లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు భూసేకరణకు ?587 కోట్లు, పరిగి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి సుమారు ?28 కోట్లు, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు ?200 కోట్లు, పరిగి పట్టణ అభివృద్ధికి, రహదారులకు భారీగా నిధులు మంజూరయ్యాయని తెలిపారు. పరిగి--వికారాబాద్, పరిగి--షాద్‌నగర్ రహదారుల అభివృద్ధి, హమ్ రోడ్ల పనులు, వివిధ గ్రామాల్లో డబుల్ రోడ్లు, బ్రిడ్జిలు, కల్వర్టుల నిర్మాణం కొనసాగుతున్నాయని చెప్పారు.

## విద్యుత్ రంగంలో బలోపేతం

పరిగి నియోజకవర్గంలో భవిష్యత్ తరాలకు విద్యుత్ సమస్యలు లేకుండా 220 కె.వి, 33/11 కె.వి సబ్‌స్టేషన్ల నిర్మాణానికి చర్యలు తీసుకున్నామని తెలిపారు. జాఫర్‌పల్లి, తుంకులగడ్డ, నస్కల్, పరిగి తదితర ప్రాంతాల్లో విద్యుత్ మౌలిక వసతుల పనులు కొనసాగుతున్నాయని చెప్పారు.

## రైల్వే, రింగ్ రోడ్, ఎయిర్‌పోర్ట్ కనెక్టివిటీ

పరిగి ప్రజల చిరకాల కోరిక అయిన రైల్వే లైన్ కోసం సర్వే పనులు పూర్తయ్యాయని, వికారాబాద్--నస్కల్--పరిగి--కొడంగల్--నారాయణపేట రైల్వే మార్గాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా రీజినల్ రింగ్ రోడ్, శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు మెరుగైన రహదారి అనుసంధానం ద్వారా పరిగి ప్రాంతానికి రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడతాయని చెప్పారు.

## దేశ రక్షణకు ఉపయోగపడే నేవీ ప్రాజెక్టు

పరిగి నియోజకవర్గంలో సుమారు ?3,000 కోట్ల నేవీ ప్రాజెక్టు రావడం గర్వకారణమని, దీనివల్ల ప్రాంత అభివృద్ధితో పాటు యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా

తనను పరిగి ప్రజలు ఒక అన్నగా, తమ్ముడిగా భావించి అందిస్తున్న ప్రేమ, గౌరవం, సహకారానికి ఎమ్మెల్యే డా. టి. రామ్మోహన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. "పరిగి ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని ఎప్పటికీ వమ్ము చేయను. ప్రజలకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా, ఎలాంటి సమస్య ఉన్నా నా వంతు సహాయం అందించడానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను. పరిగి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, రాబోయే తరాలకు మంచి భవిష్యత్తును అందించడమే నా లక్ష్యం" అని ఎమ్మెల్యే తెలిపారు.

రాష్ట్రంలో రేవంత్ అన్న -- పరిగిలో రామ్మోహన్ అన్న
అభివృద్ధి -- సంక్షేమం -- ప్రజా పాలన!

# కేసీఆర్ ఎమ్మెల్యే పదవికి వెంటనే రాజీనామా చేయాలి

### : చౌడపూర్ మండల్ పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్ చౌడాపూర్ మండలంలో ఘనంగా బైక్ ర్యాలి నిరసన

వికారాబాద్ జిల్లా పరిగి (మహి న్యూస్): తెలంగాణ ప్రజల సమస్యలను పట్టించుకోకుండా, ప్రజలకు అందుబాటులో లేకుండా ఫార్మ్‌హౌస్‌కే పరిమితమైన మాజీ ముఖ్యమంత్రి , ఎమ్మెల్యే కేసీఆర్ తీరును నిరసిస్తూ ఈరోజు చౌడాపూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.

## మరికల్ గ్రామంలో ప్రారంభమైన బైక్ ర్యాలీ

కన్మన్ కల్వ



కొత్తపల్లి
లింగన్నపల్లి
కొత్తపల్లితండా
మక్త వెంకటాపూర్
వీరాపూర్
మందేపాల్
చౌడాపూర్ మండల కేంద్రం

వివిధ గ్రామాల మీదుగా సాగిన ఈ బైక్ ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేసీఆర్ తీరుపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం . చంద్రశేఖర్ మాట్లాడుతూ– "ఒక గ్రామ పంచాయతీకి సర్పంచ్‌గా పనిచేసే వ్యక్తికి గౌరవ వేతనం తక్కువగా ఉన్నప్పటికీ, గ్రామంలో ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ తన బాధ్యతలను నిర్వర్తిస్తారు. అలాంటిది ప్రజలు ఎన్నుకున్న ఎమ్మెల్యేగా బాధ్యతలు నిర్వహిస్తూ నెలకు సుమారు ?2,50,000 జీతం తీసుకుంటూ, ప్రజల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించకుండా, ప్రజలకు అందుబాటులో లేకుండా ఫార్మ్‌హౌస్‌కే పరిమితం కావడం ప్రజాస్వామ్యానికి తగదు. ప్రజలు ఎన్నుకున్న ఎమ్మెల్యేగా ప్రజల సమస్యలపై స్పందించలేని కేసీఆర్ వెంటనే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి" అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీవైస్ చైర్మన్ రామ్మోహన్ శర్ పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఎలపాటిఅశోక్ కుమార్ మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు ,ఉప సర్పంచులు , ఎస్సీ సెల్ , బీసీ సెల్ ,ఎస్టీ సెల్, మైనార్టీ సెల్ అధ్యక్షులు , పీఏసీఎస్ డైరెక్టర్లు , ఆత్మ కమిటీ డైరెక్టర్లు , అన్ని గ్రామాల గ్రామ కమిటీ అధ్యక్షులు , యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు , కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు , గ్రామ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొని బైక్ ర్యాలీని విజయవంతం చేశారు.

## దివ్యాంగ మహిళపై లైంగిక దాడి యత్నం..

# తరిమి కొట్టిన వీధి కుక్కలు!



చెన్నై: తమిళనాడులోని కోయంబత్తూర్‌లో దిగ్భ్రాంతికర సంఘటన చోటు చేసుకుంది. మానసిక వికలాంగురాలైన మహిళను లైంగిక దాడి నుంచి వీధి కుక్కలు కాపాడిన వైనం నెట్టింట వైరల్‌గా మారింది. తమిళనాడులోని కోయంబత్తూరులో గురువారం తెల్లవారు జామున ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది. నివేదికల ప్రకారం, రోడ్డు పక్కన నిద్రిస్తున్న మానసిక దివ్యాంగురాలైన మహిళపై ఓ యువకుడు లైంగిక దాడికి యత్నించాడు. తుడియలూర్ ప్రాంతంలోని జాతీయ రహదారిపై ఉన్న రైల్వే వంతెన కింద ఈ ఘటన జరిగింది. నిందితుడు రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తూ, రోడ్డు పక్కన పడి ఉన్న ఆ మహిళను గమనించాడు. చుట్టుపక్కల ఎవరూ లేరని నిర్ధారించు కున్నాక, అతను ఆమెపై దాడికి యత్నించాడు. మానసిక వైకల్యంతో వీధుల్లో నివసించే ఆ మహిళ భయపడి, సహాయం కోసం కేకలు వేసింది. అయితే ఎవరూ రాలేదు. నిందితుడు ఆమెపై దాడిచేస్తున్నపుడు ఆమె ప్రతిఘటించడానికి ప్రయత్నించింది. కానీ చుట్టుపక్కల ఎవరూ లేరనేధైర్యంతో అతను తన పట్టువీడలేదు. అయితే, రోడ్డుపై ఉన్న రెండు వీధి కుక్కలు ఈ విషయాన్ని గమనించి గట్టిగా అరవడం ప్రారంభిచాయి. మొరుగుతూనే అతని పైకి లంఘించాయి. అయినా ఆమెను వదలకపోవడంతో, కుక్కలు అతనిపై ఎటాక్ చేసి మరీ అక్కడి నుంచి తరిమికొట్టాయి. ఈ దాడికి సంబంధించిన జజుఎ దృశ్యాలు బయటకు రావడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. ఆ తర్వాత, లైంగిక దాడికి ప్రయత్నించిన ఆరోపణపై పోలీసులు భూపతి అనే వ్యక్తిని అరెస్టు చేశారు. ఘటన జరిగిన సమయంలో అతను మద్యం మత్తులో ఉన్నాడని పోలీసులు తెలిపారు. మరోవైపు నిస్సహాయురాలైన మహిళను కాపాడిన ఈ వీడియో చూసిన నెటిజన్లు వీధికుక్కల విశ్వాసాన్ని కొనియాడు తున్నారు.

## టీఎంసీ కార్యాలయంపై దుండగుల దాడి: అభిషేక్ బెనర్జీ



కోల్‌కతా: బెంగాల్ రాజధాని కోల్‌కతాలోని కామాక్ స్ట్రీట్‌లో ఉన్న టీఎంసీ కార్యాలయంపై దుండగులు దాడి చేశారని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ అభిషేక్ బెనర్జీ ఆరోపించారు. ఈ ఘటన వెనుక బీజేపీ హస్తముందన్నారు. 'విధ్వంసం, హింస, అరాచకం.. బీజేపీ కార్యకర్తలకు చట్టం, న్యాయవ్యవస్థ అంటే లెక్కలేనట్లుగా కనిపిస్తోంది' అని అభిషేక్ వ్యాఖ్యానించారు. నెల రోజుల వ్యవధిలోనే బీజేపీ గూండాలు కోల్‌కతాలోని అమ్తాలా, కామాక్ స్ట్రీట్ పార్టీ కార్యాలయాలను నాశనం చేశారన్నారు. కోల్‌కతా పోలీసులు తమ ఫోన్‌కాల్స్‌కు, ఈమెయిల్స్‌కు దాడి జరిగిన రెండు గంటల వరకు స్పందించలేదని అభిషేక్ ఆరోపించారు. గురువారం వేకువజామున 4.30 గంటల వేళ దుండగులు మాస్కులు, హెల్మెట్లు ధరించి కార్యాలయంలోకి జొరబడ్డారని, సెక్యూరిటీ సిబ్బందిపై దాడి చేసి, లోపలున్న ఫర్నిచర్, కంప్యూటర్లను ధ్వంసం చేశారన్నారు. సిబ్బంది వద్ద సెల్‌ఫోన్లు, లోపలున్న టీవీలను ఎత్తుకుపోయారని చెప్పారు. ఇందుకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజీలను ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. అభిషేక్ ఆరోపణలను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సామిక్ భట్టాచార్య కొట్టిపారేశారు. తాము ప్రతీకార రాజకీయాలకు పాల్పడబోమని, పార్టీ కార్యాలయాలపై దాడులకు మద్దతివ్వబోమని స్పష్టం చేశారు. ఈ విధ్వంసంతో బీజేపీ కార్యకర్తలకు ఎటువంటి సంబంధం లేదని ఆయన అన్నారు. కాగా, టీఎంసీ కార్యాలయంపై దాడి ఘటనకు సంబంధించి ఆరుగురిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల ముందు వరకు వీరు టీఎంసీలోనే ఉన్నట్లు తమ ప్రాథమిక దర్యాప్తులో తేలిందని చెప్పారు.

### బీజేపీ నేతల ఇళ్ల వద్ద ధర్నాలు చేస్తాం: మమతా బెనర్జీ

కామాక్ స్ట్రీట్ టీఎంపీ కార్యాలయంపై దాడిని మాజీ సీఎం మమతా బెనర్జీ ఖండించారు. టీఎంసీ నేతలు, కార్యాలయాలపై ఇదే విధంగా దాడులు కొనసాగిన పక్షంలో తాము ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. ఢిల్లీలోని బీజేపీ నేతల నివాసాల ఎదుట ధర్నాకు దిగుతామని ఆమె హెచ్చరించారు. కామాక్ స్ట్రీట్ కార్యాలయంలోని పరికరాలు, పత్రాలను బీజేపీ మనుషులు ఎత్తుకుపోయారన్నారు. ఇదంతా కోల్‌కతా పోలీసులకు తెలిసే జరిగిందన్నారు. బీజేపీ పాలనలో రాష్ట్రంలో శాంతిభద్రతలు దిగజారుతున్నాయనేందుకు ఈ ఘటనే ఓ ఉదాహరణ అని చెప్పారు. బెంగాల్‌లో బీజేపీ అరాచకత్వానికి తెరతీసిందని మమత విమర్శించారు.

## 'ఒక్కొక్కటిగా బయటపడుతున్న లోకేష్ బండారం'



తాడేపల్లి: కూటమి ప్రభుత్వ హయాంలో చేపట్టింది మెగా డీఎస్సీ కాదని, యువగళం డీఎస్సీ అంటూ మాజీ మంత్రి పేర్ని నాని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వం చేసిన పాపాలను ఎల్లకాలం దాచిపెట్టలేరని, రోజుకో నిజం బయటపడుతోందని విమర్శించారు. రాష్ట్రంలో వెలుగులోకి వస్తున్న డీఎస్సీ అక్రమాలపై శుక్రవారం తాడేపల్లి వైఎస్సార్‌సీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. నారా లోకేష్ చేపట్టిన పాదయాత్రలో పాల్గొన్న తమ అనుచరులకు, కార్యకర్తలకే స్పోర్ట్స్ కోటా పేరిట అక్రమంగా ఉపాధ్యాయ ఉద్యోగాలు కట్టబెట్టారు. కనీసం టెట్ అర్హత సాధించని వారికి, తక్కువ మార్కులు వచ్చిన వారికి కూడా ఉద్యోగాలు ఎలా కట్టబెట్టారో మంత్రి లోకేష్ సమాధానం చెప్పాలి. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నిబంధనను కఠినంగా వర్తింపజేస్తూ, తమ యువగళం టీచర్లకు మాత్రం ఎలాంటి అర్హతలూ లేకపోయినా మినహాయింపు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. కర్నూలు జిల్లాలో ప్రారంభమైన ఈ అక్రమాల డొంక ఇప్పుడు రాష్ట్రంలోని మిగతా జిల్లాలకూ విస్తరిస్తోంది. కౌతాళం మండలంలోనే ఏకంగా 24 మంది, ఒకే చోట ఐదుగురు స్పోర్ట్స్ కోటా టీచర్లు పనిచేస్తున్నారు. రాష్ట్రంలో ఆదరణ లేని జూడో ఆట పేరుతో నకిలీ సర్టిఫికేట్లు సృష్టించి దాదాపు 30 మందికి ఉద్యోగాలు ఇచ్చారు. అలాగే చిత్తూరు జిల్లాలో కేవలం 79 మార్కులు వచ్చిన వారికి, తూర్పు గోదావరి జిల్లాలో అసలు అర్హతే లేని వారికి నియామకాలు చేపట్టారు. ఇటువంటి ఉపాధ్యాయులు రేపటి తరం పిల్లలకు ఏం పాఠాలు చెబుతారని ఆవేదన వ్యక్తం చేశారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) పూర్తిగా అవినీతి అడ్డాగా మారింది. క్రీడా సర్టిఫికేట్లను కనీసం వెరిఫికేషన్ చేయకుండా నియామకాలు ఎలా పూర్తి చేస్తారని పేర్ని నాని మండిపడ్డారు. చంద్రబాబు, లోకేష్‌లకు ధైర్యముంటే స్పోర్ట్స్ కోటా కింద ఎంపికైన టీచర్ల జాబితాను, వారి సర్టిఫికేట్లను వెంటనే బహిర్గతం చేయాలని సవాల్ విసిరారు. మెగా డీఎస్సీలో జరిగిన ఈ భారీ కుంభకోణంపై ప్రభుత్వం తక్షణమే సీబీఐ విచారణ జరిపించాలని, ఈ అక్రమాలను కప్పిపుచ్చుకోవడానికే ప్రభుత్వం మరో డీఎస్సీ అంటూ ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కొండా సురేఖ బర్తరఫ్‌పై టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కీలక వ్యాఖ్యలు




న్యూఢిల్లీ: కొండా సురేఖ బర్తరఫ్‌పై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న పరిణామాలపై ఆయన ఢిల్లీలో మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. కొండా సురేఖ తన కూతురు కొండా సుష్మిత చేసిన వ్యాఖ్యలను వెంటనే ఖండించి ఉండాల్సింది. అలా ఖండించకపోవడం వల్లే ఈ అంశాన్ని ఏఐసీసీ చాలా సీరియస్‌గా తీసుకుంది. కొండా సురేఖ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగాలని తాము బలంగా కోరుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డికి ఎవరినీ బ్లాక్‌మెయిల్ చేయాల్సిన అవసరం గానీ, పరిస్థితి గానీ లేదని మహేష్ గౌడ్ తేల్చిచెప్పారు.

# గాల్లోనే ఆహుతి చేస్తుంది

**శత్రువుల డ్రోన్లను గాల్లోనే గుర్తించి వేటాడే డ్రోన్**
**'ఆహుతి మార్క్--2'డ్రోన్‌ను ఆవిష్కరించిన హైదరాబాద్ స్టార్టప్**
**దక్షిణ ఆసియాలోనే అత్యధిక వేగ పరిమితి నమోదు**
**మొదటి తరం 'ఆహుతి'డ్రోన్ అందుకున్నది 300కి.మీ వేగమే**
**దీని వేగం గంటకు 498కి.మీ..**
**సరిహద్దు రక్షణలో సరికొత్త విప్లవం...**
**ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం**
**బిట్స్ పిలానీ హైదరాబాద్ క్యాంపస్‌లో రూపకల్పన**



భారత రక్షణ రంగ సాంకేతికతలో హైదరాబాద్ స్టార్టప్ సరికొత్త చరిత్ర లిఖించింది. శత్రువుల డ్రోన్ దాడులను గగనతలంలోనే అత్యంత వేగంగా తిప్పికొట్టే 'ఆహుతి మార్క్--2' ఎలక్ట్రిక్ మల్టీరోటర్ డ్రోన్ ఇంటర్‌సెప్టర్‌ను అపోలియాన్ డైనమిక్స్(డిఫెన్స్ స్టార్టప్ కంపెనీ)తయారు చేసింది. ఈ డ్రోన్ గంటకు 498 కిలోమీటర్ల గరిష్ట వేగాన్ని అందుకొని ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో తన పేరును అధికారికంగా నమోదు చేసుకుంది. తద్వారా దక్షిణ ఆసియాలోనే అత్యధిక వేగ పరిమితిని నమోదు చేసి సరికొత్త రికార్డు సృష్టించింది. బిట్స్ పిలానీ హైదరాబాద్ క్యాంపస్‌లో ఈ స్టార్టప్ 2025లో ప్రారంభమైంది. సంస్థ వ్యవస్థాపకులు జయంత్ ఖత్రి, శౌర్య చౌదరి నేతృత్వంలో ఈ సాంకేతికత రూపుదిద్దుకుంది. అమన్ విరానీ, మానస్ విచారే, ఇషాన్ సూరిలతో కూడిన ప్రతిభావంతమైన బృందం ఈ రికార్డు స్థాయి డ్రోన్‌ను రాత్రింబగళ్లు కష్టపడి అభివృద్ధి చేసింది. ముఖ్యంగా హై--స్పీడ్ డ్రోన్ పైలట్ అయిన అమన్ విరానీ ఈ డ్రోన్ ప్రయోగాత్మక పరీక్షల్లో, అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారు.

### పాత రికార్డులు బద్దలు..

గతంలో భారతదేశంలో మల్టీరోటర్ డ్రోన్ల గరిష్ట వేగం గంటకు 325 కిలోమీటర్లుగా నమోదైంది. అయితే ఆహుతి మార్క్--2 ఆ పాత రికార్డును భారీ వ్యత్యాసంతో అధిగమించింది. 2025లో రూపొందించిన మొదటి తరం 'ఆహుతి' డ్రోన్ గంటకు 300 కిలోమీటర్ల వేగాన్ని మాత్రమే అందుకోగలిగింది. కేవలం ఒకే సంవత్సరంలో ఈ బృందం పాత నమూనాను పూర్తిగా ప్రక్షాళన చేసి, సరికొత్త సాంకేతికతతో పునర్నిర్మించింది. దీనివల్ల డ్రోన్ వేగం ఏకంగా 66 శాతం పెరిగి గంటకు 498 కిలోమీటర్లకు చేరుకుంది. దక్షిణ ఆసియాలోనే ఇంతటి వేగవంతమైన మల్టీరోటర్ డ్రోన్ మరొకటి లేదని కంపెనీ చెబుతోంది. డ్రోన్ ఇంటర్‌సెప్టర్ అంటే శత్రువుల డ్రోన్లను గాల్లోనే గుర్తించి, వాటిని అడ్డుకుని, నాశనం చేసే ఒక అధునాతన రక్షణ వ్యవస్థ. సరళంగా చెప్పాలంటే డ్రోన్‌లను వేటాడే మరో డ్రోన్ లేదా మిస్సైల్ అన్నమాట.

### యుద్ధ వ్యూహాలలో మార్పులు..

ప్రస్తుత ఆధునిక యుద్ధాలలో తక్కువ ఖర్చుతో కూడిన 'షాహెద్'రకానికి చెందిన డ్రోన్ల వినియోగం విపరీతంగా పెరిగింది. ఇటువంటి చౌకబారు శత్రు డ్రోన్లను ఎదుర్కొనేందుకు లక్షల రూపాయల విలువైన ఖరీదైన క్షిపణులను ఉపయోగించడం ఆర్థికంగా భారం అవుతుంది. ఈ సమస్యకు పరిష్కారంగానే అపోలియాన్ డైనమిక్స్ ఈ అత్యాధునిక ఇంటర్‌సెప్టర్‌ను తక్కువ ఖర్చుతో అందుబాటులోకి తెచ్చింది. శత్రువుల దాడిని తిప్పికొట్టడంలో వేగమే అత్యంత కీలకమని, గంటకు 498 కిలోమీటర్ల వేగంతో తాము ఏ రకమైన వైమానిక ముప్పునైనా సమర్థవంతంగా అడ్డుకోగలమని సంస్థ వ్యవస్థాపకులు ధీమా వ్యక్తం చేశారు.

### సైన్యానికి సరఫరా..

ఈ అసాధారణ వేగాన్ని అందుకోవడానికి డ్రోన్ ఫ్రేమ్, ప్రొపల్షన్ వ్యవస్థ, మోటార్ల అమరికను సుమారు పది సార్లు పునఃసమీక్షించి మార్పులు చేశారు. ఈ డ్రోన్ ప్రయాణించే సమయంలో ఒకేసారి 400 యాంపియర్ల విద్యుత్ ప్రవాహాన్ని గ్రహిస్తుంది. ఇదే దీని వేగానికి ప్రధాన కారణం. భారత సైన్యం సహకారంతో బాబినా, గోపాల్‌పూర్ వంటి సైనిక ఫైరింగ్ కేంద్రాలలో ఈ వ్యవస్థలను విజయవంతంగా పరీక్షించారు. ఇప్పటికే ఈ సంస్థ భారత సైన్యానికి గంటకు 300 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే కామికేజ్ డ్రోన్లను సరఫరా చేసింది.

### క్రూజ్ క్షిపణి లక్ష్యంగా..

ప్రమాదకర సరిహద్దు ప్రాంతాలలో మానవ రహిత వ్యవస్థలను ఉపయోగించడం ద్వారా సైనికుల ప్రాణాలను కాపాడటమే కంపెనీ ముఖ్య ఉద్దేశం. అగ్ని క్షిపణి కార్యక్రమానికి మాజీ ప్రోగ్రామ్ డైరెక్టర్‌గా వ్యవహరించిన ప్రొఫెసర్ ఎం.రామ మనోహర బాబు ప్రస్తుతం ఈ సంస్థ సలహా మండలిలో సేవలందిస్తున్నారు. ఈ సంస్థ 2032 నాటికి వేలాది కిలోల పేలుడు పదార్థాలను మోసుకెళ్లగల భారీ పవర్ క్రూజ్ క్షిపణి ప్లాట్‌ఫామ్‌ను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

# మన వెన్నంటి చిన్నికృష్ణుడు...



లోక కల్యాణం కోసం శ్రీహరి ధరించిన దశావతారాలలో రామావతారం తర్వాత మళ్లీ అంతటి పరిపూర్ణమైన అవతారం శ్రీ కృష్ణావతారమే. 'కృష్ణస్తు భగవాన్ స్వయం".... అని శ్రీమద్భాగవతం శ్రీ కృష్ణుడే భగవంతుడు అని చెబుతుంది. శ్రీ కృష్ణ భగవానుడి లీలల గురించి ఎన్నిసార్లు చెప్పుకున్నా.. ఎంత విన్నా భక్తుడి హృదయం పరవశిస్తూనే ఉండటం విశేషం. మన జీవితాలను, సమస్త కర్మలను దేవదేవుడు అయిన శ్రీ కృష్ణ పరమాత్మకు పునరంకితం చేయమని కృష్ణాష్టమి పర్వదినం మనకు గుర్తు చేస్తుంది. శ్రీ నందన నామ సంవత్సరం దక్షిణాయనం వర్ష ఋతువు శ్రావణ బహుళ అష్టమి రోహిణీ నక్షత్రం నాలుగో పాదాన గురువారం నాడు అర్ధరాత్రి యదువంశంలో దేవకీ వసుదేవులకు స్వయంగా శ్రీ మహావిష్ణువే కృష్ణుని గా జన్మించాడు.

### అందరికీ అన్నీ తానే అయి....

మన పురాణాలలోను, తాత్విక గ్రంథాలలోను, జనబాహుళ్యంలోని గాథలలోను, సాహిత్యంలోను, ఆచార పూజాసంప్రదాయాలలోనూ కృష్ణుని చిలిపి బాలునిగాను, పశు వులకాపరి గాను, రాధా మనోహరునిగాను, రుక్మిణీ సత్యభామాది అష్టమహిషుల ప్రభువుగాను, గోపికల మనసు దోచుకున్నవాడిగాను, యాదవరాజుగాను, అర్జునుని సారథియైన పాండవ పక్షపాతిగాను, భగవద్గీతా ప్రబోధకునిగాను, తత్వోపదేశకునిగాను, దేవదేవునిగాను, చారిత్రిక రాజనీతిజ్ఞునిగానూ... ఇలా అనేక విధాలుగా శ్రీ కృష్ణుని చిత్రీకరిస్తుంటారు. అంతేకాదు, శ్రీ కృష్ణుని రూపం, వ్యక్తిత్వం, దైవత్వం గురించి ఎన్నో విధాలుగా చదువుతుంటాం. అయినా ఆ కృష్ణుని గురించి తెలుసుకోవలసిన విశేషాలెన్నో ఉంటూనే ఉంటాయి.

### వెన్న దొంగ ఎందుకయ్యాడు?

చిన్ని కృష్ణుడు చిలిపి కృష్ణునిగానూ, వెన్న దొంగగానూ పేరు పొందాడు. అలా వెన్న ముద్దల దొంగతనంలో దేవరహస్యం ఏమంటే... వెలుగుకు, విజ్ఞానానికి సంకేతమైన వెన్న, చీకటికి, అజ్ఞానానికి సంకేతమైన నల్లని కుండలలో ఉండేది, తన భక్తుల మనసులోని అజ్ఞానమనే చీకటిని తొలగించి, జ్ఞానమనే వెలుగును నింపడం కోసమే కన్నయ్య వెన్న తినేవాడని భాగవత లీలలు చెబుతున్నాయి.

**నీవే తల్లివి దండ్రివి**
**నీవే నా తోడు నీడ! నీవే సఖుడా**
**నీవే గురుడవు దైవము**
**నీవే నా పతియు గతియు! నిజముగ కృష్ణా!**

**స్మార్తులు తిథితో పండగ జరుపుకుంటే, వైష్ణవులు నక్షత్రమే ప్రధానంగా తీసుకుంటారు.**

### ఎలా జరుపుకోవాలంటే...

కృష్ణాష్టమి రోజు సూర్యోదయానికి ముందే నిద్ర లేచి, తలస్నానం చేసి శుభ్రమైన వస్త్రాలను ధరించాలి. తర్వాత ఇంటిని, పూజామందిరాన్ని శుభ్రం చేసుకోవాలి. గడపకు పసుపు, కుంకుమ, గుమ్మానికి తోరణాలు అలంకరించి పూజామందిరంలో ముగ్గులు వేయాలి. ఇక ఈ పర్వదినాన పగలంతా ఉపవాసం ఉండి భాగవత పురాణాన్ని లేదా శ్రీ కృష్ణ లీలలను పారాయణ చేస్తూ గడుపుతారు. సాయంత్రం వేళ విధి విధానాలతో శ్రీ కృష్ణుని పూజిస్తారు. అనంతరం ఈ మాసంలో లభించే పళ్ళు, శొంఠి, బెల్లం కలిపిన వెన్న, పెరుగు, మీగడలను నైవేద్యం పెడతారు. రాత్రి కాగానే ఊయలలు కట్టి అందులో శ్రీ కృష్ణ విగ్రహాల్ని పవళింపజేసి ఊపుతూ పాటలు, కీర్తనలు పాడతారు. వీధుల్లో ఉట్లు కట్టి పోటీపడి వాటిని కొడతారు. అందుకే ఈ పండుగని 'ఉట్ల పండుగ' లేదా 'ఉట్ల తిరునాళ్ళు' అనీ పిలుస్తారు.

### వేణుమాధవుడు...

కృష్ణుడు వేణువును విడిచి పెట్టి క్షణం కూడా ఉండలేదు. వేణువు, మాధవుల అనుబంధం ఎంత గొప్పదంటే... చివరకు గోపికలు కూడా వేణువును చూసి అసూయపొందారు. కృష్ణుడు తమ కన్నా వేణువునే ఎక్కువగా ఆదరిస్తున్నాడని అలిగారు. చివరికి అందరూ కలిసి నువ్వంటే కృష్ణుడికి ఎందుకంత ఇష్టమని వేణువుని అడిగితే.. 'నన్ను నేను గోపయ్యకు అర్పించుకున్నాను. నాలో ఏమీ లేదు. అంతా డొల్ల' అని చెప్పిందట వేణువు. నిజమే కదా! వేణువు అంటే, పరిపూర్ణతకు చిహ్నం. తన మనసులో ఏ మాలిన్యమూ, భావమూ, వికారమూ లేదు. తన సర్వస్వాన్నీ పరమాత్మకు అర్పించుకుంది. నేను, నాది అనే భావాలు వేణువుకు లేవు. ఏది తనదో అదే పరమాత్మకు ఇచ్చేసింది. ఇప్పుడిక వేణువు, మాధవుడు ఇద్దరు కాదు... వేణుమాధవుడు మాత్రమే.

# చేతులు కాలాక.. ఆకులు పట్టుకుంటున్న నేపాల్!




హిమాలయాల కొండల్లో.. సునామీ విరుచుకుపడిన వరద నేపాల్‌ను కోలుకోలేని దెబ్బతీసింది. మంచు, మట్టి, రాళ్లతో ఉప్పొంగిన వరద ప్రవాహం గ్రామాలను, రహదారులను, వంతెనలను మింగేసింది. వెయ్యిమందికిపైగా ప్రాణాలు కోల్పోగా.. వారం గడిచినా కూడా వేలాది మంది ఆచూకీ ఇంకా తెలియడం లేదు. ఇంతటి విపత్తు తర్వాత ఇప్పుడు నేపాల్ కళ్లు తెరిచింది. మరోసారి ఇలాంటి ముప్పు ఎదురైతే కనీసం కొన్ని నిమిషాల ముందైనా ప్రజలను అప్రమత్తం చేయాలని చర్యలు మొదలుపెట్టింది. ఆగస్టు 26న సంభవించిన ఆకస్మిక వరదలపై చైనా తమకు ముందస్తు సమాచారం ఇవ్వలేదనేది నేపాల్ ప్రధాన ఆరోపణ. అయితే తాము సకాలంలోనే స్పందించామని చైనా ఆ ఆరోపణల్ని తోసిపుచ్చింది. ఈ తరుణంలో రసువా జిల్లాలో ఎక్కడైతే వరద ముంచెత్తిందో.. అక్కడే కొత్తగా పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని నేపాల్ నిర్ణయించింది. చైనా సరిహద్దుకు సమీపంలోని టిమురే ప్రాంతంలో కొండచరియలు విరిగిపడటం, నదుల ఉధృతి వంటి ప్రమాదాలను ముందుగానే గుర్తించేందుకు సీస్మిక్ సెన్సర్లు, కెమెరాలు ఏర్పాటు చేయనుంది. వీటితో పాటు ఉపగ్రహ ఆధారిత వీఎస్ఏటీ (ఖూాు) కమ్యూనికేషన్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకురానుంది.

### పాత వ్యవస్థ ఏమైంది?

ఇక్కడే అసలు వైఫల్యం బయటపడుతోంది. గతంలోనూ ఆ ప్రాంతంలో వరదలు, నదీ ప్రవాహాన్ని పర్యవేక్షించే వ్యవస్థ ఉంది. అయితే ఆగస్టు 26న సంభవించిన భారీ వరదలో పలు పర్యవేక్షణ కేంద్రాలు, గేజ్‌లు కొట్టుకుపోయాయి. చైనా సరిహద్దుకు సమీపంలోని కనీసం నాలుగు గేజింగ్ స్టేషన్లు దెబ్బతిన్నాయి. దీంతో ప్రమాదాన్ని గుర్తించి సకాలంలో సమాచారం అందించడంలో వ్యవస్థ విఫలమైంది.

### మొబైల్ నెట్‌వర్క్ పోయినా..

కొత్త వ్యవస్థలో వీఎస్ఏటీని కీలకంగా ఉపయోగించనున్నారు. భారీ విపత్తుల సమయంలో మొబైల్ నెట్‌వర్క్‌లు, ఇతర కమ్యూనికేషన్ వ్యవస్థలు పనిచేయకపోయినా.. ఉపగ్రహం ద్వారా పర్యవేక్షణ కేంద్రాలు అధికారులతో అనుసంధానంలో ఉండేలా దీన్ని ఏర్పాటు చేయనున్నారు. నదీ ప్రవాహం పెరుగుతున్నట్లు గుర్తిస్తే.. ఆ సమాచారాన్ని అధికారులకు చేరవేసి, ప్రజలకు ఎస్ఎంఎస్ హెచ్చరికలు పంపేలా వ్యవస్థను రూపొందించనున్నారు.

### ఇంకా 4 వేల మంది మిస్సింగ్

ఆగస్టు 26న నేపాల్-చైనా సరిహద్దు ప్రాంతంలో సంభవించిన భారీ వరదకు నేపాల్ తీవ్రంగా నష్టపోయింది. రెండు దేశాల్లో కలిపి కనీసం 1,114 మంది మరణించగా.. దాదాపు 4 వేల మంది గల్లంతయ్యారు. వీరిలో అత్యధిక మరణాలు నేపాల్‌లోనే నమోదయ్యాయి.

### 41 నిమిషాల ఆలస్యం.. ప్రాణాల మీదకు

ఈ విపత్తులో హెచ్చరిక వ్యవస్థ వైఫల్యం ఎంత తీవ్రంగా ఉందో ఒక అంశం స్పష్టం చేస్తోంది. వరదకు దారితీసిన మంచు, రాళ్ల విరిగిపాటు ఉదయం సంభవించినప్పటికీ.. అధికారిక హెచ్చరిక ప్రజలకు చేరేసరికి దాదాపు 41 నిమిషాలు గడిచిపోయాయి. ఇలాంటి కొండ ప్రాంతాల్లో 10--15 నిమిషాల ముందస్తు సమాచారం కూడా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు కీలకంగా మారుతుంది.

### చైనాతో మరింత డేటా షేరింగ్

ఇకపై చైనాతోనూ విపత్తు సమాచారాన్ని మరింత వేగంగా పంచుకునే దిశగా నేపాల్ అడుగులు వేస్తోంది. హిమనదుల కదలికలు, నీటి మట్టాలు, సరిహద్దు ప్రాంతాల్లో ఏర్పడే ప్రమాదకర పరిస్థితులపై రియల్‌టైమ్ సమాచారాన్ని పొందేందుకు సహకారం పెంచుకోవాలని భావిస్తోంది. ఇప్పటికే చైనా ఉపగ్రహ చిత్రాలు, నీటి మట్టం--ప్రవాహ సమాచారం, ఎగువ ప్రాంతాల్లో ఏర్పడిన ప్రమాదాలపై వివరాలను పంచుకున్నట్లు సమాచారం.

### కొన్ని నిమిషాలైనా.. ప్రాణాలు కాపాడొచ్చు!

కొత్త వ్యవస్థ వల్ల భారీ విపత్తును పూర్తిగా అడ్డుకోవడం సాధ్యం కాకపోవచ్చు. కానీ ప్రమాదాన్ని కొన్ని నిమిషాల ముందే గుర్తించి హెచ్చరికలు పంపగలిగితే.. ప్రజలను, సరిహద్దు సిబ్బందిని, సహాయక బృందాలను సురక్షిత ప్రాంతాలకు తరలించే అవకాశం ఉంటుంది. అందుకే ఈసారి జరిగిన ఘోర వైఫల్యం తర్వాత నేపాల్ హడావుడిగా పాత వ్యవస్థ స్థానంలో కొత్త సాంకేతిక వ్యవస్థను ఏర్పాటు చేస్తోంది. ఇప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది.. వందల సంఖ్యలో ప్రాణాలు పోయాయి. ఇప్పుడు మాత్రం మరో విపత్తు వచ్చినప్పుడు హెచ్చరించేందుకు ఏర్పాట్లు మొదలయ్యాయి. అందుకే 'చేతులు కాలాక.. ఆకులు పట్టుకుంటున్న నేపాల్' అనే విమర్శలు వినిపిస్తున్నాయి.

RNI : APTEL/25/A0108
www.mahinewsindia.com
మహి న్యూస్
తెలుగు దినపత్రిక
epaper: https://epaper.mahinewsindia.com


# శని, ఆదివారాల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం

గుంటూరు, మహి న్యూస్, సెప్టెంబర్ 4 : ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని శని,ఆదివారాల్లో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి సి.యం.సాయికాంత్ వర్మ తెలిపారు. ఈ నెల 5, 6 తేదీల్లోను ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా అన్ని పోలింగ్ కేంద్రాల్లో సంబంధిత బూత్ లెవెల్ అధికారులు (బి.ఎల్.ఓ) ఆయా రోజుల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటారని అన్నారు. ముసాయిదా ఓటరు జాబితా బి.ఎల్.ఓల వద్ద లభ్యంగా ఉందని, ఓటర్లు తమ ఓటు వివరాలను ముసాయిదా ఓటరు జాబితాలో పరిశీలించుకోవాలని సూచించారు. ఓటరు జాబితాలో కొత్తగా పేరు నమోదు చేసుకొనుటకు, వివరాల్లో మార్పులు, చేర్పులు, సవరణలు చేయుటకు సంబంధిత పోలింగ్ కేంద్రంలో బిఎల్ఓలను సంప్రదించి ఫారం 6, 7 లేదా 8 అందించవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటును పదిలపరచుకోవాలని కోరారు. ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమానికి వచ్చే వారికి స్పష్టమైన సమాచారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# 18 అడుగుల సుబ్రహ్మణ్య స్వామి నూతన విగ్రహా ఆవిష్కరణ



యానం, మహి న్యూస్, సెప్టెంబర్ 4: యానాం శివారు కనకాలపేట గణపతినగర్‌లోని శ్రీ లక్ష్మీ గణపతి స్వామి, శ్రీ వల్లీ దేవసేన సుబ్రహ్మణ్య స్వామివార్ల ఆలయ ప్రాంగణంలో 18 అడుగుల సుబ్రహ్మణ్య స్వామి నూతన విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త కవల గణపతిరావు పర్యవేక్షణలో, వేద పండితులు మద్దిరాల రాంబాబు శర్మ బ్రహ్మత్వంలో శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు, హోమాలు నిర్వహించారు. కవల కోటేశ్వరరావు, వరలక్ష్మి పుణ్య దంపతులు ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం వేదమంత్రోచ్ఛారణల నడుమ 18 అడుగుల సుబ్రహ్మణ్య స్వామి నూతన విగ్రహాన్ని ఆవిష్కరించారు. విగ్రహ ఆవిష్కరణ అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యానాం పరిసర ప్రాంతాలతో పాటు వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై సుబ్రహ్మణ్య స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది



# శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా శ్రీకృష్ణుడి దేవాలయం దగ్గర భజన కార్యక్రమాలు



వికారాబాద్ జిల్లా పరిగి (మహి న్యూస్): పరిగి మున్సిపల్ పరిధిలోని 8 వ వార్డులో ఉన్న శ్రీకృష్ణుడి దేవాలయం దగ్గర కృష్ణాష్టమి సందర్భంగా భజన కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా మొదటి రోజు శుక్రవారం ఘనంగా ప్రారంభమైనాయి. శ్రీకృష్ణ దేవాలయంలో 8వ వార్డు కాలనీ ప్రజలే కాకుండా మున్సిపల్ పరిధిలో ఉన్న భక్తులు అశేషంగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీకృష్ణుడి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఐదో తేదీ శనివారం రోజు శ్రీకృష్ణుడి పల్లకి సేవ కార్యక్రమాలు సైతం ఉంటాయి. శుక్రవారం ఉదయం గణపతి పూజతో ప్రారంభమైన కృష్ణాష్టమి వేడుకలు సాయంత్రం ఐదు గంటల వరకు ప్రత్యేక పూజలు కార్యక్రమం పరంపర కొనసాగింది. శాంతి హోమం, సుదర్శన హోమం, పుణ్యా వచన, అంకురార్పణ, అభిషేకం కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమం లో కాలనీవాసులు స్థానిక ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి దంపతులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. శు క్రవారం సాయంత్రం అర్ధరాత్రి దాటిన భజన కార్యక్రమాలు భజన బృందాలసే ఘనంగా సాగినాయి. ఈ కార్యక్రమాలను స్థానిక మున్సిపల్ చైర్పర్సన్ కుడుముల రజిత వెంకటేష్, స్థానిక వార్డు కౌన్సిలర్ హబీబ్ ఉన్నిసా అయుబు, పరిగి మండల పార్టీ అధ్యక్షుడు జీ వెంకట రాములు, పరిగి పట్టణ అధ్యక్షుడు గుండెల రామకృష్ణారెడ్డి, అభిరామ్ సిద్ధాంతి పంతులు, సంపత్ పూజారి పంతులు భజన కార్యక్రమం విజయవంతం చేసేందుకు అర్ధరాత్రి వరకు దేవాలయం దగ్గర ఉండి కార్యక్రమాలు నిర్వహించారు.ఎనిమిదో వార్డు కాలనీ ప్రజలు గడిసింగాపురం గ్రామానికి చెందిన భజన బృందం శ్రీకృష్ణుడు దేవాలయం దగ్గర జరుగుతున్న భజన కార్యక్రమంలో పాల్గొన్నారు .



# పరిగి ఎమ్మెల్యే టి రామ్ మోహన్ రెడ్డి నివాసంలో వైభవంగా వరలక్ష్మి వ్రత మహోత్సవం..



వికారాబాద్ జిల్లా పరిగి (మహి న్యూస్): పరిగి పట్టణంలోని ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి నివాసంలో నిర్వహించిన వరలక్ష్మి వ్రత పూజా కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే, టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి వారి సతీమణి శ్రీమతి ఉమా రామ్మోహన్ రెడ్డి తో కలిసి భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,ప్రజలు సుఖసంతోషాల తో, ఆయురా రోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరిగింది.



# ఊకే శిరీషకు న్యాయం జరిగే వరకు పోరాడుదాం

హైకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ చేయాలి.
రీ పోస్టుమార్టం చేసి ఫోరెన్సిక్ టెస్ట్ లు జరపాలి.
దోషులను బహిరంగంగా ఉరి తీయాలి.
ఆదివాసీ మహిళల రక్షణ కోసం శిరీష చట్టం తీసుకురావాలి.
ఏపీ ఆదివాసీ జేఏసీ,ఆల్ ఇండియా ఆదివాసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్,
ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ డిమాండ్.

రంపచోడవరం సెప్టెంబర్ 05 పోలవరం బ్యూరో: ఊకే శిరీషకు న్యాయం జరిగే వరకు పోరాడుదాం అని ఆదివాసీ మహిళలకు రక్షణ కోసం శిరీష చట్టాన్ని తీసుకురావాలని.ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు,ఆల్ ఇండియా ఆదివాసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు,ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు కంగల శ్రీనివాస్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ మాట్లాడుతూ...ఈ కార్యక్రమం రంపచోడవరం ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహం - 1 నందు ముందుగా ఊకే శిరీష చిత్రపటానికి పూల మాలలు వేసి,కొవ్వొత్తులు వెలిగించి ఘనంగా నివాళ్ళు అర్పించామన్నారు.అలాగే ఊకే శిరీష న్యాయం చేసేందుకు హైకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలి.రీ పోస్ట్ మార్టం చేసి టెస్ట్ లు నిర్వహించాలి.దోషులను బహిరంగంగా ఉరి తీయాలి.ఆదివాసీ మహిళల రక్షణ కోసం శిరీష చట్టాన్ని తీసుకురావాలి.ఊకే శిరీష కుటుంబానికి ప్రభుత్వం ఉద్యోగం ఇవ్వాలి.ఊకే శిరీష కుటుంబానికి కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి.బాలికల ఆత్మ రక్షణ కోసం అన్ని ప్రభుత్వ ఆశ్రమ,గురుకుల, కస్తూరిబాయి,ఏకలవ్య,నవోదయ మొదలైన బాలికల హాస్టల్స్ లో డిఫెన్స్ (కరాటి) కోర్సు నేర్పించాలి మరియు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని,ఆదివాసీ మహిళల ఆత్మ రక్షణ కోసం మహిళా పోలీసులను అన్ని ఆశ్రమ,గురుకుల,ఏకలవ్య,కస్తూరిబాయి, నవోదయ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రాంగణాలలో డే అండ్ నైట్ డ్యూటీలు వేయాలి నియమించాలని డిమాండ్ చేశారు.బాల్య వివాహాల వలన జరిగే నష్టాలు గురించి మరియు మహిళల హక్కులపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆదివాసీ జేఏసీ జాతీయ సలహాదారు పోడియం పండు దొర.ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శి చవలం శుభ కృష్ణ దొర,ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మడకం వరప్రసాద్ దొర,ఏపీ ఆదివాసీ జేఏసీ మండల కార్యదర్శి యలగాడ నాగేశ్వరరావు మొదలైన వారు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవ అనుమతులు ఆన్‌లైన్‌లో ఉచితం

## గణేష్ మండపాలకు అనుమతి తప్పనిసరి కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

శ్రీకాకుళం, మహి న్యూస్, సెప్టెంబర్ 3: జిల్లా వ్యాప్తంగా గణేష్ ఉత్సవ మండపాల ఏర్పాటుకు ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా 'సింగిల్ విండో' విధానంలో రూపాయి కూడా రుసుము చెల్లించకుండా ఉచితంగా అనుమతులు మంజూరు చేస్తున్నామని, దరఖాస్తు చేసుకోగానే అధికారులే నేరుగా వచ్చి పరిశీలిస్తారని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ స్పష్టం చేశారు. స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి ,జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ తో కలిసి నిర్వహించిన సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 14 నుంచి ప్రారంభమయ్యే ఉత్సవాలకు తగినంత ముందుగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అనుమతుల విధానంపై శుక్రవారం డివిజన్, ఆ మరుసటి రోజు మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. పర్యావరణహిత మండపాలను ప్రోత్సహించేందుకు జిల్లా స్థాయిలో కమిటీ సభ్యులు ప్రజలను చైతన్యవంతలను చేయాలని కోరారు. అన్నదానాల్లో ప్లాస్టిక్ వాడకాన్ని లేకుండా చూడాలని,బీఐఎస్ లేదా ఐఎస్ఐ ప్రమాణాలున్న విద్యుత్ పరికరాలనే మండపాలలో వాడాలని, భారీ విగ్రహాలకు సంబంధించి మండపాల వద్ద ఇంజినీరింగ్ అధికారుల నుంచి నిర్మాణ దృఢత్వ ధ్రువీకరణ పత్రం తప్పనిసరి అని తేల్చిచెప్పారు.

నిమజ్జన ప్రాంతాల్లో తాగునీరు, వెలుతురు, పారిశుధ్యం, క్రేన్లు అందుబాటులో ఉంచాలని, ఈతగాళ్ల వివరాలను ముందే నమోదు చేసుకుని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

**పోలీస్ శాఖ 'గణేష్ ఉత్సవ్ 2026' పోర్టల్ ( https://ganeshutsav.net)**

ద్వారా దరఖాస్తు చేసుకుంటే స్థానిక సంస్థలు, ఇతర శాఖల అధికారులు పరిశీలించి అనుమతులు ఇస్తారని ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి తెలిపారు. ఊరేగింపుల్లో అధిక శబ్ద తీవ్రత కలిగిన డీజేలపై వినియోగించరాదని కోరారు, మండపాల వద్ద సీసీటీవీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ప్రమాదకరమైన ప్రవాహం ఉన్న నదులు, కాలువల్లో నిమజ్జనానికి అనుమతి లేదని, తహసిల్దార్లు, పోలీసులు ముందే గుర్తించిన సురక్షిత ప్రాంతాలు, తాత్కాలిక నిమజ్జన గుండాల వద్దనే నిమజ్జనాలు చేయాలని కలెక్టర్, ఎస్పీ దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో శ్రీకాకుళం డీఎస్పీ వివేకానంద, పలాస డీఎస్పీ భవాని, శ్రీకాకుళం ఆర్డీవో సాయి ప్రత్యూష ఆర్‌డబ్ల్యూఎస్, వైద్య ఆరోగ్య, విద్యుత్, మున్సిపల్ శాఖల అధికారులు, ఆన్‌లైన్ ద్వారా పలాస టెక్కలి ఆర్డీవోలు కృష్ణమూర్తి అప్పలరాజు, గణేష్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు సింతు సుధాకర్, భాస్కరరావు, డాక్టర్ శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఒక సాధారణ ఫార్మసిస్ట్ నుంచి ఉద్యమానికి ఊపిరిగా: తుష్టి జోగారావు ప్రస్థానం

## ఏజెన్సీ ఉద్యోగ సంఘ నాయకుల్లో జోగారావు మార్క్
## ఏజెన్సీ నుండి రాష్ట్ర రాజధాని అమరావతి వరకు ప్రయాణం
## వైద్య ఆరోగ్య శాఖ కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యల కోసం ప్రభుత్వ అధికారులతో జరిగిన చర్చల్లో పాల్గొనడం



కూనవరం సెప్టెంబర్ 05 పోలవరం జిల్లా బ్యూరో: పోలవరం జిల్లా విలీన మండలాలు చింతూరు డివిజన్, కూనవరం మండలం జిన్నెలగూడెం గ్రామంలో ఒక సాదాసిదా మధ్యతరగతి కుటుంబంలో



జన్మించిన తుష్టి జోగారావు ప్రస్థానం అట్టడుగు వర్గాల పట్ల నిబద్ధతకు నిలువెత్తు రూపం. ప్రాణాలను పణంగా పెట్టి ఏజెన్సీ మారుమూల ప్రాంతాల్లో సేవలందిస్తున్న కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ వైద్య ఉద్యోగుల పక్షాన గళం విప్పి, అంచెలంచెలుగా ఎదిగి రాష్ట్ర స్థాయి నాయకత్వ స్థానాలను అధిరోహించిన ఆయన జీవితం పోరాట స్ఫూర్తి గాథ.

### తొలినాళ్ళు - కుటుంబ నేపథ్యం

భూగోళికంగా ఎక్కడో మూలన ఉన్న దట్టమైన అటవీ ప్రాంతం, కనీస సౌకర్యాలకు నోచుకోని మారుమూల పల్లె జిన్నెలగూడెం. అటువంటి సాధారణ మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన జోగారావు చిన్నతనం నుంచి గిరిజనులు పడే కష్టాలను,



అనారోగ్యాలతో అల్లాడిపోయే ప్రజల దీనస్థితిని దగ్గరి నుంచి చూశారు. చదువుకునే రోజుల్లోనే సమాజం పట్ల బాధ్యతను అలవర్చుకున్న ఆయన చిన్న చిన్న ప్రైవేట్ ఉద్యోగాలు చేస్తూనే 2014 వ సంవత్సరంలో రాష్ట్రం విడిపోయాక పోలవరం ప్రాజెక్టు వలన మునిగిపోతున్న కుటుంబాల నిరుద్యోగులను ఆదుకోవాలని పోలవరం ప్రాజెక్టు నిర్వాసిత నిరుద్యోగ సంఘం పెట్టి ప్రతి కుటుంబానికి ఉద్యోగ అవకాశం కల్పించాలని అలాగే పోలవరం ప్రాజెక్టు నిర్మించినప్పుడు అందులో వచ్చే ఉద్యోగాలలో నిర్వాసిత ప్రాంత నిరుద్యోగులకు 50% ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ సంఘాన్ని ఏర్పాటు చేసి నడిపించారు అలాగే నిర్వాసిత కుటుంబాల నిరుద్యోగులకు దేశంలో కూడా 5% ఉద్యోగ రిజర్వేషన్ కల్పించాలని కూడా నిర్వాసిత సంఘం తరుపున 13 సం రాలు క్రితమే డిమాండ్ చేయడం అనేది హర్షించ దగ్గ విషయం

ఉన్నత చదువుల అనంతరం వైద్య రంగంలోకి ప్రవేశించారు. పారామెడికల్ విభాగంలో ఫార్మసిస్ట్‌గా ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు.



### ఫార్మసిస్ట్ నుంచి ఉద్యమ సారథిగా మార్పు

ఒక ప్రభుత్వ ఉద్యోగిగా తన బాధ్యతలను నిర్వర్తిస్తూనే, వ్యవస్థలో ఉన్న లోపాలను, అణగారిన వర్గాల బాధలను ఆయన గమనించారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పనిచేస్తున్న ప్రభుత్వ ,కాంట్రాక్ట్ మరియు అవుట్‌సోర్సింగ్ పారామెడికల్ సిబ్బంది, ఎదుర్కొంటున్న వేధింపులు, ఆలస్యంగా అందే నామమాత్రపు జీతాలు ఆయనలో తీవ్ర ఆవేదనను కలిగించాయి. ఉద్యోగ భద్రత లేక, కనీస వసతులు కరువై పడుతున్న ఆ కష్టాలనుచూసి ఆయన చలించిపోయారు. కేవలం తన ఉద్యోగానికి పరిమితం కాకుండా, తోటి ఉద్యోగుల గొంతుకగా మారాలని నిర్ణయించుకున్నారు.

### ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా ...

సమస్యల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్న వైద్య ఉద్యోగులను సంఘటితం చేసేందుకు జోగారావు నడుం బిగించారు. ఎలాంటి రాజకీయ అండదండలు లేకుండా, కేవలం కార్మికుల శ్రమను నమ్ముకుని ఆయన చేసిన కృషి ఫలించింది. చిన్న వయసులో ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన ఆయన, ఆ సంఘానికి సరికొత్త ఊపిరిలూదారు.

తన సంఘాన్ని ఏజెన్సీ వ్యాప్తంగా (ఏలూరు జిల్లా, పోలవరం జిల్లా, అల్లూరి జిల్లా, మన్యం జిల్లా) విస్తరింపచేసి ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తెలిసేలా చేశారు రాష్ట్ర,జిల్లా,కమిటీల సహకారంతో

మారుమూల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు నెలల తరబడి జీతాలు రాకపోతే అధికారుల చుట్టూ తిరిగి పోరాటాలు నడిపిస్తున్నారు.

కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ, సమాన పనికి సమాన వేతనం, రిస్క్ అలవెన్సులు వంటిడిమాండ్లపై ప్రభుత్వాన్ని నిలదీస్తూ సమస్యల పరిష్కరం కోసం పనిచేస్తున్నారు

ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ కో చైర్మన్ గా అవకాశం

అంచెలంచెలుగా ఎదుగుదల



కేవలం ఒక సంఘం అధ్యక్షుడిగా మాత్రమే కాకుండా, ఆదివాసి ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర స్థాయికి తీసుకువెళ్లేలా వివిధ సంఘాలను ఏకం చేయడంలో తన పాత్ర కూడా చాలా ముఖ్యమైనది . ఆయనలోని అంకితభావం, రాజీలేని పోరాట పటిమను గుర్తించిన కార్మిక లోకం ఆయనను జేఏసీ (జేఏసీ) రాష్ట్ర కో-చైర్మన్‌గా ఎన్నుకుంది. ఈ పదవి ద్వారా ఆయన కేవలం వైద్య శాఖ మాత్రమే కాకుండా, ఇతరత్రా అణగారిన ఉద్యోగ వర్గాల హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వాన్ని ఒప్పించడంలో కీలక పాత్ర పోషించారు. ఎన్ని బెదిరింపులు ఎదురైనా, ఎన్ని అడ్డంకులు సృష్టించినా ఉద్యోగుల ప్రయోజనాలే శ్వాసగా ముందుకుసాగుతున్నారు. జిన్నెలగూడెం వంటి మారుమూల గిరిజన ప్రాంతం నుంచి వచ్చి, సాదాసిదా ఫార్మసిస్ట్ స్థాయి నుంచి రాష్ట్ర జేఏసీ కో-చైర్మన్‌గా ఎదిగిన తుష్టి జోగారావు ప్రయాణం శ్రమను నమ్ముకున్న వాడికి అసాధ్యమైనది ఏదీ లేదని నిరూపించింది. ఏజెన్సీ నుండి ప్రభుత్వ చర్చల్లో పాల్గొనే నాయకులు అరుదుగా ఉంటారు అలాంటి వారిలో మన జోగారావు ఒకరు కావడం సంతోషం నేడు ఆదివాసి వైద్య ఉద్యోగులకు ఏ కష్టం వచ్చినా ముందుండి భరోసాగా, వారి హక్కుల కోసం నిత్యం పరితపించే వ్యక్తిగా గా ఆయన పేరు అందరి నోటా వినిపించేలా చేయడం తో తన తోటి ఉద్యోగులు , మిత్రులు కుటుంబ సభ్యులు కూడా సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు, ఆ దేవుణ్ణి ఆశీస్సులతో ఇంకా మంచి భవిష్యత్ ఉండాలని కోరుతున్నారు

# ఆదివాసీ భవన స్థలంలో ఘనంగా ఆదివాసీ జెండా ఆవిష్కరణ ఆదివాసీ నాయకులు

## ఐక్యంగా ఆదివాసీ హక్కులు,చట్టాలు కాపాడుకుందాం.



దేవీపట్నం,సెప్టెంబరు 4. పోలవరం బ్యూరో: పోలవరం జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం,దేవీ పట్నం మండలం ఇందుకూరు గ్రామపంచాయతీ రెవెన్యూ గ్రామ పరిధిలో ఉన్న ఇందుకూరు, ఇందుకూరుపేట రెండు గ్రామాలకు సమీపంలో ఉన్న నిక్ పామ్ స్కూల్ ఎదురుగా ఉన్న బంజరు భూమిలో సర్వే నెంబరు 281లో ఆదివాసీ కమ్యూనిటీ భవనం నిర్మాణం కొరకు ఆదివాసి ప్రజలకు అధికారికంగా స్థలం కేటాయించడం జరిగిందని ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ తెలిపారు. ఈ భవన నిర్మాణానికి ప్రధాన కారణం మారుమూల గ్రామాల నుండి ఆదివాసీ ప్రజలు మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలకు వివిధ పనులు నిమిత్తం వచ్చిన తర్వాత బాలింతలు వృద్ధులు వికలాంగులు రెస్ట్ తీసుకోవాలన్న ఎక్కడ ఉండాలో తెలియని పరిస్థితిలో అనేక ఇబ్బందులు పడుతున్నారు కావున ఆదివాసి ప్రజలు రెస్ట్ తీసుకునేందుకు ప్రత్యేకంగా ఆదివాసీ కమ్యూనిటీ భవనం నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని మంజూరు చేయాలని పోలవరం జిల్లా కలెక్టర్ కె.దినేష్ కుమార్ దృష్టికి తీసుకెళ్లడంతో తక్షణమే స్పందించి ఆదివాసీ భవన నిర్మాణం కోసం ఇందుకూరు గ్రామపంచాయతీ రెవెన్యూ గ్రామంలో సర్వే నెంబరు 281 లో స్థలం కేటాయించడం జరిగిందన్నారు.ఈ స్థలంలో ఈరోజు ఆదివాసీ నాయకుల సమక్షంలో ఆదివాసీల ఐక్యత గుర్తు కలిగిన జెండాను ఆవిష్కరించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు,ఆల్ ఇండియా ఆదివాసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంగల శ్రీనివాస్ మాట్లాడుతూ... ఆదివాసీ హక్కులు,చట్టాలు పరిరక్షణ కోసం ఆదివాసీలంత ఐక్యంగా శాంతియుత మరో మలిదశ ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.1/70 చట్టం పరిరక్షణ కోసం ప్రభుత్వమే సుప్రీంకోర్టులో ఇంప్లీట్ పిటిషన్ వేయాలని,ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ (టి.ఏ.సీ) ద్వారా తక్షణమే తీర్మానం చేసి షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియమకాల చట్టం ప్రకటించాలని,100% ఉద్యోగాలు స్థానిక ఆదివాసీలకే ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఇస్తానన్న ఎన్నికల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కారం రామన్న దొర మాట్లాడుతూ...దేవీపట్నం మండల పరిధిలో ఉన్న ఆదివాసీలకు కమ్యూనిటీ భవనం నిర్మాణం కోసం స్థలం కేటయించిన అధికారులకు మరియు ప్రజా ప్రతినిధులకు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆదివాసీ జేఏసీ మండల కార్యదర్శి యలగాడ నాగేశ్వరరావు,భారత్ ఆదివాసీ పార్టీ స్టీరింగ్ కమిటీ జిల్లా ప్రచార కార్యదర్శి చవలం విద్యాసాగర్,శరభవరం,దేవారం ఎంపీటీసీ తుర్రం జగదీష్ దొర,పండా తమ్మన్న దొర,పూసం రామన్న దొర,కొమరం సూర్యచంద్ర దొర,మడి శ్రీరాములు దొర, పచ్చుకూరి అర్జునుడు,వై.నాగేశ్వరరావు, మూలెం బుచ్చిరాజు దొర,వల్ల రామిరెడ్డి,వల్ల లక్ష్మణ్ రెడ్డి,కెచ్చెల శివారెడ్డి,కలుం వెంకన్న దొర,బండారు వీరబాబు,కొర్లాపు హరి,కొట్టుం బన్నీ,ఎస్.రవి,సుండం ప్రకాష్ దొర,మన్నేపల్లి అరుణ్,పూసం జైయరాజు,ఊట్ల చెంచారెడ్డి మొదలైన వారు పాల్గొన్నారు.

# శిరీష కుటుంబానికి అండగా నిలవాలి

## కోటి పరిహారం.. కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి.



కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.

భద్రాద్రి కొత్తగూడెం స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 4.: ములకలపల్లి : శిరీష కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలిచి కోటి రూపాయల నష్టపరిహారం అందించడంతో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశాన్ని కల్పించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ములకలపల్లి మండలం చౌటిగూడెంలో శిరీష కుటుంబాన్ని శుక్రవారం కూనంనేని పరామర్శించి, ఆమె చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కోరారు.శిరీష పనిచేసిన ఆస్పత్రిలో సరైన భద్రతా వసతులు లేకపోవడంపై చర్యలు తీసుకోవాలని డీజీపీతో ఫోన్‌లో మాట్లాడినట్లు తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కుటుంబానికి కోటి రూపాయల పరిహారం, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, ఐదు ఎకరాల భూమి అందించాలని డిమాండ్ చేశారు.అనంతరం సీపీఐ తరపున శిరీష దశదిన కర్మలకు మూడు క్వింటాళ్ల బియ్యాన్ని అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా, కొత్తగూడెం మేయర్ మూడ్ గణేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నరాటి ప్రసాద్, యండి యూసుఫ్,

RNI : APTEL/25/A0108
www.mahinewsindia.com
మహి న్యూస్
epaper: https://epaper.mahinewsindia.com
తెలుగు దినపత్రిక
తిరుపతి-చిత్తూరు
శనివారం - 05 - సెప్టెంబర్ - 2026

# ఏపీ రాష్ట్ర ఆర్టిఐ ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్ అధ్యక్షులు జన్నావుల సురేంద్ర జన్మదిన వేడుకలు



చిత్తూరు జిల్లా/ బంగారుపాలెం సెప్టెంబర్ 4.: చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాలెం మండలం కేంద్రంలోని ఆర్టిఐ ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్ కార్యాలయం నందు బంగారుపాళ్యం ఆర్టిఐ కమిటీ సభ్యులు మండలంలోని పత్రికా విలేకరులు సమక్షంలో అంగరంగ వైభవంగా ఏపీ రాష్ట్ర ఆర్టిఐ ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్ అధ్యక్షులు మరియు ప్రెస్ రాష్ట్ర సబ్ ఎడిటర్ జన్నావుల సురేంద్ర జన్మదిన శుభాకాంక్షలు అంగరంగ వైభవముగా బర్తడే కేకులు కట్ చేసి శాలవలతో ఘనముగా సత్కరించి పండగ వాతావరణం లాగా జన్నావుల సురేంద్ర జన్మదిన శుభాకాంక్షలు ఆర్టిఐ ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర కమిటీ సభ్యులు మరియు ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ ఛానల్ బంగారు పాల్యం విలేకరులు సమక్షంలో భారీగా పెద్ద ఎత్తున జన్నావుల సురేంద్ర జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఏపీ రాష్ట్ర అధ్యక్షు లు జన్నావుల సురేంద్ర మాట్లాడుతూ ప్రజల యొక్క సమస్యలపై అలుపెరగని నిత్యము అనునిత్యము ప్రజల కోసం వారి యొక్క సమస్యలపై అధికారుల వద్ద గాని ప్రజా ప్రతినిధులు వద్ద గాని అలుపెరగని పోరాటం చేసి ప్రజలు సమస్యలకు పరిష్కారం దిశగా వారి సమస్యలను పరిష్కరించుటకు వారి కోసం ఎల్లవేళలా కష్టపడి శ్రమించి న్యాయం చేయటం కోసం వారి కుటుంబ సభ్యులు లో ఒక సభ్యుడు లాగా ఉండి వారి యొక్క బాధలను సమస్యలను కడుపు కోతలను వారి యొక్క కన్నీళ్లను తుడిచి ప్రజల శ్రేయస్సుకోసం సంతోషం కోసం ఈ యొక్క ఆర్టిఐ సంస్థ కమిటీ సభ్యులు మరియు ప్రెస్ పత్రికా విలేకరులు ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉండగలరు. మీకు ఏదైనా సమస్యలు ఎదురైతే మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 94 91 48 36 0 8 మరియు 75 69 84 23 23 పైన కనబరిచిన ఫోన్ నెంబర్లు కు ఫోన్ చేస్తే వెంటనే మీ సమస్యలకు పరిష్కార మార్గం చూపుటకు ప్రయత్నించగలము. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఆర్టిఐ ఫైట్ ఫర్ సోషల్ జస్టి అధ్యక్షులు జన్నావుల సురేంద్రతోపాటు రెడ్డప్ప శంకర్ నాయుడు ధరణి జయచంద్ర చిట్టిబాబు సత్యనారాయణ జ్యోతి బాబు శ్రీరాములు ఆర్ టి ఐ కమిటీ సభ్యులు సిబ్బంది బంగారు పాల్యం మండలం పత్రిక విలేకరులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# గిరిజనులకు ఇచ్చిన భూములు అన్యాక్రాంతం..!



తిరుపతి, ఓజిలి మండలం,సెప్టెంబర్ 04- మహి న్యూస్ ప్రత్యేక కథనం: తిరుపతి జిల్లాలో షెడ్యూల్డ్ తెగలకు చెందిన కుటుంబాల అభివృద్ధి కోసం గతంలో ప్రభుత్వం కేటాయించిన భూములు ప్రస్తుతం వారి ఆధీనంలో ఉన్నాయా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. భూములు కేటాయించి పట్టాలు ఇచ్చినప్పటికీ, అనేక ప్రాంతాల్లో రికార్డుల లోపాలు, సర్వే నంబర్ల గందరగోళం, అధికారుల నిర్లక్ష్యం, స్థానిక ప్రభావాల కారణంగా గిరిజనులు తమ భూములపై హక్కులు కోల్పోయినట్లు ఆరోపణలు ఉన్నాయి. యానాది, యెరుకల వంటి గిరిజన సమూహాలకు కేటాయించిన భూముల్లో కొన్ని అక్రమ బదిలీలు, ఆక్రమణలు, అప్పుల కారణంగా చేతులు మారినట్లు తెలుస్తోంది. ఫలితంగా భూమిపై ఆధారపడి జీవించాల్సిన కుటుంబాలు నేడు వ్యవసాయ కూలీలుగా మారుతున్న పరిస్థితి కనిపిస్తోంది. గిరిజనుల భూ హక్కుల పరిరక్షణకు చట్టాలు ఉన్నప్పటికీ, వాటి అమలు తీరుపై అనేక ప్రశ్నలు వినిపిస్తున్నాయి. గతంలో కేటాయించిన గిరిజన భూములపై సమగ్ర సర్వే నిర్వహించి, రికార్డులను పరిశీలించి, అక్రమంగా ఇతరుల ఆధీనంలో ఉన్న భూములను గుర్తించి అర్హులైన గిరిజనులకు తిరిగి అప్పగించాలని గిరిజన సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. భూమి కేటాయించడం మాత్రమే కాదు.. ఆ భూమిపై గిరిజనుల హక్కును కాపాడటం కూడా ప్రభుత్వ బాధ్యతే. జిల్లా కలెక్టరేట్, రెవెన్యూ, గిరిజన సంక్షేమ శాఖలు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించి తక్షణ చర్యలు చేపట్టాలని గిరిజన నాయకులు కోరుతున్నారు.

## ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం నుంచి

# కేసీ కెనాల్‌కు నీటి విడుదల



### తాగునీటికి తొలి ప్రాధాన్యత: ఎంపీ బైరెడ్డి శబరి

### ప్రజల దాహార్తి తీర్చడమే మా మొదటి కర్తవ్యం

నంద్యాల, సెప్టెంబర్ 4 (మహి న్యూస్): నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం పగిడ్యాల మండలంలోని ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం నుంచి కేసీ కెనాల్‌కు శనివారం ఉదయం నీటిని విడుదల చేయనున్నట్లు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్‌సభ టీడీపీ ఉప సభాపక్ష నేత, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి శుక్రవారం సాయంత్రం తెలిపారు. తాగునీటికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం తొలి ప్రాధాన్యత ఇస్తోందని ఎంపీ బైరెడ్డి శబరి అన్నారు. ప్రజల దాహార్తిని తీర్చడం తమ మొదటి కర్తవ్యమని పేర్కొన్నారు. ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం నుంచి కేసీ కెనాల్‌కు నీటి విడుదలతో ప్రజలకు తాగునీటి అవసరాలు తీర్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# సమాంతరంగా సంక్షేమం, అభివృద్ధి

### – కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు.

శ్రీకాకుళం, మహి న్యూస్, సెప్టెంబర్ **04** : కేంద్రంలో, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండటంతో దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం లభిస్తోందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. శుక్రవారం నాడు ప్రభుత్వ విప్ అశోక్ తో కలసి ఇచ్ఛాపురం నియోజకవర్గంలో పర్యటించారు. కంచిలి మండలం పోలేరు పంచాయతీ పరిధిలో **1.31** కోట్లతో రెండు బిటి రోడ్లు ప్రారంభోత్సవం, ఇచ్ఛాపురం రాజావారి మైదానంలో కోల్ ఇండియా సి.ఎస్.ఆర్ నిధులు **2.29** కోట్ల నిధులతో బ్యాడ్మింటన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ శంకుస్థాపన, ఇచ్ఛాపురం మున్సిపాల్టీ పరిధిలో సుమారు **6** కోట్ల అంచనా వ్యయంతో రెండు ఆర్.యూ.బిలు శంకుస్థాపన, కవిటి మండలం భైరిపురంలో బి.ఎస్.ఎన్.ఎల్ టవర్ ప్రారంభోత్సవం, రాజపురంలో **20**లక్షల నిధులతో సామాజిక భవనంకు శంకుస్థాపన కార్యక్రమాలను రామ్మోహన్ నాయుడు నిర్వహించారు. కంచిలి మండలం గుండం గ్రామంలో **41** కుటుంబాలను కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. సంక్షేమం, అభివృద్ధి సమాంతరంగా ప్రజలకు చేరువ చేస్తూ.. వారి అభ్యున్నతికి కట్టుబడి ఉన్నామని రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. కేంద్రంలో, రాష్ట్రంలో కూటమి సర్కారు అధికారంలో ఉన్న కారణంగానే ముఖ్యంగా శ్రీకాకుళం జిల్లాలో అనేక దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించుకున్నామని తెలిపారు. మౌలిక వసతులను మరింత విస్తృతం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జనసేన ఇంచార్జ్ దాసరి రాజు, జిల్లా బిజెపి అధ్యక్షులు సిరిపురపు తేజేశ్వరరావు, వంశధార ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ అరవల రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక గురువు - అదనపు బాధ్యతలు

### ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆచార్య వై. వి. రామిరెడ్డి రాష్ట్ర అధ్యక్షులు ఏబిఆర్ఎస్ ఎం-ఆంధ్ర ప్రదేశ్




తిరుపతి,సెప్టెంబర్ 4,మహి న్యూస్ : వేద కాలము నుంచి వారసత్వంగా వస్తున్న మన దేశపు సంస్కృతి- సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, సాంఘిక,రాజకీయ, ఆర్థిక వ్యవహారాలు, ఆధ్యాత్మిక, ధార్మిక, ధర్మసంస్థాపన దీక్ష- దక్షతలు మన భారతదేశానికే కాక యావత్తు ప్రపంచానికి మార్గదర్శకాలుగా బాసిల్లుతున్నాయి. పురాతన కాలము నుంచి భారతదేశంలో గురుకులాల ద్వారా ఋషులు మరియు మహనీయులు సనాతన ధర్మం ఆధారంగా బోధించిన విద్యా వ్యవస్థ ఈ మార్గదర్శకాలకు పునాది. నేటి ఆధునిక విజ్ఞానం ప్రపంచాన్ని పరుగులెత్తిస్తున్నది, ఆ పరుగు పందెంలో ప్రపంచ దేశాలతో మనం కూడా పోటీ పడవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. అయితే మనకు మాత్రమే సొంతమైన మన జాతి వారసత్వాన్ని,చారిత్రక విశిష్టతలను విస్మరించకూడదు. ఏ



దేశ అభివృద్ధి అయినా తరగతి గదుల మధ్యనే సాకారం అవుతుంది అనే సత్యం. నేటితరములోని విద్యార్థినీ విద్యార్థులకు ఆధునిక విజ్ఞానంతో పాటు మన భారతీయత విద్యావిధానానికి మూలాలు అయినటువంటి నైతిక విలువలు, క్రమశిక్షణ, పెద్దలను గౌరవించడం, సాటి వ్యక్తులపై ప్రేమ, దయ, కరుణ, సోదర భావం కలిగి ఉండే విధంగా తీర్చిదిద్దవలసిన బాధ్యత నేటి ఆధునిక గురువులపై ఎంతైనా ఉన్నది. భారతదేశ వ్యాప్తంగా కేజీ నుండి పీజీ వరకు విద్యాసంస్థలలో పనిచేస్తున్న దాదాపు 14 లక్షల మంది ఉపాధ్యాయులు, అధ్యాపకులు సభ్యులుగా కలిగిన మరియు దాదాపు 30 అనుబంధ సంఘాలు ( ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం-ఆపస్ ) కలిగి ప్రపంచంలోనే అతి పెద్దదైన ఉపాధ్యాయ సంఘం గా గుర్తింపు పొందిన అఖిల భారతీయ రాష్ట్రీయ సైక్సిక్ మహా సంఘం (ఏ బి ఆర్ ఎస్ ఎం ) ఈ దిశగా దేశములోని ఉపాధ్యాయులను బాధ్యత కలిగిన ఆధునిక గురువులుగా తీర్చిదిద్ది జాతి నిర్మాణంలో భాగస్వాములుగా నిలిపే దానికి ప్రయత్నం చేస్తున్నది. భారత ప్రభుత్వం 2020లో ప్రవేశపెట్టిన నూతన జాతీయ విద్యా విధానం పై సదస్సులు, సమావేశాలు నిర్వహించి దేశములోని ఉపాధ్యాయులు అధ్యాపకులందరికీ ఎన్ ఈ పి - 20 20 పై అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా నూతన జాతీయ విద్యా విధానానికి అనుబంధంగా ప్రవేశపెట్టిన ఇండియన్ నాలెడ్జి సిస్టంపై కూడా ఏ బి ఆర్ ఎస్ ఎం ఆధ్వర్యంలో అనేక సభలు సమావేశాలు నిర్వహించి అధ్యాపకులకు మార్గదర్శనం చేయడం జరిగింది. భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించి 75 సంవత్సరాలు అయిన సందర్భంగా దేశవ్యాప్తంగా లక్షల పాఠశాలలలో ఆజాదీ కా అమృత మహోత్సవాలను ఏబీ ఆర్ఎస్ఎం ఆధ్వర్యంలో నిర్వహించటం జరిగినది. అదేవిధంగా గత సంవత్సరం సెప్టెంబరు ఒకటవ తేదీన దేశవ్యాప్తంగా దాదాపు 5 లక్షల పాఠశాలలో, “మన పాఠశాల మన-ఆత్మగౌరవం” నినాదంతో అధ్యాపకులు ద్వారా విద్యార్థినీ విద్యార్థులకు మన వారసత్వ సంపద అయినటువంటి కుటుంబం సౌభ్రాతత్వం, పర్యావరణ పరిరక్షణ, సామాజిక సమరసత, స్వదేశీ వస్తువుల వినియోగం,మరియు ప్రభుత్వ చట్టాలను గౌరవించడం అనే పంచ పరివర్తనాల పై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాలు అయినటువంటి అమెరికా,ఇంగ్లాండ్, చైనా, ఫ్రాన్స్, జపాన్, జర్మనీ, రష్యా మొదలైన దేశాలలో విద్యా బోధన అంతా మాతృభాషలోనే జరుగుతున్నది . కానీ దురదృష్టవశాత్తు వందల సంవత్సరాలు విదేశీ పరిపాలనలో ఉన్న భారతదేశంలో మనకు స్థానిక భాషలు మనుగడ కోల్పోయి విధిలేని పరిస్థితుల లో ఇంగ్లీషులోనే పాఠాలు బోధిస్తున్నాం. సంస్కృతి, సాంప్రదాయాలు,నైతిక విలువలు, చారిత్రక వారసత్వత, క్రమశిక్షణ, పెద్దలపై గౌరవం, సోదర భావం మొదలైన సుగుణాలను చిన్న వయసులోనే నెలకొల్పడానికి మాతృభాషలోనే బోధించాలి. ఈ సత్యం ఆధారంగా ఏ బి ఆర్ ఎస్ ఎం ఒకటి నుంచి ఐదవ తరగతి వరకు ప్రాథమిక విద్యను స్థానిక భాషలలోనే తప్పనిసరిగా బోధించాలని అప్పుడు మాత్రమే ఉపాధ్యాయులు విద్యార్థులకు సరియైన మార్గ దర్శనం చేయగలరని తదనుగుణంగా చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వానికి అనేక సందర్భాలలో ఏ బి ఆర్ ఎస్ ఎం విజ్ఞాపన పత్రాన్ని సమర్పించడం జరిగినది ఒకరు లేక ఇద్దరు సంతానం కలిగి విపరీతమైన మానసిక, శారీరక,వృత్తిపరమైన ఒత్తిడితో ఉన్నటువంటి నేటి ఆధునిక తల్లిదండ్రులు అతి గారాబంతో పిల్లలకు సరియైన సంరక్షకులుగా ఉండలేకపోతున్నారు.

కావున పిల్లలు చిన్నప్పటి నుంచే విపరీతమైన పోకడల తో పక్కదారి పడుతున్నారు.

పాఠశాలలోని ఉపాధ్యాయుల పైనే ఇటువంటి విద్యార్థులను సరియైన దారిలో నడిచే విధంగా మార్గదర్శనం చేయవలసిన బాధ్యత ఉంది.

ఇటీవల తరగతి గదిలోనే ఉపాధ్యాయురాలిని హత్య చేయటం, మరియు విద్యార్థులు సామూహికంగా అధ్యాపకుని పై దాడి చేయడం వంటి జరిగిన సంఘటనల బట్టి మనదేశంలో కొద్దిమంది విద్యార్థుల నైతిక స్థాయి ఏ స్థాయికి దిగజారిందో తెలుస్తుంది. ఏది ఏమైనప్పటికీ ఇటువంటి విద్యార్థులను సరి అయిన మార్గదర్శకత్వంతో మంచి మార్గములోనికి తీసుకు రావలసిన బాధ్యత నేటి ఆధునిక ఉపాధ్యాయుల పైన ఎంతైనా ఉన్నది. మితిమీరిన సామాజిక మాధ్యమాల వినియోగం, ఉపాధి కోసమే విద్య అనే అపోహ, విద్యాసంస్థలలో మాదకద్రవ్యాల వినియోగం, చిన్నతనం నుంచే శారీరక విద్యకు దూరం అవటం, విద్య మరియు ఉపాధి లో అతిస్పర్ధ వాంఛనీయం కాదు. ఈ అవలక్షణాలను విద్యార్థుల నుండి దూరము చేసే బాధ్యత మరియు విధి నేటి ఆధునిక గురువుదే.

# గ్రామాల అభివృద్ధి టీడీపీ ప్రభుత్వంతోనే సాధ్యం

### ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి

### రూ.1.05 కోట్లతో గడివేములలో సీసీ రోడ్లు, గ్రంధివేముల, బిలకలగూడూరులో అభివృద్ధి పనులు ప్రారంభం



కర్నూలు, సెప్టెంబర్ 4 (మహి న్యూస్): గ్రామాల అభివృద్ధి, ప్రజా సంక్షేమం టీడీపీ కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షురాలు, పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరు



చరితారెడ్డి అన్నారు. శుక్రవారం గడివేముల మండలంలోని గ్రంధివేముల, బిలకలగూడూరు గ్రామాల్లో నిర్వహించిన ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల వివరాలతో రూపొందించిన కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి మాట్లాడుతూ.. ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం ద్వారా ప్రజలతో నేరుగా మమేకమై, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి ఎలా చేరుతున్నాయో తెలుసుకుంటున్నామని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమంలో ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు. యువత భవిష్యత్తు, పేదల సంక్షేమం, మహిళా సాధికారత, విద్య, ఉపాధి, మౌలిక వసతుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు.



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని తెలిపారు. అనంతరం గడివేముల మండల కేంద్రంలో రూ.1.05 కోట్లతో నిర్మించిన సీసీ రోడ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. గ్రంధివేముల గ్రామంలో రూ.35 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు, బిలకలగూడూరు గ్రామంలో రూ.35 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు, డ్రెయిన్ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు వంగాల శ్రీనివాస్‌రెడ్డి, మండల టీడీపీ కన్వీనర్ పంట దిలీప్‌కుమార్‌రెడ్డి, సింగిల్ విండో



అధ్యక్షులు దేశం సత్యనారాయణరెడ్డి, మాజీ జెడ్పీటీసీ సీతారాంరెడ్డి, గ్రంధివేముల టీడీపీ నాయకులు రామ్మోహన్‌రెడ్డి, కొత్తబోయిన మల్లికార్జున, తహసీల్దార్ వెంకటరమణ, ఎంపీడీవో వాసుదేవ గుప్తా, మార్కెట్ యార్డు డైరెక్టర్లు రమణారెడ్డి, షణ్ముఖరెడ్డి తదితరులు పాల్గొన్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# సాంప్రదాయ క్రీడలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది

### – కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు



శ్రీకాకుళం, మహి న్యూస్, సెప్టెంబర్ 4: క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యాన్ని అందిస్తాయని, బిజీబిజీ జీవితంలో క్రీడలను భాగస్వామ్యం చేసుకోవడం అత్యంత అవసరమని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. శుక్రవారం ఇచ్ఛాపురం నియోజకవర్గం కవిటి మండలం ప్రగడ పుట్టుగ గ్రామంలో నిర్వహించిన శ్రీకృష్ణాష్టమి వేడుకలు, ఎంపీ కప్--2026 వెయిట్ లిఫ్టింగ్ పోటీలు, ఉలవల బస్తా ఎత్తే పోటీలు, ఉట్టి కొట్టే పోటీల్లో కేంద్ర మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున క్రీడాకారులు, క్రీడాభిమానులు, స్థానికులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. ఆధునిక జీవనశైలిలో ప్రతి ఒక్కరూ కొంత




సమయాన్ని క్రీడలకు కేటాయించాలని సూచించారు. క్రీడల ద్వారా శారీరక వ్యాయామంతో పాటు మానసిక ప్రశాంతత, ఉల్లాసం లభిస్తాయని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు ఇటువంటి పోటీలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. అంతరించిపోతున్న సాంప్రదాయ క్రీడలను పరిరక్షించుకోవాల్సిన






బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన పిలుపునిచ్చారు. మన సంస్కృతి, సంప్రదాయాల్లో భాగమైన ఉట్టి కొట్టే పోటీలు, బస్తా ఎత్తే పోటీలు వంటి గ్రామీణ క్రీడలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఇచ్ఛాపురం నియోజకవర్గంలోని ప్రగడ పుట్టుగ గ్రామంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను నిర్వహించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. శ్రీకృష్ణుడి సందేశాలు, విలువలను స్ఫూర్తిగా తీసుకుని యువత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, తప్పెటగుళ్లు, కోలాటం, అంజి ఆటలను ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో ఇచ్ఛాపురం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డా. బెందాళం అశోక్, ఇచ్ఛాపురం జనసేన ఇంచార్జీ దాసరి రాజు, వంశధార ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ అరవల రవీంద్ర, కూటమి శ్రేణులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, క్రీడాకారులు, క్రీడాభిమానులు, స్థానికులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

EDITOR and PUBLISHER and OWNED BY NEELI RAMASUBBAIAH, PUBLISHED 9147/1, SRI LAKSHMI NARASIMHA YOGIMAILAVARAM ARCH ROAD, YOGIMAILAVARAM,TIRUPATHI,AP - 517503.A.P .VSAR PUBLICATIONSDOOR NO. 403, PANTA STREET, TIRUPATHI - 517501.RNI NO : APTEL/26/A5325. Cell 90 59 58 58 98. Email : mahinewsindia@gmail.com, website : https//epaper.mahinewsindia.com

# రేపటి నుంచి 'స్పెషల్ క్యాంపెయిన్ డే'

## అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక శిబిరాలు

### కొత్త ఓటరు నమోదు, మార్పులు-చేర్పులకు అవకాశం



కర్నూలు, సెప్టెంబర్ 4: (మహి న్యూస్): కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఈ నెల 5, 6వ తేదీల్లో నిర్వహించనున్న 'స్పెషల్ క్యాంపెయిన్ డే'కు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ మేరకు బీఎల్వోలు, ఏఈఆర్వోలు, సూపర్‌వైజర్లతో కర్నూలు ఈఆర్వో, నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు శుక్రవారం సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో రెండు రోజులపాటు ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నారు. 18 ఏళ్లు నిండిన అర్హులైన యువతతో పాటు ఇప్పటివరకు ఓటరుగా నమోదు కాని వారు ఫారం-6 ద్వారా కొత్తగా ఓటరు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఓటరు జాబితాలో అభ్యంతరాలు, అనర్హుల పేర్ల తొలగింపునకు ఫారం-7, పేరు, చిరునామా తదితర వివరాల్లో మార్పులు, సవరణలు లేదా నివాస మార్పు కోసం ఫారం-8 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు. ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేరు ఉందో లేదో పరిశీలించుకోవాలని సూచించారు. క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణకు ఈ నెల 10వ తేదీ వరకు గడువు ఉన్నందున అర్హులైన వారు నిర్ణీత గడువులోగా దరఖాస్తులు సమర్పించాలని కమిషనర్ చల్లా ఓబులేసు కోరారు. స్పెషల్ క్యాంపెయిన్ డే సందర్భంగా బూత్ స్థాయి అధికారులు ఆయా పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉండి ఓటర్లకు అవసరమైన సమాచారాన్ని అందిస్తారని తెలిపారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో అర్హులైన ప్రతి ఒక్కరూ తమ వివరాలను పరిశీలించుకుని, అవసరమైన దరఖాస్తులను సమర్పించాలని సూచించారు.

# భక్తుల సౌకర్యాలే లక్ష్యంగా శ్రీశైల దేవస్థానంలో సమీక్ష

## పెరుగుతున్న భక్తుల రద్దీకి అనుగుణంగా మౌలిక సదుపాయాలు..

### నిర్మాణ పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం





నంద్యాల జిల్లా/శ్రీశైలం, సెప్టెంబర్ 4 (మహి న్యూస్): శ్రీశైల దేవస్థాన పరిపాలనా అంశాలపై కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. దేవస్థానంలోని వివిధ విభాగాల పనితీరు, భక్తులకు అందుతున్న సౌకర్యాలు, మౌలిక వసతులు తదితర అంశాలపై సమీక్షించారు. సమావేశంలో ఇంజనీరింగ్, పారిశుద్ధ్యం, వసతి సదుపాయాలు, ఆదాయ విభాగం తదితర అంశాలపై చర్చించారు. పెరుగుతున్న భక్తుల రద్దీకి అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు శాస్త్రీయ ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. చేపట్టిన నిర్మాణ పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేయడంతో పాటు నాణ్యమైన నిర్మాణ సామగ్రిని వినియోగించాలని, పనుల్లో పూర్తిస్థాయి నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. అన్ని విభాగాల అధికారులు తమ సిబ్బందికి ఎప్పటికప్పుడు తగిన సూచనలు చేస్తూ సమన్వయంతో విధులు నిర్వహించేలా చూడాలని తెలిపారు. ఉద్యోగులు జవాబుదారీతనంతో, పారదర్శకంగా విధులు నిర్వర్తించాలన్నారు. శ్రీశైలం క్షేత్రాన్ని సందర్శించే ప్రతి భక్తుడికి యాత్ర సంతృప్తికరంగా ఉండేలా సిబ్బంది పనిచేయాలని సూచించారు. క్షేత్ర పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, దేవస్థానం గదులు, వసతి గృహాలు, కాటేజీలను నిరంతరం శుభ్రంగా ఉంచేలా పర్యవేక్షించాలని ఆదేశించారు. అన్ని గదులు, కాటేజీలలో విద్యుత్ పరికరాలు, గాలి ప్రసరణ పరికరాలు సక్రమంగా పనిచేసేలా చూడాలని, శౌచాలయాలను ప్రతిరోజూ పర్యవేక్షిస్తూ అవసరమైన మరమ్మతులను వెంటనే చేపట్టాలని సూచించారు. అన్ని భవనాల్లో విద్యుత్ వైరింగ్‌ను క్షుణ్ణంగా పరిశీలించి భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఉప కార్యనిర్వహణాధికారి ఎస్. చంద్రశేఖర్, అన్ని విభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, సహాయ ఇంజనీర్లు పాల్గొన్నారు.

# శ్రీశైలంలో సంప్రదాయ కళల సందడి

## నిత్యకళారాధనలో సంప్రదాయ నృత్య ప్రదర్శన.. శ్రీశైల మహాత్మ్యంపై హరికథ



నంద్యాల జిల్లా/శ్రీశైలం, సెప్టెంబర్ 4 (మహి న్యూస్): శ్రీశైల దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్మపథం కార్యక్రమంలో భాగంగా నిత్యకళారాధనలో శుక్రవారం సంప్రదాయ కళా ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద సాయంత్రం నుంచి కడపకు చెందిన ఎస్. నాటరాజ నృత్య అకాడమీ ఆధ్వర్యంలో సంప్రదాయ నృత్య ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మహాగణపతిం, శివతాండవం, ఓం నమఃశివాయ, శివాష్టకం తదితర గీతాలు, అష్టకాలపై భవిక, హర్షిత, హిమబిందు తదితర కళాకారులు నృత్య ప్రదర్శనలు ఇవ్వనున్నారు. అనంతరం రెండో కార్యక్రమంలో భాగంగా కడప జిల్లా మైదుకూరుకు చెందిన కొండపల్లి ఉదయ్‌కుమార్ ఆధ్వర్యంలో 'శ్రీశైల మహాత్మ్యం'పై హరికథా కార్యక్రమం నిర్వహించనున్నారు.

### ప్రాచీన కళలకు ప్రోత్సాహం

శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న నిత్యకళారాధనలో భాగంగా వివిధ రోజుల్లో హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని తదితర కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్ల కైంకర్యాలు పరిపూర్ణంగా జరగడంతో పాటు ప్రాచీన సంప్రదాయ కళలను పరిరక్షించి, కళాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు దేవస్థానం అధికారులు తెలిపారు.

# ఓటర్ల జాబితా సవరణ పేరుతో సైబర్ మోసాలు

## నకిలీ లింకులు, అనుమానాస్పద దస్త్రాలతో బ్యాంకు వివరాలు, ఓటీపీలు సేకరించే అవకాశం

### ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్



కర్నూలు, సెప్టెంబర్ 4 (మహి న్యూస్): ఓటర్ల జాబితా సవరణ, ఓటరు కార్డులో పేర్లు, వివరాల మార్పుల పేరుతో సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడే అవకాశం ఉందని కర్నూలు ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ తెలిపారు. ఎన్నికల సంఘం ప్రతినిధులుగా పరిచయం చేసుకుని, ఓటరు వివరాలు తప్పుగా ఉన్నాయని లేదా దరఖాస్తు తిరస్కరణకు గురైందని చెప్పి ప్రజలను మోసం చేసే అవకాశం ఉందన్నారు. వాట్సాప్, సంక్షిప్త సందేశాల ద్వారా నకిలీ లింకులు, అనుమానాస్పద ఏపీకే దస్త్రాలు పంపించి, తక్కువ మొత్తంలో రుసుము చెల్లించాలంటూ బ్యాంకు ఖాతా, కార్డు వివరాలు, ఓటీపీలు సేకరించి నగదు కాజేసే అవకాశం ఉందని హెచ్చరించారు. తెలియని లింకులు, ఏపీకే దస్త్రాలను తెరవడం లేదా డౌన్‌లోడ్ చేయడం చేయవద్దని, చిన్న మొత్తంలో రుసుము చెల్లించాలంటూ వచ్చే సందేశాలను నమ్మవద్దని సూచించారు. బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం రహస్య సంఖ్య, కార్డు భద్రతా సంఖ్య, సంకేతపదం, ఓటీపీ వంటి రహస్య సమాచారాన్ని ఎవరికీ వెల్లడించవద్దన్నారు. ఓటరు నమోదు, మార్పులు, చేర్పులకు సంబంధించి అధికారిక ఎన్నికల సంఘం సేవలను మాత్రమే వినియోగించాలని సూచించారు. ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి సందేహాలు ఉంటే సంబంధిత గ్రామ పంచాయతీ లేదా పట్టణ పరిధిలోని బూత్ స్థాయి అధికారిని నేరుగా కలిసి వివరాలను ధృవీకరించుకోవాలని ఎస్పీ తెలిపారు. అనుమానాస్పద ఫోన్ కాల్స్, సందేశాలు వస్తే స్పందించకుండా సంబంధిత అధికారుల ద్వారా నిజ నిర్ధారణ చేసుకోవాలని సూచించారు. సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 సైబర్ నేరాల సహాయవాణికి సమాచారం అందించడంతో పాటు, అధికారిక సైబర్ నేరాల ఫిర్యాదు వెబ్‌సైట్ ద్వారా ఫిర్యాదు చేయాలని ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు.

# శ్రీశైలంలో భక్తి వైభవం.. సామూహిక వరలక్ష్మీ వ్రతం

## 1700 మందికి పైగా భక్తుల పాల్గొనడం.. 1233 మంది చెంచు గిరిజన భక్తులకు ప్రత్యేక అవకాశం



నంద్యాల జిల్లా/శ్రీశైలం, సెప్టెంబర్ 4 (మహి న్యూస్): శ్రావణ మాసం నాలుగో శుక్రవారం సందర్భంగా శ్రీశైల దేవస్థానం ఆధ్వర్యంలో ఉచిత సామూహిక వరలక్ష్మీ వ్రతాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయ ఉత్తర ద్వారం ఎదురుగా ఉన్న చంద్రవతి కల్యాణమండపంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి 1700 మందికి పైగా భక్తులు పాల్గొన్నారు.

### చెంచు గిరిజన సోదరీమణులకు ప్రత్యేక అవకాశం

శ్రీశైల మహాక్షేత్రంతో చెంచు గిరిజనులకు ఉన్న ఆధ్యాత్మిక, సాంస్కృతిక అనుబంధాన్ని దృష్టిలో ఉంచుకుని ఈసారి సామూహిక వరలక్ష్మీ వ్రతంలో చెంచు గిరిజన మహిళలకు ప్రత్యేక అవకాశం కల్పించారు. నంద్యాల, ప్రకాశం, పల్నాడు జిల్లాల్లోని వివిధ చెంచు గూడేల నుంచి 1233 మంది చెంచు గిరిజన భక్తులు పాల్గొని వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించారు. మరోవైపు దాదాపు 500 మంది ఇతర భక్తులు కూడా వ్రతంలో పాల్గొన్నారు.

పల్నాడు జిల్లా నుంచి 27 గ్రామాలకు చెందిన 368 మంది, నంద్యాల జిల్లా నుంచి 17 గ్రామాలకు చెందిన 309 మంది, మార్కాపురం జిల్లా పరిధిలోని పలు గ్రామాల నుంచి 556 మంది చెంచు గిరిజన భక్తులు వ్రతంలో పాల్గొన్నారు. స్థానిక చెంచు గిరిజన భక్తులు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.

### ఉచితంగా పూజా సామగ్రి.. దర్శనం, అన్నప్రసాదం

వ్రతానికి అవసరమైన పూజా సామగ్రిని దేవస్థానమే ఉచితంగా సమకూర్చింది. ప్రతి భక్తురాలికి ప్రత్యేకంగా కలశాలను ఏర్పాటు చేసి శాస్త్రోక్తంగా వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించారు. పూలు, గాజులు, కంకణాలు, తులసి మొక్క, శ్రీశైల ప్రభ మాసపత్రిక, మూడు రకాల ప్రసాదాలు, అమ్మవారి శేషవస్త్రాలను అందజేశారు. మహాగణపతి పూజతో కార్యక్రమాన్ని ప్రారంభించి, అనంతరం శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులకు షోడశోపచార పూజలు నిర్వహించారు. భక్తులచే కలశస్థాపన చేయించి వరలక్ష్మీదేవిని ఆవాహన చేసి శ్రీసూక్త విధానంలో పూజలు నిర్వహించారు. అర్చకులు వ్రతకథను పఠించి వ్రత మహిమను వివరించారు. వ్రతం అనంతరం భక్తులందరికీ ప్రత్యేక వరుస ద్వారా స్వామి అమ్మవార్ల దర్శనం కల్పించారు. అనంతరం అన్నపూర్ణ భవనంలో అన్నప్రసాదాలను ఏర్పాటు చేశారు. భక్తులు వ్రత కార్యక్రమాన్ని సౌకర్యవంతంగా వీక్షించేందుకు కల్యాణమండపంలో ఎల్ఈడీ తెరలను ఏర్పాటు చేశారు.

### చెంచులకు శ్రీశైలంతో ప్రత్యేక అనుబంధం

ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు మాట్లాడుతూ శ్రావణ మాసంలో వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించడం వైదిక సంప్రదాయంలో ఎంతో విశిష్టమైనదన్నారు. ధార్మిక కార్యక్రమాల నిర్వహణలో భాగంగా దేవస్థానం సామూహిక వరలక్ష్మీ వ్రతాలను నిర్వహిస్తోందని తెలిపారు. చెంచు గిరిజన సోదరీమణులకు ప్రత్యేకంగా అవకాశం కల్పించడం ఆనందంగా ఉందన్నారు. చెంచు ముత్తైదువులను ఎంపిక చేయడంలో సహకరించిన ఐటీడీఏ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. చెంచుల సంస్కృతి, సంప్రదాయాల్లో శ్రీశైల మహాక్షేత్రానికి ప్రత్యేక స్థానం ఉందని పేర్కొన్నారు. చెంచు గిరిజనులు మల్లికార్జున స్వామిని తమ అల్లుడిగా, భ్రమరాంబాదేవిని తమ కుమార్తెగా భావిస్తారని తెలిపారు. జ్యోతిర్లింగ స్వరూపుడైన శ్రీమల్లికార్జున స్వామి, మహాశక్తి స్వరూపిణి భ్రమరాంబాదేవి కొలువైన పవిత్ర శ్రీశైలంలో వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించుకోవడం భక్తులకు అదృష్టమని, అందరికీ శ్రేయస్సు కలగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, సిబ్బందితో పాటు ఐటీడీఏ అసిస్టెంట్ ప్రాజెక్టు అధికారి ఎ. సురేష్‌కుమార్, అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ కె.పి. నాయక్, ప్రాజెక్టు మేనేజర్ కె.జి. నాయక్, పలువురు ఐటీడీఏ సిబ్బంది పాల్గొన్నారు. మూడు జిల్లాల్లోని వివిధ చెంచు గూడేల నుంచి భక్తులను తీసుకువచ్చి వ్రతంలో పాల్గొనే అవకాశం కల్పించిన దేవస్థానానికి ఐటీడీఏ అధికారులు కృతజ్ఞతలు తెలిపారు.

# కృష్ణాష్టమి వేళ శ్రీశైలంలో శాస్త్రోక్తంగా గోపూజ

## శ్రీగోకులంలో గోవులు, గోవత్సాలకు ప్రత్యేక పూజలు..

### లోకకల్యాణం, సుభిక్షం కోసం సంకల్పం

నంద్యాల జిల్లా/శ్రీశైలం, సెప్టెంబర్ 4 (మహి న్యూస్): కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీశైల దేవస్థానం ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలోని శ్రీగోకులంలో శుక్రవారం ఉదయం శాస్త్రోక్తంగా విశేష గోపూజ నిర్వహించారు. ఆలయంలో ప్రతిరోజూ నిత్యసేవగా గోపూజ నిర్వహిస్తున్నప్పటికీ, కృష్ణాష్టమి సందర్భంగా ప్రత్యేకంగా గోపూజ చేపట్టారు. అర్చకస్వాములు, వేదపండితులు ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ పూజా సంకల్పాన్ని పఠించారు. సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, అతివృష్టి, అనావృష్టి నివారించబడాలని, దేశం, రాష్ట్రం పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు తదితర విపత్తులు నివారించబడాలని, ప్రజలందరికీ శ్రేయస్సు కలగాలని సంకల్పించారు.

### గోవులు, గోవత్సాలకు ప్రత్యేక పూజలు

పూజలు నిర్విఘ్నంగా జరగేందుకు ముందుగా మహాగణపతి పూజ నిర్వహించారు. అనంతరం శ్రీ సూక్తం, గో అష్టోత్తర మంత్రాలతో గోవులు, గోవత్సాలకు షోడశోపచార పూజలు నిర్వహించారు. చివరగా గోవులకు నివేదన సమర్పించి నీరాజన మంత్రపుష్పాలు నిర్వహించారు.

**అనంతరం దేవస్థానం గో సంరక్షణశాలలో కూడా శ్రీకృష్ణునికి, గోవులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.**



### గోపూజకు వేదసంస్కృతిలో విశిష్ట స్థానం

వేదసంస్కృతిలో గోవుకు అత్యంత విశిష్టమైన స్థానం ఉందని దేవస్థానం అధికారులు తెలిపారు. వేదాలు, ఉపనిషత్తులు, శాస్త్రాలు, పురాణాలు గోపూజ మహిమను ప్రత్యేకంగా పేర్కొన్నాయని తెలిపారు. గోవును పూజించడం ద్వారా సకల దేవతలను పూజించిన ఫలితం లభిస్తుందని పురాణాలు పేర్కొంటున్నాయని వివరించారు. గోవులను సంరక్షిస్తూ, గోపాలునిగా శ్రీకృష్ణుడు ప్రసిద్ధి పొందినందున కృష్ణాష్టమి రోజున గోపూజ నిర్వహించడం అనాదిగా వస్తున్న సంప్రదాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు దంపతులు, సహాయ కార్యనిర్వహణాధికారి వై. సతీష్‌మల్లిక్, అర్చకస్వాములు, వేదపండితులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో చర్యలు

## గ్రీవెన్స్ డేలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి

### సమస్యలను నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు





కర్నూలు, సెప్టెంబర్ 4 (మహి న్యూస్): కర్నూలు మాధవి నగర్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో పాణ్యం నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలపై పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గౌరు చరిత రెడ్డి అర్జీలు స్వీకరించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని, తక్షణ పరిష్కారం సాధ్యమైన సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మిగిలిన సమస్యలను నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి సూచించారు.

# బైపాస్‌లో గణపతి నవరాత్రి ఉత్సవాలకు శ్రీకారం




తాళ్లరేవు, మహి న్యూస్, సెప్టెంబర్, 4: మండల పరిధిలోని సుంకరపాలెం బైపాస్ జంక్షన్‌లో శ్రీ లక్ష్మీ గణపతి వరసిద్ధి వినాయక వర్తక సంఘం ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి మహోత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం రాట ముహూర్త కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ముందుగా వినాయక స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వేద మంత్రోచ్ఛారణల మధ్య పందిరి రాటను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వర్తక సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ.. శ్రీ లక్ష్మీ గణపతి వరసిద్ధి వినాయక వర్తక సంఘం ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి మహోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేకంగా మండపాన్ని ఏర్పాటు చేసి తొమ్మిది రోజుల పాటు వివిధ కార్యక్రమాలతో వినాయక నవరాత్రి ఉత్సవాలను నిర్వహించనున్నట్లు చెప్పారు. భక్తులు, వర్తకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని, ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ,శ్రీ లక్ష్మీ గణపతి వరసిద్ధి వినాయక వర్తక సంఘం ప్రతినిధులు, స్థానిక వర్తకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# దాజీ - నిష్కపటమైన అభ్యాసాల కోసం

# బాబుజీకి శ్రీకృష్ణుడు చేసిన వాగ్దానం

## కృష్ణాష్టమి సందర్భంగా ఒక చక్కటి సందేశం.




కన్హా మహి న్యూస్ సెప్టెంబర్ 4. :: సారాంశం: "నమస్కారం మరియు జన్మాష్టమి శుభాకాంక్షలు. ఈ పండుగ అత్యంత ఆశీర్వాదకరంగా ఉండాలని కోరుకుంటున్నాను. ఒక చక్కటి జన్మాష్టమి ఉదయం శ్రీకృష్ణుడు మరియు పూజా బాబుజీ మహారాజ్ మధ్య జరిగిన సంభాషణను విన్న మన వయోవృద్ధ సభ్యులలో కొందరిని నేను గుర్తు చేయాలనుకుంటున్నాను -- అది ఏ సంవత్సరం నాకు తెలియదు -- కానీ శ్రీకృష్ణుడు బాబుజీని ఇలా అభ్యర్థించారు, "ఈ రాత్రి (శ్రీకృష్ణుని) ఉయ్యాలను ఊపే వారెవరైనా, దయచేసి వారిని దివ్య ప్రబోధంతో నింపండి." "మీరు ఆధ్యాత్మిక ప్రపంచానికి ప్రభువు/రాజు". అప్పుడు బాబుజీ అన్నారు -- 'నేను మిమ్మల్ని ఎలా కాదనగలను? లాలాజీ దయ మరియు కరుణతో ఈ పని జరుగుతుంది, కానీ ఒక షరతు ఉంది. మీరు (శ్రీకృష్ణుడు) భౌతిక ప్రపంచానికి ప్రదాత/బాధ్యులు. మా నిజాయితీగల సోదర సోదరీమణులందరికీ ఆహారం/ఆశ్రయం మరియు వస్త్రాలు ప్రసాదించాలి'. శ్రీకృష్ణుడు, 'అలాగే జరుగుగాక' అన్నారు. మరియు మనం ఈ విషయాలు విన్నప్పుడు, అది మనకు చాలా ఆనందాన్ని కలిగిస్తుంది, కానీ ఇక్కడ షరతులు ఉన్నాయని గుర్తుంచుకోండి. షరతు చాలా సులభం, ఇది ఆధ్యాత్మిక మార్గంలో ఉన్న నిజాయితీగల సోదర సోదరీమణులందరికీ వాగ్దానం చేయబడింది. దీని అర్థం కూడా ఏమిటంటే, తమ ధర్మాన్ని/ఆధ్యాత్మిక మార్గాన్ని అనుసరించని వారి బాధ్యతను ఉన్నత శ్రేణి స్వీకరించదు. కాబట్టి దయచేసి ఈ విషయాన్ని మనసులో ఉంచుకోండి. ఇది ఇద్దరు మహనీయుల మధ్య జరిగిన చాలా గంభీరమైన మరియు చాలా ఆశాజనకమైన సంభాషణ....మనమందరం గురువు యొక్క ప్రతినిధులం. అందులో శ్రీకృష్ణుడు కూడా ఉన్నారు. వారు చెప్పినట్లుగా, 'అంతిమ బాధ్యత ఆయనదే'. ఆయనే పరమాత్మ. కాబట్టి భగవానుడి ఈ పవిత్రమైన రోజున శ్రీకృష్ణుని జన్మదినమైన ఈ రోజున, మన హృదయపూర్వకంగా ఒక ప్రతిజ్ఞ చేయాలి. అదేమిటంటే, 'అవును, ఈ గ్రహాన్ని ఆధ్యాత్మికతతో సుసంపన్నం చేయాలనే మన ఉన్నత శ్రేణి వారి ఆధ్యాత్మిక స్వప్నాన్ని నెరవేర్చడానికి మన శక్తి మేరకు కృషి చేస్తాము...'

## విధ్వంసం నుండి వికాసం వైపు కూటమి పాలన : సుధాకర్



రాయచోటి, మహిన్యూస్, సెప్టెంబర్ 4 : రాయచోటి మండలం చెన్న ముక్క పల్లె పంచాయతీ నందు బూత్ నెంబర్ 82, 83, 84, 86 లో రాయచోటి టీడీపీ మండల అధ్యక్షులు గండికోట సుధాకర్ ఇంటింటి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రాన్ని విధ్వంసం నుండి వికాసం వైపు నడిపిస్తున్న చరిత్ర సీఎం చంద్రబాబుకే సొంతమని తెలిపారు. రెండేళ్ల నమ్మకం- సంక్షేమం అభివృద్ధి పై ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై క్షుణ్ణంగా కరపత్రాలు అందిస్తూ అవగాహన కల్పించారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి రాజధాని లేని రాష్ట్రంగా చేసి నట్టేట ముంచారన్నారు. విపత్కర పరిస్థితిలో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలో దేశం గర్వపడేలా రాష్ట్ర రాజధాని అమరావతిని ఎకనామిక్ రీజియన్ గా మార్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు షేక్ బాబ్జి, షేక్ రహంతుల్లా మరియు రాయచోటి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉదయగిరి మస్తాన్వలి తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణాష్టమి వేడుకల్లో భక్తిభావంతో భూపేష్ సుబ్బరామిరెడ్డి

### మునిరెడ్డి కాలనీలో శ్రీకృష్ణుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు



కడప జిల్లా/జమ్మలమడుగు, సెప్టెంబర్ 4 (మహి న్యూస్): శ్రీకృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని మునిరెడ్డి కాలనీలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. ఈ సందర్భంగా కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు భూపేష్ సుబ్బరామిరెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు నిర్వాహకులు, భక్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు చేసి, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. శ్రీకృష్ణాష్టమి సందర్భంగా ఆలయంలో భక్తుల సందడి కనిపించింది. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో స్థానికులు, భక్తులు పాల్గొన్నారు.

## కడప జిల్లాకు గర్వకారణం

## రాష్ట్రస్థాయి ఉత్తమ ప్రధానోపాధ్యాయురాలుగా నాగమణి



కడప, మహి న్యూస్, సెప్టెంబర్ 4.: ఉపాధ్యాయునిగా అద్భుత ప్రస్థానం, ప్రధానోపాధ్యాయురాలిగా సమున్నత ప్రస్థానం కొనసాగిస్తున్న శ్రీమతి నాగమణి, ప్రధానోపాధ్యాయురాలు, గాంధీనగర్ మున్సిపల్ ఉన్నత పాఠశాల, ఎర్రముక్కపల్లి, కడప వారు రాష్ట్రస్థాయి ఉత్తమ ప్రధానోపాధ్యాయురాలుగా ఎంపికయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 5, 2026 – ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఈ పురస్కారాన్ని అందజేయనుంది. విద్యార్థుల విద్యాభివృద్ధికి, పాఠశాల అభివృద్ధికి ఆమె చేసిన సేవలను గుర్తించి ప్రభుత్వం ఈ అవార్డుకు ఎంపిక చేసింది. ఈ సందర్భంగా గాంధీనగర్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలు, మరియు మహి న్యూస్ కృష్ణారెడ్డి సమ్మిరెడ్డి, సీవీ భాస్కర్ రెడ్డి, ఇక్బాల్ బాషా, కడప హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. కడప జిల్లా ఉపాధ్యాయ లోకానికి ఇది గర్వకారణమని వారు పేర్కొన్నారు.

## సెప్టెంబర్ 5న రాయచోటిలో 'ప్రజా చేరువ' కార్యక్రమం

రాయచోటి, మహి న్యూస్, సెప్టెంబర్ 4: రాయచోటి నియోజకవర్గంలో శనివారం (సెప్టెంబర్ 5) 'ప్రజా చేరువ' కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు--భవనాలు, పెట్టుబడులు--మౌలిక వసతుల శాఖ మంత్రి, అన్నమయ్య జిల్లా ఇన్‌చార్జి మంత్రి బి.సి. జనార్దన్ రెడ్డి, రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్, రాష్ట్ర రవాణా, యువజన--క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొననున్నారు. ఈ సందర్భంగా రోడ్లు--భవనాలు, విద్యుత్, రవాణా శాఖలకు సంబంధించిన వివిధ అభివృద్ధి పనుల పురోగతిని మంత్రులు సమీక్షించనున్నారు. అనంతరం ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమై నియోజకవర్గ అభివృద్ధి, ప్రజలకు మెరుగైన సేవలందించే అంశాలపై చర్చించనున్నారు. అలాగే మీడియా ప్రతినిధులతో మంత్రులు ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొననున్నారు.

**కార్యక్రమం షెడ్యూల్:**

**ఉదయం 10:00 గంటల నుంచి 11:00 గంటల వరకు:**

రాయచోటిలోని శ్రీ భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమం.

ఉదయం 11:30 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు:

రాయచోటి రాష్ట్ర అతిథి గృహంలో రోడ్లు--భవనాలు, విద్యుత్, రవాణా శాఖల అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం.

**మధ్యాహ్నం 1:15 గంటల నుంచి 2:00 గంటల వరకు:**

రాయచోటి రాష్ట్ర అతిథి గృహంలో మధ్యాహ్న భోజనం, విశ్రాంతి.

**మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 4:15 గంటల వరకు:**

రాయచోటి రాష్ట్ర అతిథి గృహంలో కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం, అనంతరం మీడియా సమావేశం. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొననున్నారు.

## ఒక్క చుక్క రక్తం.. ఒక నిండు ప్రాణం..!

### రక్తదాతలకు సినీ నటుడు శ్రీకాంత్ అభినందన



కడప, మహి న్యూస్ సెప్టెంబర్ 4: రక్తదానం మానవత్వానికి ప్రతీక అని, మహాపుణ్య కార్యమని ప్రముఖ సినీ నటుడు శ్రీకాంత్ అన్నారు. ఆపదలో ఉన్న వారికి రక్తాన్ని అందించి ప్రాణాలను కాపాడుతున్న రక్తదాతలు నిజమైన హీరోలని కొనియాడారు. కడప నగరంలోని పీఆర్ఆర్ఎం ఫార్మసీ కళాశాలలో ఖాన్ కా రిష్తా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన రక్తదాన కార్యక్రమానికి శ్రీకాంత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమానికి ప్రొద్దుటూరుకు చెందిన తెలుగు సినీ నిర్మాత కె. రామకృష్ణ గౌరవ అధ్యక్షుడిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలుమార్లు రక్తదానం చేసి, అత్యవసర సమయాల్లో ఎంతోమందికి రక్తాన్ని అందిస్తూ సేవలందిస్తున్న కడప సమాచార పౌర సంబంధాల శాఖలో ఫొటోగ్రాఫర్‌గా పనిచేస్తున్న పిఎండి సోహైల్ అలీ ఖాన్ ను సినీ నటుడు శ్రీకాంత్ ఘనంగా సన్మానించారు. ఆయన సేవలను అభినందిస్తూ జ్ఞాపికను అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ.. ఒక వ్యక్తి చేసే రక్తదానం మరో వ్యక్తి ప్రాణాలను కాపాడే అమూల్యమైన సేవ అని అన్నారు. ప్రమాదాలు, శస్త్రచికిత్సలు, అత్యవసర వైద్య పరిస్థితుల్లో రక్తం ఎంతో అవసరమవుతుందని, సరైన సమయంలో రక్తం అందకపోతే ప్రాణాపాయం ఏర్పడే అవకాశం ఉంటుందన్నారు. అలాంటి సమయంలో రక్తదాతలు అందించే రక్తం ఒక కుటుంబానికి తిరిగి ఆనందాన్ని అందిస్తుందని పేర్కొన్నారు. "రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయలేం.. ఒక మనిషి మరో మనిషికి ఇవ్వగలిగే అత్యంత విలువైన కానుక రక్తం. మనం చేసే రక్తదానం ఒక నిండు ప్రాణాన్ని నిలబెట్టగలదు. అందుకే ప్రతి ఆరోగ్యవంతమైన వ్యక్తి రక్తదానానికి ముందుకు రావాలి" అని శ్రీకాంత్ పిలుపునిచ్చారు.

### రక్తదానం చేయడంలో ఎలాంటి అపోహలకు

కార్యక్రమానికి గౌరవ అధ్యక్షుడిగా హాజరైన సినీ నిర్మాత కె. రామకృష్ణ మాట్లాడుతూ.. రక్తదానం ద్వారా ఎంతోమంది ప్రాణాలను కాపాడే అవకాశం ఉందని, సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. సమాజంలో రక్తదానంపై విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఖాన్ కా రిష్తా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రక్తదాతలు, సామాజిక సేవకులు, ట్రస్ట్ ప్రతినిధులు, వైద్య, విద్యా రంగాలకు చెందిన ప్రముఖులు, సినీ అభిమానులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు. "రక్తదానం చేయండి.. ప్రాణాలను కాపాడండి.. నిజమైన హీరోలుగా నిలవండి" అనే సందేశంతో కార్యక్రమాన్ని నిర్వహించారు.

## కమలాపురంలో కన్నుల పండువగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

## యువ ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా ఉట్టి, ముగ్గుల,ఎడ్ల పోటీలు

### ఉదయం ఆధ్యాత్మిక శోభ..

### సాయంత్రం ఉత్సాహపు కేరింతలు..

కమలాపురం మహి న్యూస్ సెప్టెంబర్ 4.: కమలాపురం నియోజకవర్గంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఉదయం శ్రీకృష్ణుని ఆలయంలో పెద్దాయన పుత్త నరసింహారెడ్డి, సరళమ్మ దంపతులు, వారి కుమారుడు యువ



ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలతో వేడుకలు ప్రారంభమయ్యాయి. ఆలయ ప్రాంగణం కృష్ణ నామస్మరణతో మార్మోగిపోయింది. చిన్నారి పిల్లల గోపిక, శ్రీకృష్ణ వేషధారణలు అందరినీ ఆకట్టుకున్నాయి. బుడి బుడి అడుగులతో చిన్ని కృష్ణులు, రాధలు వేదికపై చేసిన ప్రదర్శనలు అత్యద్భుతంగా సాగాయి. అనంతరం మహిళల కోసం నిర్వహించిన ముగ్గుల పోటీలను ఎమ్మెల్యే గారు స్వయంగా పర్యవేక్షించి విజేతలను అభినందించారు.



### సాయంత్రం ఉట్టి పోటీలతో హోరెత్తిన సంబరం

సాయంత్రం నిర్వహించిన ఉట్టి పోటీలలో బాల బాలికలు ఉత్సాహంతో కేరింతలు కొడుతూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కృష్ణుడు ఉట్టి కొట్టిన తీరును గుర్తు చేస్తూ యువకులు పోటీపడ్డారు.

### 1100 కేజీల బండరాయితో వృషభ రాజుల సత్తా చాటిన పోటీలు

ఈ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన 1100 కేజీల బండరాయిని లాగే వృషభ రాజుల పోటీ రసవత్తరంగా సాగింది. మొత్తం 26 జతల బసవ రాజులు ఈ పోటీలో పాల్గొన్నాయి.

ప్రథమ స్థానం: వెంకటసుబ్బయ్య, చెంచుగారి పల్లి, వంటిమిట్ట

ద్వితీయ స్థానం: లెనిన్ ఎంటర్ప్రైజెస్, నెల్లూరు జిల్లా తృతీయ స్థానం: రిల్లా బ్రదర్స్, ఈశ్వర్ రెడ్డి కాలనీ, ప్రొద్దుటూరు





### విజేతలకు యువ ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి బహుమతులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లాలోని నలుమూలల నుండి గ్రామీణ రైతులు, మహిళలు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ వేడుకలను కమలాపురం నియోజకవర్గ యువ ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి ఘనంగా ప్రారంభించి, గ్రామీణ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడటం తమ బాధ్యత అని పేర్కొన్నారు.

## వై వి యు ప్రొఫెసర్లు ముగ్గురు స్టేట్ బెస్ట్ టీచర్ అవార్డు ఎంపిక

- ఎన్విరాన్మెంటల్ సైన్స్ ప్రొఫెసర్ తుమ్మల చంద్రశేఖర్
- జెనెటిక్స్ అండ్ జీనోమిక్స్ ప్రొఫెసర్ లోమడ దాక్షాయిని
- ఫైన్ ఆర్ట్స్ విభాగాధిపతి డాక్టర్ కోట మృత్యుంజయరావు

కడప మహి న్యూస్ సెప్టెంబర్ 4: వైవియూ పర్యావరణ శాఖ ప్రొఫెసర్ తుమ్మల చంద్రశేఖర్, జెనెటిక్స్ & జీనోమిక్స్ ప్రొఫెసర్ లోమడ దక్షాయణి, ఫైన్ఆర్ట్స్ శాఖ విభాగాధిపతి డా.కోట మృత్యుంజయరావు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి ఎంపికయ్యారు.

**డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా విజయవాడలోని 'ఎ' కన్వెన్షన్ హాల్లో ఈనెల 5వ తేదీ నిర్వహించే గురుపూజోత్సవ కార్యక్రమంలో**



ప్రొఫెసర్ తుమ్మల చంద్రశేఖర్, పర్యావరణ శాస్త్ర విభాగం, యోగి వేమన విశ్వవిద్యాలయం, కడప.

రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర విద్యామంత్రి నుంచి చేతుల మీదుగా పురస్కారం అందుకోనున్నారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కు ఎంపికైన ఆచార్యులను ముగ్గురిని విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్, ప్రిన్సిపల్ ప్రొ టి.శ్రీనివాస్, రిజిస్ట్రార్ ఆచార్య పద్మ , ఆచార్యులు, సహ, సహాయ ఆచార్యులు, విద్యార్థులు అభినందించారు. ఒకే విశ్వవిద్యాలయం నుంచి ముగ్గురు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కు ఎంపికయ్యారు. వారిలో ఒకరు పర్యావరణ పరిరక్షణకు విశేష కృషి చేస్తుండగా, మరొకరు క్యాన్సర్ , మధుమేహం చికిత్స, నివారణ కోసం నిరంతరం శ్రమిస్తున్నారు. మరొకరు రాయలసీమలో చిత్రకళ ఔన్నత్యాన్ని సమాజం లోకి తీసుకెళ్తూ రేపటి తరాన్ని చిత్రకళ పట్ల ఆకర్షితులయ్యేలా, చరిత్ర సంస్కృతి ని నిక్షిప్తం చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఈ ముగ్గురి గురించి ఈ కథనం...

### పర్యావరణ పరిరక్షణ లో నిత్య పరిశోధకులు ఆచార్య చంద్రశేఖర్

ప్రొఫెసర్ తుమ్మల చంద్రశేఖర్ ఆంధ్రప్రదేశ్, తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం నుండి ఎం.ఎస్.సి., పి.హెచ్.డి. పట్టాలను పొందారు. పి.హెచ్.డి. పూర్తి చేసిన వెంటనే, ఆయన తైవాన్‌లోని ఐఐఎస్‌సి లో అలానే దక్షిణ కొరియాలలో పోస్ట్ డాక్టోరల్ ఫెలోగా పనిచేశారు. యుఎస్ఎలో కూడా సేవలందించారు. ఆయన 2009లో కడపలోని యోగి వేమన విశ్వవిద్యాలయం పర్యావరణ శాస్త్ర విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా చేరి, 2021లో అసోసియేట్ ప్రొఫెసర్‌గా, ఆ తర్వాత 2024లో ప్రొఫెసర్‌గా పదోన్నతిని అందుకున్నారు. ప్రతిష్ఠాత్మకమైన యంగ్ సైంటిస్ట్ , రామన్ ఫెలో అవార్డు మలను అందుకున్నారు. ఆయనకు వైవియులోని పర్యావరణ శాస్త్ర విభాగంలో 30 సంవత్సరాలకు పైగా పరిశోధన అనుభవం మరియు 17 ఏళ్ల బోధనానుభవం ఉంది. విశ్వవిద్యాలయం లో ఆయన మూడుసార్లు విభాగాధిపతిగా, హాస్టల్ వార్డెన్‌గా, ప్రోగ్రామ్ ఆఫీసర్-ఎన్ఎస్ఎస్ గా, ప్లేస్మెంట్ సెల్ సభ్యుడిగా, రూసా 2.0, పిఎం-ఉషా కార్యక్రమాలకు కోఆర్డినేటర్‌గా కూడా పనిచేశారు. డాక్టర్ చంద్రశేఖర్ ప్లాంట్ బయోటెక్నాలజీ, బయోఎనర్జీ పరిశోధన రంగంలో పనిచేస్తున్నారు. ప్రత్యేకంగా, ఆయన శైవలాలు, చేపల నమూనాలతో పాటు వాటి వ్యర్థాలను ఉపయోగించి బయోఇథనాల్, బయోహైడ్రోజన్, బయోడీజిల్ ఉత్పత్తిపై దృష్టి సారిస్తున్నారు. ఆరుగురు పిహెచ్.డి విద్యార్థులకు మార్గదర్శకత్వం వహించారు. ప్రస్తుతం ఆరుమంది పిహెచ్.డి విద్యార్థులు ఆయన ప్రయోగశాలలో పరిశోధనలు చేస్తున్నారు. ఆయన ఆరు ప్రాజెక్టులను పి.ఐ., కో-పి.ఐ.గా నిర్వహించారు. ఆయన శాస్త్రీయ కృషి అధిక ఇంపాక్ట్ ఫ్యాక్టర్ ఉన్న జర్నల్స్‌లో ప్రచురితమయ్యాయి. యోగి వేమన



ప్రొఫెసర్ లోమడ దాక్షాయణి, జెనెటిక్స్ - జెనోమిక్స్ విభాగం, యోగి వేమన విశ్వవిద్యాలయం, వైఎస్ఆర్ కడప.

విశ్వవిద్యాలయంలో అత్యధిక ఇంపాక్ట్ ఫ్యాక్టర్ ప్రచురణ కలిగిన వ్యక్తి ఆయనే కావడం గమనార్హం. పరిశోధనలో ఒక పేటెంట్ కూడా ఉంది. ఆయన ఎడిటోరియల్ బోర్డు సభ్యుడిగా ఉన్నారు. వివిధ జర్నల్స్ కోసం మాన్యుస్క్రిప్ట్‌లను సమీక్షించారు. ఆయనకు పలు పురస్కారాలు అందుకున్నారు .వివిధ శాస్త్రీయ సంఘాలలో సభ్యత్వం ఉంది. ఆచార్య చంద్రశేఖర్ విశ్వవిద్యాలయంలో ఎన్.ఎస్.ఎస్, పర్యావరణ అవగాహన కార్యక్రమాలతో సహా విస్తరణ, ప్రచార కార్యక్రమాలలో చురుకుగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం ఆయన ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ బోర్డు పరిధిలోని ఎస్ ఎఫ్ ఏసి లో సభ్యుడిగా కొనసాగుతున్నారు.

### క్యాన్సర్ పరిశోధకురాలు డాక్టర్ ఎల్. దక్షాయణి

**ప్రొఫెసర్ ఎల్. దక్షాయణి కడపలోని యోగి వేమన విశ్వవిద్యాలయంలోని జెనెటిక్స్అండ్ జీనోమిక్స్**

విభాగంలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. ఆమెకు 17 ఏళ్ల బోధనానుభవం, 26 ఏళ్ల పరిశోధనానుభవం ఉంది. ఆమె 2009లో యోగి వేమన విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా చేరిన దాక్షాయని ఆ తర్వాత అసోసియేట్ ప్రొఫెసర్గా , ప్రొఫెసర్‌గా పదోన్నతిని అందుకున్నారు. ఆమెకు గణనీయమైన అంతర్జాతీయ పరిశోధనా అనుభవం ఉంది. ఇందులో భాగంగా అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్ ఎండి ఆండర్సన్ క్యాన్సర్ సెంటర్‌లో పోస్ట్‌డాక్టోరల్ ఫెలోషిప్, రీసెర్చ్ ఇన్వెస్టిగేటర్ పదవిని, అలాగే అమెరికాలోని కాలిఫోర్నియాలో ఉన్న ది స్క్రిప్స్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో సీనియర్ రీసెర్చ్ అసోసియేట్‌గా పనిచేశారు. ఆమె పరిశోధనా రంగాలు క్యాన్సర్ జీవశాస్త్రం, ఆటోఇమ్యూన్ వ్యాధులు నానోపార్టికల్స్ యొక్క చికిత్సాపరమైన అనువర్తనాలు. ఆమె ప్రయోగశాల ప్రస్తుతం క్యాన్సర్, ఆటోఇమ్యూన్ వ్యాధులు, మధుమేహం చికిత్స, నివారణ కోసం బయోజెనిక్ సింథటిక్ నానోపార్టికల్స్ అభివృద్ధిపై దృష్టి సారిస్తోంది. డాక్టర్ దక్షాయణి డి ఎస్ టి, డి బి టి, సీఎస్ఐఆర్, యు జి సి, ఎస్ ఇ ఆర్ బి, ఎస్సీ ఆర్ బి పవర్, ఎస్సీ ఆర్ బి ఎస్ - యు ఆర్ ఈ, రూసా, ఏ ఎన్ ఆర్ ఎఫ్, పి ఏ ఐ ఆర్ వంటి ప్రధాన జాతీయ సంస్థల నుండి పరిశోధన నిధులను పొందారు, మొత్తం మంజూరైన పరిశోధన నిధులు సుమారుగా 2.45 కోట్లు. ఆమె 45 ప్రచురణలతో శాస్త్రీయ సాహిత్యానికి విస్తృతంగా దోహదపడ్డారు, వీటిలో సెల్ హోస్ట్ & మైక్రోబ్, ,పి ఎల్ ఓ ఎస్ , జెనెటిక్స్, క్యాన్సర్ రీసెర్చ్, ఫార్మాస్యూటిక్స్, జర్నల్ ఆఫ్ నానోస్ట్రక్చర్ ఇన్ కెమిస్ట్రీ, ఆర్ఎస్ఈ అడ్వాన్సెస్ వంటి అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన జర్నల్స్‌లో ప్రచురణలు ఉన్నాయి. ఆమె గూగుల్ స్కాలర్ ప్రొఫైల్ 1,264 సైటేషన్లు, 21 హెచ్-ఇండెక్స్ , 25 ఐ10-ఇండెక్స్‌తో పాటు 186.8 మొత్తం ఇంపాక్ట్ ఫ్యాక్టర్‌ను నమోదు చేసింది. ఆమె బయోటెక్నాలజీ, ఇమ్యునాలజీ, క్యాన్సర్ బయాలజీ, నానోటెక్నాలజీ రంగాలలోని పుస్తకాలకు, పుస్తక అధ్యాయాలకు కూడా తన వంతు సహకారం అందించారు. ఆమె విద్యా మరియు శాస్త్రీయ కృషికి గుర్తింపుగా అనేక పురస్కారాలు అందాయి, వాటిలో డి.ఎస్.టి యంగ్ సైంటిస్ట్ అవార్డు (2011), యు.ఎస్.ఎ.లో పోస్ట్‌డాక్టోరల్ పరిశోధన కోసం రామన్ ఫెలోషిప్ (2014-15), ఎ.పి. అకాడమీ ఆఫ్ సైన్సెస్ అసోసియేట్ ఫెలోషిప్ (2019), అత్యుత్తమ విద్యావేత్త మరియు పండితురాలు అవార్డు (2023), మానవతా మెరిటోరియస్ టీచర్ అవార్డు (2025) ఉన్నాయి. బోధన మరియు పరిశోధనతో పాటు, ఆమె యోగి వేమన విశ్వవిద్యాలయంలో ఐ క్యు ఏసి డిప్యూటీ డైరెక్టర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్, అంతర్జాతీయ వ్యవహారాల కార్యాలయం డిప్యూటీ డైరెక్టర్, సంస్థాగత మానవ నైతిక కమిటీకి బేసిక్ మెడికల్ సైంటిస్ట్, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెల్ సభ్యురాలు, జెనెటిక్స్ & జెనోమిక్స్ విభాగం మాజీ అధిపతి, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్, ఉమెన్స్ సెల్ కోఆర్డినేటర్ వంటి అనేక విద్యా, పరిపాలనా బాధ్యతలను చేపట్టారు. ఆమె సంస్థాగత నైతిక, జంతు నైతిక కమిటీలలో కూడా పనిచేశారు. డాక్టర్ దక్షాయణి ఇండియన్ ఉమెన్ సైంటిస్ట్ అసోసియేషన్, ఇండియన్ ఇమ్యునోలాజికల్ సొసైటీ, ఇండియన్ అసోసియేషన్ ఫర్ క్యాన్సర్ రీసెర్చ్, ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ అసోసియేషన్, మైక్రోబయాలజిస్ట్స్ సొసైటీ, ఇండియా వంటి అనేక వృత్తిపరమైన సంస్థలలో జీవితకాల సభ్యురాలు. ఆమె జాతీయ మరియు అంతర్జాతీయ సమావేశాలు, వర్క్‌షాప్‌లు, ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లు, రిఫ్రెషర్ కోర్సులలో ఆహ్వానిత వక్తగా, వనరుల వ్యక్తిగా కూడా పనిచేశారు.

### రాష్ట్రంలోని విద్యార్థులను కళా కారులు గా తీర్చిదిద్దుతున్న డా. కోట మృత్యుంజయ రావు యోగి వేమన విశ్వవిద్యాలయం ఫైన్ ఆర్ట్స్

విభాగాధిపతి డాక్టర్ కోట మృత్యుంజయ రావు రాయలసీమ రాయలసీమేతర విద్యార్థులను కళాకారులుగా తీర్చిదిద్దడంలో అలుపెరుగని కృషి చేస్తున్నారు. 17 ఏళ్లుగా యోగివేమన విశ్వవిద్యాలయంలో బోధనా, పరిశోధనలు చేస్తున్నారా . బి ఎఫ్ ఏ నాలుగు సంవత్సరాల కోర్స్ ను ప్రారంభించి రాయల సీమ కళా రంగానికి మరింత బలం చేకూర్చారు. ఉద్యోగం

**లో జాయిన్ అయిన దగ్గర నుంచి ప్రత్యేకించి రాయలసీమ లోని అనేక ఆలయాల వాస్తు , శిల్పాలు మీద , కళా రంగం మీద 6 పుస్తకాలు , దాదాపు 70 పరిశోధన పత్రాలు ప్రచురించారు.**



డాక్టర్ కోట మృత్యుంజయ రావు, ఫైన్ ఆర్ట్స్ శాఖ, యోగి వేమన విశ్వవిద్యాలయం, కడప

జాతీయ స్థాయిలో లలితకల అకాడెమీ , సౌత్ సెంట్రల్ హోమ్ కల్చరల్ సెంటర్ నాగపూర్, మద్రాస్ రీజనల్ లాంటి సంస్థల భాగస్వామ్యం తో. వర్క్ షాప్ లు , సెమినార్ లు , నిర్వహిస్తూ. కడప ను దేశ సాంస్కృతిక పటం పై నిలబెట్టారు. మరెన్నో. ఫైన్ ఆర్ట్స్. యూనివర్సిటీ విభాగాలకు. బోర్డ్ ఆఫ్ స్టడీస్ (సిలబస్ రూపకర్తగా). చైర్మన్ గా సభ్యుడిగా, సేవలు అందిస్తున్నారు ముఖ్యం గా చదువు కుంటూనే సంపాదించే విధంగా కోర్సు ను రూప కల్పన చేసి చాలా మంది పేద మధ్య తరగతి విద్యార్థులకు బాసట గా నిలిచారు . ఇంటాక్ మెంబర్ గా, రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటీ జాయింట్ సెక్రటరీ గా, బాలోత్సవం ఉపాధ్యక్షులు గా , ఒక ప్రక్క జిల్లా టూరిజం ను , హస్త కళ ను ప్రమోట్ చేస్తూ తనదైన సామాజిక భాధ్యతను నిర్వహిస్తున్నారు. ఈయన బోధన పరిశోధన సామాజిక గుర్తుగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నుండి 2025 కి పర్యాటక రంగ అవార్డు , ఆంధ్ర ప్రదేశ్ హిస్టరీ కాంగ్రెస్ నుండి 2026 లో కోడూరు ఎర్ర చందనం బొమ్మల పై వ్రాసిన పరిశోధన వ్యాసాన్ని కి బెస్ట్ రీసెర్చ్ పేపర్ , మానవతా ఫౌండేషన్ నుండి ఉత్తమ టీచర్ అవార్డు, మచిలీ పట్నంఆర్ట్ అకాడమీ నుండి. దామెర్ల రామారావు స్మారక పురస్కారం లభించింది. విశ్వవిద్యాలయంలో ఆర్ట్ గ్యాలరీ నిర్వహిస్తూ రేపటి తరానికి చిత్రకళపై ఆసక్తిని పెంచుతున్నారు. పరిశోధకులకు గైడ్ గా వ్యవహరిస్తున్నారు.

EDITOR and PUBLISHER and OWNED BY NEELI RAMASUBBAIAH, PUBLISHED AT #1/704, PARK STREET, NEAR OLD BUSTAND, JAMMALAMADUGU-516434,YSR KADAPA DIST, A.P
PRINTED AT VSAR PRINTERS, YSR KADAPA DIST, 516004. RNI NO : APTEL/25/A0108.APTEL/26/A5325.APTEL/26/A3560 Cell 90 59 58 58 98. Email : mahinewsindia@gmail.com, website : https//epaper.mahinewsindia.com